


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :250 ఆదివారం, జనవరి 04, 2026 పేజీలు 20, వెల 5/-




# పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం

**అర్హులందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపు**

**అసెంబ్లీలో డిప్యూటి సిఎం భట్టి వెల్లడి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పేద, బడుగు వర్గాలు ఆత్మగౌరవంతో జీవించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ గృహ జ్యోతి వర్తిస్తుందన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా గృహ జ్యోతి పథకం, ఇంద్రమ్మ ఇళ్లు, వ్యవసాయ పథకాలు, సోయా కొనుగోలు వంటి ముఖ్య సమస్యలపై చర్చలు జరిగాయి. ముందుగా గృహ జ్యోతిపై ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, నాగరాజు పలు ప్రశ్నలు సంధించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క -మిగతా2లో



## అందెశ్రీ కుటుంబానికి అండ

**-కొడుకుకు ప్రభుత్వం ఉద్యోగం**

**-అసెంబ్లీలో సవరణ బిల్లు ప్రవేశపెట్టిన భట్టి**

తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రముఖ కవి అందెశ్రీ కుటుంబానికి అండగా నిలవాలని భావించింది. ఇందులో భాగంగా అందెశ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడానికి వీలుగా 1994 ప్రభుత్వ



# బిఆర్ఎస్ హయాంలో ఎపి కృష్ణాజలాల జలదోపిడీ

- శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా తరలింపు
- రోజుకు 13 టిఎంసిల నీరు తరలించుకుపోయిన ఎపి
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోని బిఆర్ఎస్
- చోద్యం చూస్తూ కూర్చున్న నాటి సిఎం కెసిఆర్
- కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ మంత్రి ఉత్తమ్

బిఆర్ఎస్ హయాంలోనే ఎపి నీటి దోపిడీ జరిగిందని, అందుకు నాటి సిఎం కెసిఆర్ చూస్తూ ఊరుకున్నారని అసెంబ్లీలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.

# ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

**ఎదురు కాల్పుల్లో 12మంది నక్సల్స్ హతం**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు తమ ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మృతుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు ఉన్నారు. -మిగతా12లో



# మావోయిస్ట్ అగ్రనేత బర్సే సుక్కా లొంగుబాటు

**ఆయుధాలు, డబ్బును అప్పగించిన మావోయిస్టులు**

**డిజిపి శివధర్ రెడ్డి ముందు లొంగుబాటు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మావోయిస్టుల లొంగుబాటు కొనసాగింది. మరికొందరు అగ్రనేతలు లొంగుబాటు పట్టారు. అగ్రనేత బర్సే సుక్కా అలియాస్ దేవా, తెలంగాణకు చెందిన రాజిరెడ్డి అతని భార్యతో పాటు 20 మంది సభ్యులు భారీగా ఆయుధాలు, నగదు అప్పగించి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. నిన్ననే లొంగిపోగా.. ఆ వివరాలను డీజీపీ శనివారం-మిగతా12లో

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



**గత పదేళ్లలో ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం**

**-అసెంబ్లీలో మంత్రి పొంగులేటి వెల్లడి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు చెల్లించిన బిల్లులలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు. ప్రస్తుతం విచారణ జరుగుతోందని, విచారణ పూర్తయిన తర్వాత పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.ఇందిరమ్మ -మిగతా2లో

## కొండగట్టు అంజన్న..

# నా ప్రాణదాత



- స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- పలు అభివృద్ధ ఇపనులకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

కొండగట్టు అంజన్న దయ వల్లనే తాను ప్రాణాలతో బయటపడ్డానని, ఆయనంటే తనకు ఎన్నలేని భక్తి విశ్వాసాలని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం పవన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ.35.19 కోట్ల తితిదే నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడారు. -మిగతా2లో

# ఆనాడు విపక్షంలో అన్నదేమి.. ఇప్పుడు చేస్తున్నదేమిటి

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు హాజరు కామనలేదా నాటి ఉత్తమ్ లేఖను బయటపెట్టిన హరీష్ రావు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా -మిగతా2లో



# అసెంబ్లీలో స్పీకర్ పక్షపాత వైఖరి

**సిఎం రేవంత్ తీరు అధ్వాన్నం**

**అందుకు అసెంబ్లీకి వెళ్లడం లేదు**

**మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**అసెంబ్లీలో స్పీకర్ పక్షపాత వైఖరిని తెలంగాణ సమాజం గమనించిందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో సుదీర్ఘ ప్రసంగం చేయడం శాసనసభ చరిత్రలో ఇప్పటివరకు లేదని తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో సీఎం రేవంత్ గంటన్నర పాటు మాట్లాడడం శాసనసభ నిబంధనకు విరుద్ధమని తెలిపారు.రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందని చెబుతూనే.. మూసీ ప్రక్షాళనకు వేల కోట్లు ఎట్లా ఖర్చు చేస్తారని హరీశ్‌రావు అడిగారని.. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పకుండా అడ్డగోలుగా మాట్లాడారని మండిపడ్డారుముఖ్యమంత్రి స్థాయిలో ఉండి గంటన్నర -మిగతా2లో

# స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

**సవరణ బిల్లును ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ**

**బిల్లులు ఆవశ్యకతను వివరించిన మంత్రి సీతక్క**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. పంచాయతీరాజ్ చట్టంలోని 21వ సెక్షన్‌ను సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ శనివారం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ సవరణ ద్వారా, గత కొన్ని దశాబ్దాలుగా అమలులో ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన'ను ప్రభుత్వం పూర్తిగా తొలగించింది. అంటే, ఇకపై ఇద్దరి కంటే ఎక్కువ మంది సంతానం ఉన్న వ్యక్తులు కూడా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీ చేయడానికి చట్టపరంగా అర్హత -మిగతా2లో

# కూనంనేనివి దివాళాకోరు రాజకీయం



**మోడీపై వ్యక్తిగత విమర్శలపై మండిపాటు**

**ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి విమర్శలు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మోదీపై ఎమ్మెల్యే కూనంనేని వ్యాఖ్యలు రాజకీయ దివాళాకోరుతనాన్ని బయటపెట్టాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాజకీయాల్లో హుందాతనం, పరిణతి అవసరమని చెప్పుకొచ్చారు. అంతేకానీ ప్రధానమంత్రిపై -మిగతా2లో

# కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే

**అయినా పట్టించుకోని సిఎం రేవంత్ రెడ్డి**

**జాగృతి ప్రజాబాటలో కవిత విమర్శలు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని.. అయిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని -మిగతా2లో



## బిసి కులాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**మండలిలో సభ్యులకు మంత్రి పొన్నం హామీ**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రభుత్వం బీసీ కులాల అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వివిధ వెనుకబడిన కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని, భూములు కూడా కేటాయించామని మండలిలో ప్రశ్నలకు సమాధానంగా తెలిపారు. గత ప్రభుత్వం కుల సంఘాలకు చేసిందేమీ లేదన్నారు. తమ సర్కారు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని.. అధికార, రాజకీయ పదవుల్లో ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. త్వరలో అన్ని కార్పొరేషన్లను బలోపేతం చేస్తామని తెలిపారు.

-మిగతా2లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి: 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం కొనసాగింపుపై సభలో డిప్యూటీ సీఎం స్పష్టతనిచ్చారు. కొత్త దరఖాస్తులు, మార్పులు ? చేర్పులకు ప్రజా పాలన కార్యాలయాల్లో అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 52.82 లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ది చేకూరుతోందని తెలిపారు. గృహ జ్యోతి కోసం ఇప్పటి వరకు రూ.3,593 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లింపులు చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వ్యవసాయం రంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానిమిస్తూ.. వ్యవసాయ రంగంలో ఆగిన పథకాలను పునరుద్ధరణ చేపడుతున్నామని చెప్పారు. సోయాను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, కేంద్రం కొనడం లేదని అన్నారు. ఈ విషయంపై బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి సూచించారు.

## అందెశ్రీ కుటుంబానికి అండ

-మొదటిపేజీ తరువాయి: ఇందులో భాగంగా అందెశ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడానికి వీలుగా 1994 ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, వేతన నిర్మాణ చట్ట సవరణ బిల్లును రాష్ట్ర శాసన సభలో శనివారం బిల్లు ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కఈ బిల్లును ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం సభలో మాట్లాడారు. అందె శ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇందుకోసం చట్టపరమైన మద్దతు అవసరమని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో 1994పబ్లిక్ సర్వీస్ కమిషన్ చట్టంలోని నిబంధనలు సవరించాల్సి ఉందని తెలిపారు. అందె శ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడం కోసం చేసిన సవరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టామని వెల్లడించారు. 1994 చట్టంలోని సెక్షన్ 2 ప్రకారం 7991 మంది తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశామని తెలిపారు. అందులో కొందరు ఉద్యోగులు కోర్టుకు వెళ్లి గతం నుంచి రెగ్యులరైజ్ చేయాలని ఆర్డర్ తెచ్చారని ప్రస్తావించారు మల్లు భట్టి విక్రమార్క. గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు 573/225, 1.1.1995కి ఇది విరుద్ధమని చెప్పుకొచ్చారు. వెనుక తేదీ నుంచి రెగ్యులరైజ్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై రూ.20వేల కోట్ల అదనపు భారం పడుతుందని వివరించారు. ఏపీలో ఇలాంటి సమస్య వచ్చినప్పుడు ప్రాస్పెక్టివ్‌గా చట్ట సవరణ చేశారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం 25.11.2025న ప్రాస్పెక్టివ్ రెగ్యులరైజేషన్ కోసం ఆర్డినెన్స్ 88 తెచ్చిందని తెలిపారు. ఈ ఆర్డినెన్సును బిల్ నంబర్ 7ద్వారా సభ ఆమోదం కోరుతున్నామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలో ఎపి కృష్ణాజలాల జలదోపిడీ

-మొదటిపేజీ తరువాయి:
బిఆర్ఎస్ హయాంలోనే ఎపి నీటి దోపిడీ జరిగిందని, అందుకు నాటి సిఎం కెసిఆర్ చూస్తూ ఊరుకున్నారని అసెంబ్లీలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా నీరు తరలిస్తుంటే బీఆర్ఎస్ సర్కారు చోద్యం చూసిందన్నారు. ఏపీ ప్రభుత్వం రోజుకు 13 టీఎంసీలు తరలించుకుపోయేలా ప్రాజెక్టును విస్తరించింది. జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలు ప్రాజెక్టు నిర్మిస్తుంటే బీఆర్ఎస్ కనీసం అభ్యంతరం చెప్పలేదన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృష్ణా నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ ఎత్తిపోతలపై కేంద్రానికి ఫిర్యాదు చేశాం. పనులు నిలిపివేయించాం. 2024-25 సీజన్‌లో కృష్ణా జలాల్లో ఎక్కువ నీటిని వాడుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం మనకు అధిక వాటా రావాల్సి ఉంది. మేం వచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించాం. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఇంకా 39 వేల ఎకరాల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని ఉత్తమ్ తెలిపారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టుపై పెట్టలేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు. పాలమూరులో మాత్రం 1.5 నుంచి ఒక టీఎంసీకి తగ్గించారు. జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టీఎంసీలు తరలించే అవకాశం ఉండేది. 60 రోజుల్లో 121 టీఎంసీలు తీసుకునేవాళ్లం. వాటర్ సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల 68 టీఎంసీల స్థాయికి పడిపోయింది. ఆయకట్టు కాల్వల ప్రస్తావన, భూసేకరణ లేకుండానే డీపీఆర్ రూపొందించారు. ప్రాణహిత - చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారు. జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేది. 414 మీటర్ల లోతు నుంచి నీరు తీసుకొనేవాళ్లం. శ్రీశైలానికి మార్చడం వల్ల పంపుల సంఖ్య 37కి పెరిగింది. దాదాపు 560 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చిందని ఉత్తమ్ వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృష్ణా జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళ్లు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 299 టీఎంసీలకు ఒప్పుకుని తెలంగాణకు మరణశాసనం రాసినట్లయ్యిందని మంత్రి మండిపడ్డారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు 783 టీఎంసీలు కేటాయించాలంటూ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తోందని స్పష్టం చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో దాదాపు 73 శాతానికి పైగా భూభాగం తెలంగాణలోనే ఉందని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.83 వేల కోట్లకు పైగా ఖర్చు అవుతోందన్నారు. ఇప్పటికీ మట్టి, కాంక్రీట్ పనులు మిగిలి ఉనన్నాయన్నారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టులో కేవలం 35 శాతం పనులే జరిగాయని విమర్శించారు. కుర్చీ వేసుకుని కూర్చుంటా అని కేసీఆర్ అన్నారని, ఆ కుర్చీ ఎక్కడ పోయిందో, కేసీఆర్ ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఎద్దేవా చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని మంత్రి ఆరోపించారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు రూ.41 వేల కోట్లు, గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు రూ.1.20 లక్షల కోట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఉత్తమ్ వెల్లడించారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

-మొదటిపేజీ తరువాయి: ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో విమర్శలు చేశారు. తమ నియోజకవర్గాల్లో బిల్లులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని, టెక్నికల్ సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇస్తున్న ఇండ్లతో పాటు అదనపు ఇండ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోరారు.రాష్ట్రంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేసిందని.. తమ ప్రభుత్వంలో భేషజాలకు వెళ్లకుండా అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది లబ్దిదారులను గుర్తించామని.. ఆగిపోయిన ఇళ్లకు నిధులిచ్చి పూర్తి చేస్తున్నామని అన్నారు మంత్రి పొంగులేటి.గత పాలకులు పదేళ్లు కమిషన్ల కోసమే పనిచేశారని.. పదేళ్లలో ఇళ్ళు పూర్తి చేసి ఉంటే పేదలకు ఇబ్బంది ఉండేది కాదని అన్నారు పొంగులేటి.పదేళ్లు కమిషన్లు తీసుకొని అరకొర ఇళ్ళు ఇచ్చారని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక చెంచులందరికీ మొదటి విడతలోనే ఇళ్ళు మంజూరు చేశామని అన్నారు పొంగులేటి. గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా ఇందిరమ్మ ఇండ్లే కనిపిస్తున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలు గుర్తిస్తున్నామని అన్నారు.పేదల ఆత్మగౌరవానికి సంబంధించిన ఇండ్ల నిర్మాణంలో రాజీపడం అని.. అర్హులందరికీ తప్పకుండా ఇండ్లు ఇస్తామని అన్నారు పొంగులేటి.

# ఆనాడు విపక్షంలో అన్నదేమిా..ఇప్పుడు చేస్తున్నదేమిటి

-మొదటిపేజీ తరువాయి: టీపీసీసీ అధ్యక్షుడిగా 30-03-2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు. అసెంబ్లీలో ఆడియో-విజువల్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తే, అది భారత దేశ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం. అందుకే మేము సభకు హాజరుకాబోమని నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా లేఖ రాసి.. నేడు మంత్రి హోదాలో అసెంబ్లీ హాలులో ప్రజెంటేషన్‌కు సిద్ధపడటం.. మీ రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఆ ఉత్తరంపై నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనైతికత, ద్వంద్వ ప్రమాణాలను ఈ ఒక్క ఉత్తరం బట్టబయలు చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విలువలు, రాజ్యాంగం, పార్లమెంట్ స్ఫూర్తి వంటి మాటలు వల్లెవేస్తారని.. అధికారంలోకి రాగానే అదే విలువలకు తిలోదకాలు ఇస్తారని మండిపడ్డారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు నైజమని వ్యాఖ్యానించారు. అధికార పక్షానికి ప్రజెంటేషన్‌కు అనుమతినిస్తే.. బీఆర్ఎస్‌కూ అదేవిధంగా అనుమతి ఇవ్వాలని బీఏసీ సమావేశంలో, ఉత్తరం ద్వారా స్పీకర్‌ను కోరామని హరీశ్‌రావు తెలిపారు. అయినప్పటికీ ఆ అభ్యర్థనను స్పీకర్ తిరస్కరించారని పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న అసలు తేడా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. కాంగ్రెస్ అన్ని సంప్రదాయాలు, పద్ధతులు, మర్యాదలకు భంగం కలిగిస్తూ.. రాజ్యాంగానికే తూట్లు పొడవడాన్ని తన మార్పుగా చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ మార్పు అసలు అర్థం ఏమిటో ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

## అసెంబ్లీలో స్పీకర్ పక్షపాత వైఖరి

-మొదటిపేజీ తరువాయి:
ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి గంటన్నర పాటు మా సభ్యులపై అసభ్యంగా మాట్లాడటం దారుణమని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. స్పీకర్ అడ్డు చెప్పకుండా.. ప్రతిపక్షాలకు అవకాశం కల్పించకుండా చేయడం అన్యాయమని అన్నారు. ప్రతిపక్షానికి కనీసం మాట్లాడటానికి అవకాశం ఇవ్వడం లేదని తెలిపారు. ముఖ్యమంత్రి తప్పులను ఎత్తిచూపేందుకు మైక్ ఇవ్వడం లేదని అన్నారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వను అని స్వయంగా స్పీకర్ చెప్పడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. మాకు మైక్ ఇవ్వనప్పుడు అసెంబ్లీకి వెళ్లి ఏం లాభమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ సభ్యులకు మాట్లాడేందుకు కనీసం అవకాశం కల్పించడం లేదని.. అందుకే బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించిందని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని తెలంగాణ సమాజం అర్థం చేసుకోవాలని కోరారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2016లో శాసనసభలో కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తుచేశారు. అప్పుడు కాంగ్రెస్ సభ్యులు శాసనసభను బహిష్కరించారని తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం శాసనసభ నిబంధనలకు విరుద్ధం అని కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉన్నప్పుడు స్వయంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క స్పీకర్ కు ఉత్తరం రాసి, సంతకాలు చేశారని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు వాళ్లే ప్రజెంటేషన్ ఇస్తున్నారని.. ఇది కాంగ్రెస్ ద్వంద్వనీతికి నిదర్శనమని ఆరోపించారు. అప్పుడు టీడీపీలో ఉన్న రేవంత్ రెడ్డి కూడా పీపీటీని వ్యతిరేకించారని.. ప్రస్తుతం కాంగ్రెస్ మళ్లీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు సిద్ధమైందని అన్నారు. బీఆర్ఎస్ కు కూడా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని స్పీకర్ కు ఉత్తరం రాశామని తెలిపారు. బీఆర్ఎస్‌కు పీపీటీ అవకాశం కల్పిస్తే సభకు వెళ్తామని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా అసెంబ్లీలో ఇన్ని అవమానాలు జరగలేదని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ వాదాన్ని కూడా అసెంబ్లీలో గట్టిగా చెప్పామని తెలిపారు. గతంలో శాసనసభకు కాలిన మోటార్లు, ఎండిన వరి పైరులు తీసుకెళ్లామని గుర్తుచేశారు.

# కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే

-మొదటిపేజీ తరువాయి: పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. జిల్లా అభివృద్ధిలో ఎలాంటి పాత్ర పోషించాలనే విషయంపై తాను దృష్టి పెట్టానని చెప్పుకొచ్చారు. అర్వపల్లి మండలంలోని కేజీబీవీ స్కూల్‌ను పరిశీలించానని తెలిపారు. గత ఏడాదిలో తుపాను వచ్చి ఈ స్కూల్ మునిగిపోతే కలెక్టర్ వచ్చి పరిశీలించారని.. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు కవిత. రాష్ట్రంలో పంట కాల్వల మెయింటెనెన్స్ సరిగా లేదని అన్నారు. కాల్వల్లో కంప చెట్లు పెరిగాయని చెప్పుకొచ్చారు. నీళ్లు రాక అన్నదాతలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా అన్ని ÷ర్ అయ్యారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగానికి కనీసం నిధులు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. కోదాడ వరకు నీళ్లు ఇచ్చే డిస్ట్రిబ్యూటరీ కాల్వ 70 కిలోమీటర్లు ఉంటుందని... ఈ కాల్వను సరిగా మెయింటెనెన్స్ ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. రుద్రమదేవి చెరువు పరిశీలించానని....700 ఎకరాల్లోని ఈ చెరువుకు గోదావరి నీళ్లు రావాల్సి ఉందని తెలిపారు. ఎస్సారెస్పీ స్టేజ్- 2లో భాగంగా నల్గొండ జిల్లాలో రిజర్వాయర్లు రావాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ ప్రాంత రైతాంగానికి మేలు జరిగేలా రిజర్వాయర్లు కట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించాలని కవిత కోరారు.

## స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

-మొదటిపేజీ తరువాయి: ఈ బిల్లును పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో ప్రవేశపెడుతూ, మారుతున్న కాలానికి , రాష్ట్ర అభివృద్ధి పరిణామాలకు అనుగుణంగా జనాభా పెరుగుదల రేటును సమతుల్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలోనే ఈ నిబంధన తొలగింపును రాజకీయ పక్షాలతో పాటు సాధారణ ప్రజలు కూడా స్వాగతించారని ఆమె గుర్తు చేశారు. గతంలో ఈ నిబంధనపై ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయగా, ఇప్పుడు దానికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ఆమోదింపజేశారు. ఈ నిర్ణయం వల్ల గ్రామీణ స్థాయి రాజకీయాల్లో నాయకత్వం వహించాలని ఆశపడే ఎంతో మంది అభ్యర్థులకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయినట్లయింది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## కొండగట్టు అంజన్న ..నా ప్రాణదాత

-మొదటిపేజీ తరువాయి: అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామంటే దేవుడి దయ ఉండాలి. కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అంజన్నే నన్ను కాపాడారు. దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని గతంలో నన్ను కోరారు. తితిదే సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది' అని అన్నారు. కార్యక్రమంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కూనంనేనివి దివాళాకోరు రాజకీయం

-మొదటిపేజీ తరువాయి: అంతేకానీ ప్రధానమంత్రిపై వ్యక్తిగత ధూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు హేయమైనవని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై, దేశాభివృద్ధికి అహోరాత్రులు కష్టపడుతూ, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని దార్శనిక నాయకుడు మోదీ పెంచుతున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిపై ప్రజాప్రతినిధి అయిన కూనంనేని.. అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు కిషన్‌రెడ్డి. ప్రజలు అన్నింటినీ గమనిస్తుంటారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో వారికి ప్రజాస్వామ్య విలువలపై, రాజకీయ వ్యవస్థపై ఏవగింపు కలుగుతోందని తెలిపారు. మోదీపై వ్యాఖ్యలకు గానూ కూనంనేని సాంబశివరావు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ విషయంపై వెంటనే జోక్యం చేసుకుని మరెవరూ.. ఇలాంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయకుండా, సభా మర్యాదలు పాటించేలా చొరవ తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు.

## బిసి కులాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

-మొదటిపేజీ తరువాయి: వెనుకబడినవర్గాల నైపుణ్యాభివృద్ధి పథకం తీసుకొస్తామని వెల్లడించారు. శాసనమండలిలో శుక్రవారం సభ్యులు వివిధ సమస్యలపై గళమెత్తారు. తొలుత ప్రశ్నోత్తరాల సమయం, అనంతరం ప్రత్యేక ప్రస్తావనలు.. ఆ తర్వాత వినతులు ఇచ్చేందుకు కూడా మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అవకాశం ఇచ్చారు. ఈ క్రమంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. పలు సందేహాలను నివృత్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ ఏడాది బ్జడెట్లో బీసీ కార్పొరేషన్ భవనాలకు నిధులు కేటాయించాలని భారాస మండలిపక్ష నేత మధుసూదనాచారి కోరారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

**-మేనిఫెస్టోలో పెట్టిన వాగ్దానాన్ని అమలు చేయమని అడుగుతే అక్రమ అరెస్టులా!!**
**-బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**

నర్సంపేట జనవరి 03 తెలంగాణ పత్రిక

మహాలక్ష్మి పథకంతో రోడ్డున పడ్డ ఆటో కార్మికులను ఆదుకోవాలని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి ఆటో డ్రైవర్ కి నెలకు జీవన భృతి కింద ఇస్తామన్న ఆర్థిక సహాయం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రోజు చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఆటో జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శాంతియుతంగా వెళ్తున్న కార్మికులను నవతెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్, జిల్లా నాయకులు పెండం వెంకటేశ్వర్లు, గణేష్, నరసయ్య లను అరెస్టు చేయడం సరికాదని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 32 మంది ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులకు గురై ఆత్మహత్యలకు పాల్పడ్డారని వారి కుటుంబాలకు పది లక్షల ఎక్స్ గ్రేసియ చెల్లించాలని మహాలక్ష్మి పథకంతో నష్టపోతున్న ఆటోడ్రైవర్లకి జీవన భృతి కింద నెలకు 20వేల రూపాయలు ఇవ్వాలని మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆటో డ్రైవర్లకి రాష్ట్రంలో ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేసి తద్వారా అర్హులైన కార్మికులకి సంక్షేమ పథకాలను అందే విధంగా చూడాలని కోరారు. ఉన్నత చదువులు చదివి ఉపాధి లేక కుటుంబ జీవనం గడపడానికి




ఫైనాన్స్ లో ఆటోలు తీసుకొని నడుపుతున్న కార్మికులపై మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా రాష్ట్ర ప్రభుత్వం విధానాలు ఉన్నాయని అన్నారు.

## మోతి మాత క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న నూతన సర్పంచ్ బోయిని రాజు

**-అన్న అడుగు జాడలో తమ్ముడు**

తెలంగాణ పత్రిక మొగుడంపల్లి ప్రతినిధి జనవరి 03,

మొగుడంపల్లి మండలం లోని మీర్జాపల్లి తాండ లో మోతిమాత జాతర ఉత్సవాలు సందర్భంగా మండలంలోని సర్పంచ్ అయిన బోయిని రాజు(మాజీ సైనికుడు) ముఖ్య అతిథి గా పాల్గొని అనంతరం క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని ఆయన మాట్లాడుతూ యువత శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలి అంటే ప్రతి యువత క్రికెట్,ఫుట్ బాల్,హాకీ లాంటి ఆటలు ఆడుతూ ఉండాలని ఆయన యువతతో అన్నారు. అనంతరం వారి తమ్ముడు బి.విష్ణువర్ధన్(యూత్



కాంగ్రెస్) మాట్లాడుతూ యువత ఎప్పుడు కూడా వారి యొక్క లక్ష్యనికి దగ్గర ఉంటూ దేశ సేవలో భాగంగా ఉండాలని క్రీడాలో భాగంగా యువత భాగస్వామ్యం కావాలని,యువత చెడు అలవాటులకు



దూరంగా ఉండాలని మాట్లాడుతూ అవినాష్, మరియు శ్రీకాంత్ తదితరులు కలిసి 21,000/- రూపాయలు టోర్నమెంట్ కి స్పాన్సర్ చేయడం జరిగింది.

## మహిళా ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం- జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య







**-సావిత్రిబాయి పూలే ఆశయాలు నెరవేర్చాలి : టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాష్ రెడ్డి**

సంగారెడ్డిజనవరి 03(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్లో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మహిళా ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయులే రోల్ మోడల్ అని పేర్కొన్నారు. భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని, మహిళల కోసం తొలి పాఠశాలను స్థాపించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని, వారి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణ మన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయుల్లో సుమారు 50 శాతం మహిళా ఉపాధ్యాయులే ఉన్నారని, విద్యా వ్యవస్థలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. సావిత్రిబాయి పూలే స్థాపించిన తొలి పాఠశాల వల్లనే నేడు మహిళలు విద్యావంతులై వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. యువతలో వ్యసనాలను రూపుమాపేందుకు ఉపాధ్యాయులు సమాజానికి దిశానిర్దేశం చేయాలనిపిలుపునిచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపడంతో పాటు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, మూఢనమ్మకాలు, దురాచారాలు రాజ్యమేలుతున్న కాలంలో ఎన్నో అవమానాలు, కష్టాలను ఎదుర్కొని సమాజ మార్పు కోసం సావిత్రిబాయి పూలే, జ్యోతిబా పూలే కృషి చేశారని అన్నారు. వారి అహర్నిశల సేవల ఫలితంగానే నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించారని పేర్కొన్నారు. సమాజాన్ని మార్చిన గొప్ప వనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. పిల్లలకు కాలానుగుణంగా మంచిచెడును బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని, మహిళల పట్ల సమాజంలో ఆలోచన ధోరణి మారాలని, సావిత్రిబాయి పూలే ఆశయాలను నెరవేర్చాలని కోరారు. జిల్లాలో పూలే భవనానికి కేటాయించిన స్థలంలో భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పదిమంది మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్, టీజీఐఐసీ చైర్పర్సన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి గోవింద్ రామ్, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు బీరమ్య యాదవ్, యువజన సంఘాల అధ్యక్షుడు కూన వేణుగోపాల్, టీజీవో జిల్లా అధ్యక్షుడు వైద్యనాథ్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు జావిద్ అలీ, బీసీ సంఘాల ప్రతినిధులు మల్లికార్జున్ పాటిల్, ప్రభు గౌడ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్







ఏటూరునాగారం(ములుగు) జనవరి3 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించబడగా ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారు జీవితంలో ఎదుర్కొన్న ఒడిదుడుకులను, వాటన్నిటిని అధిగమించి తాను చదువుకోవడంతో పాటు మొదటిసారిగా సమాజంలో మహిళ లు చదువుకోడానికి ప్రోత్సహించి పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం మరొక విశిష్ట అతిథి ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని, వారి స్ఫూర్తితో మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని, మహిళా సాధికారత దిశగా ముందుకు సాగాలని అన్నారు. అనంతరం జిల్లాలోని 21 మంది మహిళా ఉపాధ్యాయులకు సన్మానాలు చేశారు. అనంతరం ఇదే వేదికపై జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు ద్వారా పదవ తరగతి విద్యార్థుల కోసం తయారు చేయబడినటువంటి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక, సంసిద్ధత కార్యక్రమం సంబంధించినటువంటి బుక్లెట్ లు అతిథులచే ఆవిష్కరించడం జరిగింది. (స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్) ద్వారా రాష్ట్ర స్థాయికి ఎంపిక కాబడిన ఆరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సర్టిఫికెట్లు ఇవ్వడంతో పాటుగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, బిసి నాయకులు చింత నిప్పుల బిక్షపతి, డిసిఇబి కార్యదర్శి ఈ సూర్యనారాయణ, ఏసీజీఈ వినోద్ కుమార్, కార్యాలయ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ సతీష్ చంద్రమానస్, కోఆర్డినేటర్లు బుర్ర రజిత, గుల్ల పెల్లి సాంబయ్య, అన్ని ఉపాధ్యాయ సంఘాల జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రీబాయి పూలే కు ఆదే ప్రవీణ్ ఘన నివాళులు



విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, జనవరి 3, తెలంగాణ పత్రిక

నిజామాబాద్ నగరంలోనీ వినాయక్ నగర్ లో మహనీయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.. తెలంగాణ బీసీ మహాసభ నిజామాబాద్ జిల్లా కన్వీనర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదే ప్రవీణ్ కుమార్ సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాలైన అమ్మాయిలు స్త్రీలకు విద్య నేర్పించడం కోసం కష్టపడిన ఒడిదోడుకులను తట్టుకొని నిలబడిన తీరును ఆదే ప్రవీణ్ కొనియాడారు. వారి ఆశయాల సాధన కోసం నిరంతరం పాటు పడతామని ఆదే ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్, గంగస్థాన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బెల్లీడిగే సత్యనారాయణ, ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ దారం భూమన్న మరియు పెద్ద ఎత్తున బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాయికోడు పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహణ




సంగారెడ్డి జనవరి 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సంగారెడ్డి జిల్లా రైకోడ్ మండలం కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ, మహిళలకు చదువు తప్పకుండా నేర్చుకోవాలని సంకల్పంతో ఆమె మహిళా టీచర్ గా పనిచేసి ఎన్నో విధాలుగా అవమానాలకు గురైందని ఆయన తెలిపారు. ఎన్ని అవమానాలకు గురైన సావిత్రిబాయి పూలే చేసినటువంటి ఘనకార్యం వల్లనే నేటి స్త్రీలు చదువుతోపాటు ఉద్యోగాలు చేస్తూ విదేశాలకు వెళ్తున్నారని గుర్తు చేశారు. అలాంటి మేధావులు సావిత్రిబాయి లాంటి ధైర్య సాహసాలు చేసే టీచర్లు ఉంటే సమాజంలో ఎంతో బాగుపడుతుందని ఆయన తెలియజేశారు. ఉపాధ్యాయులు. మరియు విద్యార్థులు. మహిళలు పాల్గొన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళా ఉపాధ్యాయుల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.ం

## ఏత్తోండలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న సర్పంచ్ శ్వేత సూర్యకాంత్.**



కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 3.

కోటగిరి మండలంలోని ఏత్తోండ గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతిని బీమ్ సేన యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ శ్వేత సూర్యకాంత్ ఉపసర్పంచ్ పెద్దోళ్ల నవీన్ మాజీ ఎంపీటీసీ సయ్యద్ ఫరూక్ పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా భీం సేన యూత్ అధ్యక్షులు కోర్బా సతీష్ మాట్లాడుతూ..... గ్రామంలో భీం సేన ఆధ్వర్యంలో 195వ. సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. సమాజంలో అసమానతల మీద ఆలు పెరగని పోరాటం చేసి మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన ఘనత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. భారతదేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించి ఎంతోమంది మహిళలకు చదువు నేర్పించిన గురువు అని అన్నారు. ఆమె సేవలను మర్చిపోలేమన్నారు.నేడు ఆమె కృషి వల్ల మహిళలు రాష్ట్రంలోని వివిధ కార్యాలయాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఉద్యోగాలు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శేషారావు బీమ్ సేన కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## సావిత్రిబాయి పూలే 195వ జయంతి: మహిళా విద్య కై పోరాడిన మహోన్నత వ్యక్తికి ఘన నివాళు

సంగారెడ్డి జనవరి 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని తొలి మహిళ తరం ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవ కార్యని సావిత్రిబాయి పూలే 195 వా జయంతిని పురస్కరించుకొని ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వతంత్రానికి పూర్వం బ్రిటిష్ పాలనలో అగ్రవర్ణాల వారు మహిళలు, పేదలపై చేస్తున్న సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడి, శ్రీ విద్య, సామాజిక హక్కుల కోసం పోరాడిన ఆమె దేశంలోని అనేకమంది సామాజిక కార్యకర్తలకు ప్రేమ చూపించారు. ప్రతి స్త్రీకి విద్య అందాలని ఆమె యొక్క కోరికను మనందరం కూడా ఇప్పుడు తీర్చాలని వేడుకుంటున్నాం. సంగారెడ్డి ఫోరమ్ ఫర్ బెటర్ తరపున అందరికీ సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా అందరమూ ఆమెకు లాల్ సలాం చేద్దామని జై లాల్ సలాం.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



దేవరుప్పుల, జనవరి 3 (తెలంగాణ పత్రిక):

మండలంలోని నీర్మాల గ్రామంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి విజయ డైరీ జనగామ జిల్లా అధ్యక్షులు కాసారపు ధర్మారెడ్డి, పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సమాజంలో మహిళా విద్య కోసం చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆమె ఆశయాలు నేటి తరం తప్పనిసరిగా ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, బీసీ సెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య సజ్జన్, బోనగిరి యాకస్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, రెడ్డి రాజుల రమేష్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు కొంగర ఉమేష్, నీర్మాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 3

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ జై భీమ్ చౌరస్తా వద్ద జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ మాలల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 195వ సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. సమాజంలో అసమానతల మీద అలు పెరగని పోరాటం చేసి మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన ఘనత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. భారతదేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించి ఎంతోమంది మహిళలకు చదువు నేర్పించిన గురువు అని అన్నారు. ఆమె సేవలను మర్చిపోలేమన్నారు.నేడు ఆమె కృషి వల్ల మహిళలు రాష్ట్రంలోని వివిధ కార్యాలయాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఉద్యోగాలు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ మల్యాల రాజ్ వీర్ నాయకులు దోసల ఉపేంద్ర జాతీయ మాలల ఐక్యవేదిక మండల అధ్యక్షులు లక్కం బాబు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు పట్టణ అధ్యక్షులు జంగం రాకేష్ నాయకులు ముక్తవరం రమణ బరిగల శేఖర్ టేకుమల్ల రమేష్ పవన్ కళ్యాణ్ దువ్వాసి నాంపల్లి దాసరి యాదగిరి టేకుమల్ల పరుశరాములు తదితరు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి సీతక్క కు ధన్యవాదములు

ఏటూరునాగారం(ములుగు) జనవరి3 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:




సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన ఏటూరు నాగారం జర్నలిస్టులు..కాంగ్రెస్ పార్టీ నాయకులు..ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం లోని ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి సీతక్క కు ఏటూరు నాగారం ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు సీతక్క చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం అసంపూర్తి గా ఉన్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లగా సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క వెంటనే 35 లక్షల రూపాయలు భన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ పాషా ఆధ్వర్యంలో భవన నిర్మాణ స్థలంలో ఎఎ రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క చిత్ర పటాలకు క్షీరాభి శేఖం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలభి శేఖం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నూక ప్రభాకర్, వసంత రమేష్,అలువాల శ్రీను, బోడ సత్యం, లకుమయ్య, జూపాక కృష్ణ, గంపల శివ, పెండ్యాల ప్రభాకర్, తిరుమల్, గంగాధర్, రాజు, రాకేష్, కిరణ్, గుండెల శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న, దేవేందర్, చిటమట రఘు, చిన్న ఎల్లయ్య మండల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 420 హామీలు ఉత్తుత్తివే







-రామ్ నగర్‌లో కాకులమర్రి లక్ష్మణ్ బాబు.

ఏటూరునాగారం(ములుగు)జనవరి3తెలంగాణపత్రిక ములుగు జిల్లా స్టాపర్:

అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిలువునా ముంచుతోంది. ఆ పార్టీ ఇచ్చిన 420 హామీలు కేవలం ఓట్ల కోసమే తప్ప, ప్రజల సంక్షేమం కోసం కాదని తేలిపోయింది“ అని ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ధ్వజమెత్తారు. శనివారం రామ్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్, వంక మల్ల లత– భూమయ్య కాంగ్రెస్ పార్టీ వైఖరి నచ్చక 40 మంది కార్యకర్తలు , రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి లక్ష్మణ్ బాబు గారు గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ..420 హామీల వంచన: “అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ అమలు సాధ్యం కాని 420 హామీలను గుప్పించింది. ఇవాళ ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయకుండా ప్రజలను వంచిస్తోంది. రైతులకు రుణమాఫీ లేదు, మహిళలకు మహాలక్ష్మి సాయం లేదు. ఈ అబద్ధపు మాటలను గమనించే రామ్ నగర్ ప్రజలు ఇవాళ స్వచ్ఛందంగా బీఆర్ఎస్ వైపు వస్తున్నారు.“బిఆర్ఎస్ అభివృద్ధి పథకాలే మా సాక్ష్యాలు: “కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి ప్రతి గడపకూ చేరింది. ముఖ్యంగా రామ్ నగర్ వంతెన నిర్మించి దశాబ్దాల మీ రవాణా కష్టాలను తీర్చిన చరిత్ర మాది. కళ్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్లు, రైతుబంధు వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం. మేము చేసిన పనులు కళ్ల ముందు కనిపిస్తున్నాయి కాబట్టే, అధికార పార్టీలో ఉండి కూడా వార్డ్ మెంబర్ మన పార్టీలోకి వచ్చారు.“ ఆనాడు కెసిఆర్ నాయకత్వంలో రైతులకు రైతు బంధుతో పంట పెట్టుబడి ఇచ్చి ఆదుకున్నాం. నేడు కాంగ్రెస్ హయాంలో రైతుబంధు లేదు, రుణమాఫీ లేదు. ఎరువులు, విత్తనాల కోసం రైతులు అల్లాడుతున్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తుంటే, కాంగ్రెస్ నాయకులు మాత్రం హామీలను తుంగలో తొక్కి కాలం వెళ్లదీస్తున్నారు.“రామ్ నగర్ నుండి మొదలైన మార్పు: “అధికార పార్టీ పదవిలో ఉండి కూడా వార్డ్ మెంబర్ గారు మన దగ్గరకు వచ్చారంటేనే కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో ఉన్న అసంతృప్తికి ఇది నిదర్శనం. ములుగు జిల్లాలో అభివృద్ధి జరగాలంటే అది కేవలం బీఆర్ఎస్ తోనే సాధ్యమని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారు. మన కుటుంబంలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తను, నాయకుడిని నేను గుండెల్లో పెట్టుకుంటాను.“ అని లక్ష్మణ్ బాబు భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ లో చేరిన వార్డ్ మెంబర్ వంకాయల లత – భూమయ్య, తోట తిరుమలరావు, పెనుమచ్చ రమేష్, గంగరాజు, గగ్గురి నరసింహులు, బొల్లె కొమరయ్య, గర రాములు, గర శ్రీను, గజ్జురి మల్లయ్య, తోట రమేష్, బొల్లె శారద, బొల్లె సరిత, అల్లి స్వామి, అల్లి రామక్క, బొల్లె నర్సయ్య, గార చిట్టి, గగ్గురి గణేష్, తోట స్వప్న, గగ్గురి రాజేష్, గగ్గురి రాజేశ్వరరావు, దోమల వెంకటేష్, పుట్ట శ్రీను, నూక రాజేష్, శశిరేఖ, బాసిక శోభన్, నలమాసుల భారతి, చిత్తు బత్తుల సమ్మక్క, తోట రామ్ కుమార్, చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాంనగర్ సర్పంచ్ పోరిక సరిత– శ్రీను, గార ఆనంద్, , మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రతీప్ రావు, తాడూరి రఘు, ఎండి ఖాజా పాషా, సయ్యద్ సర్దార్ పాష , కర్రె రవీందర్,అల్లి శ్రీను, ఎగ్గడి కోటయ్య, మల్లయ్య, సప్పిడి రాంనర్సయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, కొండాయి చిన్ని, రామ్ నగర్ గ్రామ కీలక నాయకులు, రైతులు, మహిళలు మరియు యువత భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# సావిత్రిబాయి పూలే చదువుల బాట. కాకులమర్రి శ్రీలత







ఏటూరునాగారం ఐటిడిఎ(ములుగు)జనవరి 03 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ఏటూరునాగారం లోని ముత్తయ్య సార్ స్కూల్లో భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు జ్ఞానజ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఏటూరునాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలత మరియు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కాకులమర్రి లక్ష్మణ్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ కాకులమర్రి శ్రీలత మాట్లాడుతూ.. నాటి రోజుల్లో సావిత్రిబాయి పూలే ఎన్నో కష్టాలను ఎదురించి మహిళలకు అక్షర జ్ఞానాన్ని అందించారని కొనియాడారు. నాడు ఆ తల్లి వెలిగించిన అక్షర జ్యోతి వల్లే ఈరోజు మహిళలందరికీ స్వేచ్ఛ, సమానత్వం లభించాయి. సావిత్రిబాయి పూలే వేసిన పునాది వల్లే ఈరోజు నేను ఏటూరునాగారం సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టి, మీ ముందు నిలబడగలిగాను. మహిళా సాధికారతకు ఆమె నిజమైన నిదర్శనం“ అని ఎంతో కృతజ్ఞతతో పేర్కొన్నారు. విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకుని చదువులో రాణించాలని ఆకాంక్షించారు.

అనంతరం ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ..

సావిత్రిబాయి పూలే చూపిన ధైర్యం, ఆశయాలు నేటి తరానికి దిశానిర్దేశమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే ఆ తల్లికి ఇచ్చే నిజమైన గౌరవమని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మరియు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు కలిసి విద్యార్థులను ఎంతో ఆత్మీయంగా పలకరిస్తూ అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తయ్య సార్ స్కూల్ ఉపాధ్యాయ బృందం, ఏటూరు నాగారం సర్పంచ్ కాకులమర్రి శ్రీలతని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది అదేవిధంగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొని అక్షర జ్యోతికి ప్రణామాలర్పించారు.

# లింగన్నపేటలో బాలింత మరణం.. గ్రామంలో విషాదం





**-ఆస్పత్రి నిర్లక్ష్యంతోనే ప్రాణాలు పోయాయంటూ కుటుంబ సభ్యుల ఆరోపణ..**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 3**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో రొడ్డ సౌజన్య అలియాస్ (తమ్మనవేణి సౌజన్య ) 23 సంవత్సరాలు తమ్మనవేణి భానుచందర్ లు రెండు సంవత్సరాల క్రితం పెద్దల సమక్షంలోనే ప్రేమ వివాహం చేసుకున్నారు, అయితే గత నెల డిసెంబర్ 24వ తేదీ బుధవారం రోజున, సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 8:52 నిముషాలకు మొదటి పాప, 8:55 నిముషాలకు రెండవ పాప జన్మించారు, తదనంతరం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సౌజన్యకు రక్తం తక్కువగా ఉందని కరీంనగర్ లోని పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించడంతో హుటాహుటిన కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ కి తీసుకెళ్లి అదేరోజు సాయంత్రం6:00 గంటలకు హాస్పిటల్లో అడ్మిట్ చేశారు, పది రోజుల ట్రీట్మెంట్ తర్వాత 03/01/2026 రోజున ఉదయం 2:30 గంటలకు సౌజన్య మరణించినట్లు ప్రతిమ హాస్పిటల్ వైద్యులు తెలిపారు, ఆరోగ్యవంతమైన ఇద్దరు కవల పిల్లలకు జన్మనిచ్చిన తల్లి సౌజన్య(23) మృతి చెందడం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు దీనికి కారణమైన వారిపై చట్టబద్ధమైన తగు చర్యలు తీసుకోవాలనీ మండల వైద్యాధికారికి కుటుంబ సభ్యులు బంధువులు ఫిర్యాదు చేశారు కవల పిల్లలు పుట్టి ఎనిమిది రోజుల్లోనే తల్లి మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి

# యూరియా నిల్వలపై నిరంతర పర్యవేక్షణ

**-ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి జనవరి 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.**

జిల్లాలో యూరియా కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఆయిల్ ఫామ్ సాగులో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలమైన వాతావరణం కలిగి ఉందని పేర్కొన్నారు . 202526 సంవత్సరానికి గాను జిల్లాకు 3,750 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటివరకు 1225 ఎకరాల్లో సాగు పూర్తయిందన్నారు. మిగిలిన లక్ష్యాన్ని సాధించేందుకు రైతులను మరింతగా ప్రోత్సహించాలని మండల వ్యవసాయాధికారులకు ఉద్యానవన శాఖ అధికారులకు సూచించారు.జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుకు రైతులను మరింతగా ప్రోత్సహించాలని అన్నారు . మండలాల వారీగా గోద్రెజ్ అగ్రోవేట్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి, సకాలంలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. జిల్లాలో యూరియా సమృద్ధిగా ఉందని, ప్రస్తుతం ఎలాంటి కొరత లేదని తెలిపారు.




యూరియా అమ్మకపు కేంద్రాలను మరింత పెంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రద్దీ లేకుండా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. యూరియా స్టాక్ అయిపోక ముందే , ముందస్తుగా ఇండెంట్ పెట్టి సరఫరా తెప్పించుకోవాలన్నారు. పీఏసీఎస్‌తో పాటు ప్రైవేట్ షాపుల్లో కూడా యూరియా కొనుగోలు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. విక్రయ కేంద్రాల్లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రికార్డులను తప్పనిసరిగా పరిశీలించాలని, ప్రతిరోజూ క్లోజింగ్ బ్యాలెన్స్ వివరాలు సమర్పించాలని మండల వ్యవసాయాధికారులను ఆదేశించారు. రైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని సూచించారు. అలాగే ఫెర్టిలైజర్ షాపులపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి, ముందుగా వచ్చిన యూరియా స్టాక్‌ను పారదర్శకంగా రైతులకు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వరరావు, గోద్రెజ్ అగ్రోవేట్ సంస్థ జనరల్ మేనేజర్ స్వీటీ తో పాటు ఉద్యానవన శాఖ, మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న.. అభివృద్ధి పవన్ కళ్యాణ్ చొరవపై హర్షం

# తెలంగాణ పాలకులపై జన్నారం ప్రజల ఆగ్రహం

**తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ జనవరి 3 :**

దక్షిణ భారతాన ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న సన్నిధి శనివారం ఒక చారిత్రక ఘట్టానికి వేదికైంది. ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తన ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా కొండగట్టును సందర్శించి, క్షేత్ర అభివృద్ధిలో కీలక అడుగు వేశారు. అయితే, ఈ పర్యటన కేవలం ఆధ్యాత్మికానికే పరిమితం కాకుండా, తెలంగాణ రాజకీయ వర్గాల్లో మరియు భక్తులలో ఒక పెద్ద చర్చకు దారితీసింది.రూ. 35.19 కోట్లతో భక్త సౌకర్యాల విప్లవం: 'వాయుపుత్ర సదన్' తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) సహకారంతో సుమారు 35.19 కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మించనున్న 'వాయుపుత్ర సదన్' ధర్మశాలకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేశారు. వసతుల వెల్లువ: 100 గదులతో నిర్మితమయ్యే ఈ సదన్ ద్వారా వేలాది మంది భక్తులకు వసతి లభించనుంది. దీక్షా ధారులకు వరం: ముఖ్యంగా హనుమాన్ మాల ధరించి, దీక్షా విరమణ కోసం వచ్చే సుమారు 2000 మంది భక్తులకు ఒకేసారి అన్ని సౌకర్యాలతో ప్రత్యేక ఏర్పాట్లు ఇక్కడ అందుబాటులోకి రానున్నాయి. ఘన స్వాగతం: ఈ పర్యటనలో పవన్ కళ్యాణ్‌కు తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ స్వయంగా స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో దర్శనం చేయించారు.

**స్థానిక నేతలపై జన్నారం ప్రజల నిలదీత: 'మన పాలకులు ఎక్కడ?'**

పవన్ కళ్యాణ్ చూపిస్తున్న చొరవ ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వంలోని కొందరు నేతలకు ఇబ్బందికరంగా మారింది. ముఖ్యంగా జన్నారం మండల ప్రజలు, హిందూ కుల సంఘాల నాయకులు ప్రస్తుత పరిస్థితులపై తీవ్రంగా స్పందిస్తున్నారు.



**ప్రజల ప్రధాన ఆరోపణలు ఇవే:**

పరాయి రాష్ట్ర నేతకున్న శ్రద్ధ మనకు లేదా?: "ఎక్కడో ఆంధ్రప్రదేశ్‌లో ఉపముఖ్యమంత్రిగా ఉండి కూడా, తెలంగాణలోని కొండగట్టు క్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని పంతం పట్టి నిధులు మంజూరు చేయిస్తుంటే.. ఇక్కడే ఉండి పెత్తనం చెలాయించే మన మంత్రులు, దేవదాయ శాఖ అధికారులు ఏం చేస్తున్నారు?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వారాహి సాక్షిగా ఇచ్చిన మాట: గత ఎన్నికల సమయంలో తన ప్రచార వాహనం 'వారాహి'కి కొండగట్టు అంజన్న సన్నిధిలోనే పూజలు చేయించి, ఆ స్వామి ఆశీస్సులతో విజయకేతనం ఎగురవేసిన పవన్, ఆ కృతజ్ఞతతోనే నేడు అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని వారు కొనియాడుతున్నారు. తెలంగాణ మంత్రులపై విమర్శలు: తెలంగాణకు చెందిన కొందరు మంత్రులు కేవలం విమర్శలకే పరిమితమవుతున్నారని, హిందూ ధర్మం మరియు ఆలయాల అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని జన్నారం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**రెండు రాష్ట్రాల మధ్య ఆధ్యాత్మిక వారధి**

ఈ ప్రాజెక్ట్ కేవలం ఒక భవన నిర్మాణం మాత్రమే కాదు, రెండు తెలుగు రాష్ట్రాల మధ్య భక్తిభావం మరియు సహకారానికి ఒక గొప్ప ప్రతీకగా నిలుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసింది.

**డిమాండ్:**

ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మేల్కొని, హిందూ సంప్రదాయాలను గౌరవిస్తూ దేవాలయాల అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని, పవన్ కళ్యాణ్ చూపిస్తున్న అంకితభావాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని భక్తులు మరియు హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఉద్యాన్ ఉత్సవ్ లో సోమరాజు బృందానికి దక్కిన అవకాశం

**దేవరుప్పుల, జనవరి 3 (తెలంగాణ పత్రిక):**



ఈనెల 3 నుండి 11 వరకు హైదరాబాదులోని బొల్లారం లో ని రాష్ట్రపతి నిలయంలో నిర్వహించే ఉద్యాన్ ఉత్సవ్ వేడుకల్లో మండలంలోని అప్పిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన కళాకారుడు గడ్డం సోమరాజు బృందానికి పాల్గొనే అరుదైన అవకాశం దక్కింది. తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సోమరాజు బృందానికి చిందు యక్షగాన ప్రదర్శనలు నిర్వహించే అవకాశం కల్పించింది. ఈ నేపథ్యంలో ఈ నెల 4న రాష్ట్రపతి నిలయంలో సోమరాజు బృందం 15 మంది సభ్యులతో కలిసి చిందు యక్షగాన ప్రదర్శన ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా సోమరాజు మాట్లాడుతూ తనతోపాటు తన బృందానికి అవకాశం కల్పించిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిందు ప్రదర్శనలో తనతోపాటు కళాకారులు రాసాల ప్రభాకర్, గడ్డం రజితాద్రి, సారంగపాణి, గడ్డం శ్రీపతి, పిల్లిట్ల మహేశ్వర్, పిల్లిట్ల చక్రపాణి, చింతలచెరువు లక్ష్మయ్య, గడ్డం స్పందన, గడ్డం మురళీకృష్ణ, గడ్డం యాకయ్య, వెంకటాద్రి, కుమార్, మురళి పాల్గొంటారని ఆయన వెల్లడించారు.

# సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా మహిళ ఉపాధ్యాయురాలకు సన్మానం



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 3**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలను ప్రధానోపాధ్యాయులు బోయన్న గారి నారాయణ ఘనంగా సన్మానించారు ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి తదనంతరం పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాళ్లు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాళ్లు అందరికీ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ స్త్రీ శక్తి యొక్క ప్రాధాన్యతను వివరించడం జరిగింది. ఇంటికి వెలుగు ఇల్లాలు ఇల్లాలు చదివే ఇంటికి వెలుగు అదే రీతిలో సమాజంలో సగానికి పైగా మహిళలే ఉండడం అందర్నీ విద్యావంతులను చేయడం ద్వారా సమాజము త్వరితగతిన అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాడూరి సంపత్ కుమార్ మారేపల్లి రాజు గుడి కాడికి కొమరయ్య మహిళా ఉపాధ్యాయురాళ్లు అజ్మీర కవిత జడల విజయశ్రీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీలత కుర్దులింగంపల్లి పాఠశాల ఉపాధ్యాయురాళ్లు పద్మావతి గన్నె చంద్రకళ దమ్మన్నపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శైలజ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# శ్రీ సాయి ప్రశాంతి స్కూల్లో ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జన్మదిన వేడుకలు



**దేవరుప్పుల, జనవరి 3 (తెలంగాణ పత్రిక):**

మండల కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయనతోపాటు ప్రిన్సిపల్ తోటకూరి స్వప్న మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో బాలికల కోసం మొదటి పాఠశాల ఏర్పాటుకు సహకరించిన మహిళ అని కొనియాడారు. సావిత్రీబాయి పూలే బాలికలకు విద్యను అందించడంతో పాటు సమాజంలోని బహిష్కరణకు గురైన అభాగ్యులకు విద్యను అందించడంలో ముందున్నారన్నారు. ఆమె భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా (1848)లో ఆమె భర్త జ్యోతిరావ్ పూలేతో కలిసి బాలికల కోసం పాఠశాలను ప్రారంభించిందన్నారు. ఇందుకుగాను మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 3 తేదీని మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం జరిగిందని వారు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ**

**దేవరుప్పుల, జనవరి 3 తెలంగాణ పత్రిక):**



రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతీ లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని బంజారా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతం, ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అదేవిధంగా ప్రతి ఇంటికీ కాంగ్రెస్ పార్టీ సందేశాన్ని తీసుకెళ్లే విధానంపై వివరించారు. బంజారా గ్రామ ప్రజల నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తూ, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే రాబోయే ఎన్నికల్లో తప్పక విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త తన బాధ్యతను గుర్తించి, ఇంటింటి ప్రచారం, సమావేశాలు, యువత, మహిళల భాగస్వామ్యాన్ని పెంచుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి అంకితభావంతో కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, బీసీ సెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య సజ్జన్, బోనగిరి యాకస్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, మండల నాయకులు రెడ్డి రాజుల రమేష్, బానోత్ రామచంద్రు నాయక్, నరేందర్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు కొంగర ఉమేష్, బంజారా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి నేడు ఆర్టీసీ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

**సంగారెడ్డి జనవరి 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....**


జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంగారెడ్డి

ప్రెస్ నోట్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి
సంగారెడ్డి జిల్లా

సంగారెడ్డి జిల్లాలోని ఆర్టీసీ డ్రైవర్లకు ఆదివారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య అధికారి డాక్టర్ వసంతరావు శనివారం తెలిపారు. సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణ, బిహెచ్ఇఎల్, డిపోలలో ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని ఆయన వెల్లడించారు.

## శాంతిభద్రతలను పరిరక్షించడంలో పోలీసుల సేవలు భేష్ : జనంపల్లి



**కూకట్‌పల్లి జనవరి 3 (తెలంగాణ పత్రిక)**

నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి సర్కిల్ పోలీస్ ఇన్స్ పెక్టర్ వెంకటసుబ్బారావు, డీఐ కొండలరావు, ఎస్సైలు రామకృష్ణ, చంద్రశేఖర్ లను రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో అధికారులను సత్కరించి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ కెవి సుబ్బారావు మాట్లాడుతూ, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ, శాంతిభద్రతలను కాపాడేందుకై పోలీసులు అహోరాత్రులు శ్రమిస్తున్నారని, పౌరులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుర్రం గాయత్రీప్రసాద్, ఎస్.శ్రీధర్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే టైగర్ 'చింతమనేని'కి శుభాకాంక్షలు తెలిపిన యువనేత కాజా నవీన్

**కూకట్‌పల్లి జనవరి 3 (తెలంగాణ పత్రిక)**



ఏపీలోని దెందులూరు నియోజకవర్గం శాసనసభ్యులు టైగర్ చింతమనేని ప్రభాకర్ ను కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన యువ నాయకులు కాజా నవీన్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాజా నవీన్ మాట్లాడుతూ, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రజల సంక్షేమానికి, ఏపీ రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుండే ప్రభాకర్ టైగర్ గా ప్రశంసలందుకుంటున్నారని కితాబిచ్చారు.

## భారీగా పొగమంచు బయటకు రాకండి ప్రయాణాలు చేయకండి



**సంగారెడ్డి జనవరి 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....**

సంగారెడ్డి, మెదక్ సిద్దిపేట జిల్లాలో దట్టమైన పొగ మంచు కమ్ముకుంది. ఉదయం వేళ రహదారులపై దృశ్యమానత తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా అడవి ప్రాంతాల గుండా ప్రయాణించి ద్విచక్ర వాహనాలు, కారులో నెమ్మదిగా సాగుతున్నాయి, ప్రమాదాలు జరగకుండా వేగ నియంత్రణ పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని పొగ మంచు తగ్గాక ప్రయాణం చేస్తే బాగుంటుందని అటవీ ట్రాఫిక్ అధికారులు సూచిస్తున్నారు. ముందుగా బైకుపై వెళ్లే వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని హెచ్చరించారు. కార్లు గాని లారీలు గాని బస్సులు గాని వేగం తగ్గించి నెమ్మదిగా వెళ్లి ప్రమాదాల నియంత్రణను పాటిస్తూ జాగ్రత్తగా సాగాలని తెలిపారు. పొగ మంచు కారణంగా అందరికీ ఇబ్బంది అవుతుంది కాబట్టి కొన్ని రైలు కూడా బందు అయి ఉన్నాయని అలాంటప్పుడు మనం కూడా జాగ్రత్త వహించాలని తెలియజేశారు.

## నూతన సంవత్సర సందర్భంగా హుల్గెర గ్రామ ప్రజలకు ప్రభుత్వం తరపున ఉచిత గ్యాస్ సిలిండర్ లను అందజేసిన సర్పంచ్



**గొల్ల. నరసింహ యాదవ్ సర్పంచ్**

తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్. జనవరి 2:న్యూస్ :- రైకోడ్ మండలంలోని మారుమూల ప్రాంతమైన హులగేరా గ్రామంలో ప్రభుత్వం ద్వారా వచ్చిన ఉచిత గ్యాస్ సిలిండర్లను గ్రామ సర్పంచ్ అయిన నరసింహ యాదవ్ గారు పేద ప్రజలకు పంచడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు.వార్డ్ మెంబర్లు యువకులు మరియు కాంగ్రెస్ లీడర్ హనుమ గౌడ్ గారు.ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## కడవెండికి చేరిన సిపిఐ ప్రచార జాత



**దేవరుప్పుల, జనవరి 3 (తెలంగాణ పత్రిక):**

సిపిఐ పార్టీ వార్షిక ఉత్సవాలను పురస్కరించుకొని తలపెట్టిన ప్రచారజాత శనివారం మండలంలోని కడవెండుకి చేరుకుంది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ మాజీ ఎమ్మెల్యే సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి హాజరయ్యారు. గ్రామంలో ఉన్న తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య స్వారక స్తూపంతో పాటు, కొమురయ్య విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు వేడుకను ఈనెల 18వ తేదీన ఖమ్మంలో నిర్వహించనున్నట్టు ఆయన వెల్లడించారు. 18న ఖమ్మంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. బహిరంగ సభకు ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, పాతూరి సుగుణమ్మ, సొప్పరి సోమయ్య , మండల కార్యదర్శి జిడి ఎల్లయ్య, కడవెండి, సీతారాంపురం, ధర్మాపురం, దేవరుప్పుల గ్రామాల నాయకులు బిల్లా తిరుపతిరెడ్డి, బెజగం ఎల్లయ్య, ఎడ్ల సోమనారాయణ, పెద్ది యాదగిరి, పన్నీరు యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలు





**హుజురాబాద్ డిసెంబర్ 03 (తెలంగాణ పత్రిక)**

సంఘసంస్కర్త, సామాజిక విప్లవకారిని, ఆధునిక భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయుని, రచయిత్రి నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మాత సావిత్రిబాయి పూలే 195 వ జయంతి ఉత్సవాలు శనివారం రోజున జమ్మికుంట లో అంబేద్కరిస్ట్, కవి, రచయిత మారేపల్లి బిక్షపతి ఆధ్వర్యంలో బహుజన సామాజిక పరివర్తన వేదిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజరాబాద్ ఏసిపి మాధవి హాజరైనారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన తెలంగాణ ప్రాంత ఆడపడుచు సావిత్రిబాయి పూర్వీకుల మూలాలు నిజామాబాద్ జిల్లా బోధన్, నాందేడ్ పరిసర ప్రాంతాల్లో ఉన్నారు, ఆమెకు 9వ యే టనే 12 సంవత్సరాల మహాత్మ జ్యోతిరావు పూలే తో 1840 లో వివాహం జరిగింది, నిరక్షరాస్యురాలిగా ఉన్న ఆమెకు భర్త నే మొదటి గురువు ఆయన ప్రోత్సాహంతోనే అక్షరాభ్యాసం చేసి చదువు నేర్చుకొని విద్యావంతురాలైంది అలాగే భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయింది, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారు ని అని అన్నారు, పూణేలో 54 పాఠశాలలను ప్రారంభించి మహిళా విద్యకు మహోన్నతమైన కృషిచేసి విద్య అందరిని ఉన్నతంగా తీర్చిదిద్దుతుందని అందుకే విద్య ఎంతో అవసరం అని అన్నారు. నేడు స్త్రీలు ఉన్నతమైన స్థానాల్లో అంతరిక్ష పరిశోధనలో ఉన్నారంటే దానికి స్ఫూర్తి సావిత్రిబాయి పూలే అని అభివర్ణించారు, అనంతరం మహిళా ఉద్యోగులందర్నీ ఎసిపి శాలువాలతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ, మాజీ మార్కెట్ చైర్మన్, సహకార సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు పింగిలి రమ రమేష్, పబ్బు భార్గవి, పూదరి రేణుక శివకుమార్, డాక్టర్ వర్ణ, గుంటి సామ్రాజ్యం, మెప్మా అధికారిని మల్లేశ్వరి, బుడిగ శ్రీకాంత్, సాయిని రవి ల తో పాటు ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, మున్సిపల్ ఉద్యోగినిలు లతోపాటు సామాజిక కార్యకర్తలు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ప్రాణదాతలు.. '108' వీరులు: సేవలో మంచిర్యాల జిల్లా సరికొత్త రికార్డు!

**-రాష్ట్రస్థాయిలో రెండో స్థానం.. జన్నారం మండలంలో రికార్డు స్థాయి కేసులు**

**-అర్ధరాత్రి అనారోగ్యమైనా.. ప్రమాదపు అంచున ప్రాణమైనా.. మేమున్నాం అంటూ పరుగున..**

తెలంగాణపత్రిక ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ జనవరి 3:

అది నడిరాత్రి సమయం కావచ్చు.. లేదా ఎముకలు కొరికే చలి కావచ్చు.. ఆపదలో ఉండి '108'కు ఫోన్ చేస్తే చాలు, నిమిషాల్లో సైరన్ మోగిస్తూ ప్రాణదాతలు ప్రత్యక్షమవుతున్నారు. మంచిర్యాల జిల్లాలో 108 అత్యవసర సేవలు కేవలం ఒక వాహన సేవగా మాత్రమే కాకుండా, ప్రజల పాలిట 'సంజీవని'లా మారాయి. సమయస్ఫూర్తి, అంకితభావంతో పనిచేస్తున్న ఇక్కడి సిబ్బంది, జిల్లాను రాష్ట్రస్థాయిలోనే ద్వితీయ స్థానంలో నిలిపి ఆదర్శంగా నిలుస్తున్నారు.

**గణాంకాల్లో జిల్లా సేవా ప్రస్థానం**

జిల్లా వ్యాప్తంగా మొత్తం 18 వాహనాలు నిరంతరం గస్తీ కాస్తున్నాయి. వీటి నిర్వహణలో 45 మంది పైలట్లు (డ్రైవర్లు), 44 మంది ఈఎంటీలు (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు) అహర్నిశలు శ్రమిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను క్షేమంగా ఆసుపత్రికి చేర్చడంలో వీరి వేగం, నైపుణ్యం జిల్లాకు ఈ అరుదైన గుర్తింపును తెచ్చిపెట్టాయని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్, జిల్లా మేనేజర్ కొండలరావు గర్వంగా ప్రకటించారు.

**జన్నారం మండలం: సేవలలో 'సెంచరీ'**

ముఖ్యంగా జన్నారం మండలంలోని 108 వాహనం పనితీరు అద్భుతంగా ఉంది. గత ఏడాది కాలంలో (జనవరి నుంచి డిసెంబర్ వరకు) ఏకంగా 1093



కేసులను డీల్ చేసి ఈ వాహనం రికార్డు సృష్టించింది. అందులో 226 కేసులు అత్యంత ప్రాణాపాయ స్థితిలో ఉన్నవి కావడం గమనార్హం.

**ఈఎంటీలు:** ఏ. కిషన్, జె. రమేష్, టి. మునిందర్ గౌడ్.

**పైలట్లు: ఎండి. రఫీక్, ఎం. గంగాధర్.**

వీరంతా తమ వ్యక్తిగత పనులను పక్కనపెట్టి, రోగి ప్రాణమే పరమావధిగా పనిచేస్తూ జన్నారం ప్రాంతానికి భరోసాగా నిలుస్తున్నారు.

**గర్భిణీలకు 'అమ్మ' గొడుగు.. 102 అమ్మఒడి**

ప్రసవ సమయంలో గర్భిణీలను ఆసుపత్రికి చేర్చడమే కాకుండా, వాహనంలోనే వారికి వైద్య పరీక్షలు నిర్వహించే వెసులుబాటు కల్పించారు. గర్భిణీ వాహనం ఎక్కగానే:

**ప్రాథమిక తనిఖీలు:** ఈఎంటీలు వెంటనే బీపీ, షుగర్ లెవల్స్, నాడి వేగం (గ్రాబశ్రీంవ), శ్వాసక్రియ రేటును పరీక్షిస్తారు.

**పూర్వ చరిత్ర సేకరణ:** గతంలో ప్రసవం సహజంగా (Normal) జరిగిందా లేదా సిజేరియన్ (C`Section) అయ్యిందా అనే వివరాలను సేకరించి వైద్యులకు ముందే సమాచారం అందిస్తారు.

**అప్రమత్తత:** మార్గమధ్యంలో నొప్పులు ఎక్కువైతే





వెంటనే స్పందించేలా ఆశా కార్యకర్తలు, కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తున్నారు. ప్రెగ్నెన్సీ నిర్ధారణ అయినప్పటి నుండి ప్రతి పరీక్షకు ఉచితంగా ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు 102 (అమ్మఒడి) వాహనాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు. కెప్టెన్ కొట్టే రవికుమార్ పర్యవేక్షణలో ఈ సేవలు పకడ్బందీగా అందుతున్నాయి.

**మానవత్వమే మా మతం..**

రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు రక్తమోడుతున్న క్షతగాత్రులను చూసి భయపడకుండా, యుద్ధ ప్రాతిపదికన ప్రథమ చికిత్స అందిస్తూ వారు ఆసుపత్రికి చేర్చే లోపు ప్రాణం పోకుండా కాపాడుతున్నారు. "ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చే వరకు రోగి మా కుటుంబ సభ్యుడే" అనే భావనతో పనిచేస్తున్న సిబ్బందిని చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాంకేతికత ఎంత పెరిగినా, ఆపదలో ఉన్న మనిషిని ఆదుకునే మనిషి ఉండాలి. అలాంటి మనుషుల రూపంలో మంచిర్యాల 108 సిబ్బంది నిలుస్తున్నారు. జిల్లా యంత్రాంగం, ఆరోగ్య శాఖ సమన్వయంతో మరిన్ని ప్రాణాలను కాపాడాలని మనమూ ఆకాంక్షిద్దాం.

# సంక్రాంతి సంబరాలతో కళకళలాడిన పీజేఆర్ స్టేడియం







**-మిరియాల రాఘవరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళల ముగ్గుల పోటీలు..**

**-వంద మందికి పైగా పాల్గొనగా పండుగ వాతావరణం..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 03,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ పీజేఆర్ స్టేడియంలో సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా మిరియాల రాఘవరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళల కోసం నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ ప్రతినిధులు మిరియాల ప్రీతం, మిరియాల యమునా అధ్యక్షత వహించగా, పెద్ద సంఖ్యలో మహిళలు, యువతులు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సంక్రాంతి పండుగకు ముందే నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలు పీజేఆర్ స్టేడియాన్ని పండుగ వాతావరణంతో నింపాయి. వంద మందికి పైగా మహిళలు, యువతులతో పాటు కొందరు పురుషులు కూడా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. రంగురంగుల ముగ్గులు, సంప్రదాయ డిజైన్లు, ఆధునిక కళా శైలులతో వేసిన ఆకృతులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఒక్కో ముగ్గు భారతీయ సంస్కృతి, రైతన్న జీవితం, పండుగల ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా ఉండటం విశేషం. పోటీల సందర్భంగా పాల్గొన్నవారిలో ఉత్సాహం రెట్టింపు అయ్యింది. ఈ సందర్భంగా మిరియాల రాఘవరావు మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ రైతన్నలకు అత్యంత ముఖ్యమైన పండుగగా, గ్రామీణ జీవన విధానానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గ్రామాల్లో ఇంటిల్లిపాది బంధుమిత్రులతో పాటు పశువులతో కలిసి ఆనందంగా జరుపుకునే భారతీయ సంప్రదాయ పండుగల్లో సంక్రాంతి ఒక విశేషమైన పండుగ అని పేర్కొన్నారు. ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాల ద్వారా మన సంస్కృతిని నేటి తరానికి చేరువ చేయాల్సిన బాధ్యత అందరిదని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సంక్రాంతి పండుగను పది రోజుల ముందే అందరితో కలిసి జరుపుకున్న ఆనందం కలిగిందని అన్నారు. మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంతో పాటు వారికి ఒక వేదికను కల్పించాలనే ఉద్దేశంతో ఈ ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళల భాగస్వామ్యం పెరిగితే సమాజం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు నిర్వహిస్తూ సంప్రదాయాలను ప్రోత్సహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ బి జగదీశ్వర్ గౌడ్. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘునందన్ రెడ్డి. శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాధమ్మ నాగేందర్ యాదవ్. రఘునాథ్ రెడ్డి. వురిటి వెంకట్రావు. హయాజ్ అహ్మద్ ఖాన్. సౌందర్య రాజన్. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు, యువతులు, స్థానిక నాయకులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొని ముగ్గుల పోటీలను వీక్షించారు. విజేతలకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ ముగ్గుల పోటీలు సంక్రాంతి పండుగ ఉత్సాహాన్ని ప్రజల్లో మరింత పెంచి, ప్రాంతంలో పండుగ వాతావరణాన్ని సృష్టించాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు..

# పువ్వాడ నగర్ గ్రామంలో నీటి సమస్యకు స్వస్తి...

**-సర్పంచ్ సిద్దిక్**

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 3 (తెలంగాణ పత్రిక)

రఘునాథపాలెం మండలం: పువ్వాడ నగర్ గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు దీవెనలతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల యుగంధర్ ఆదేశం మేరకు గ్రామంలో నీటి ఎద్దడిని తగ్గించడానికి గ్రామంలో బోర్ల ద్వారా నీటి ని సపరేట్ గా కొత్త పైప్ లైన్ వేసి మిషన్ భగీరథ ట్యాంక్ కు నీటిని ఎక్కించి, ప్రతిరోజు గ్రామం లో నీటిని సరఫరా చేసే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్





షేక్ సిద్దిక్, కార్యదర్శి మహేష్ లు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



కోదాడ: జనవరి 03(తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడుతూ.ఆడపిల్లల చదువు కోసం అహర్నిశలు పాటుపడిన చదువులతల్లి, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి విశేష కృషి చేసిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని ఆయన అన్నారు. ఎన్నో అవమానాలు, అవహేళనలు తట్టుకొని ఆడవారికి విద్యను నేర్పించారు. ఆమె ఆశయ సాధన కోసం బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంగిశెట్టి గోపాల్, మహిళా నాయకురాలు పిట్టల భాగ్యమ్మ, కర్ల సుందర్ బాబు, దొంగరి శ్రీనివాస్, సంపెట ఉపేందర్ గౌడ్, కాసాని మల్లయ్య గౌడ్, చలిగంటి వెంకట్, చీమ శ్రీనివాసరావు, సిద్దెల రాంబాబు, గొర్రె రాజేష్, గంధం శ్రీనివాస్, అప్పికట్ల ఉపేందర్, సీ.హెచ్. బుచ్చారావు, కందుల శ్రీకాంత్, ఆనందం వెంకట్రావు, షేక్ మౌలానా, కోకల శాంత, భ్యూక్యా సైదా తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండలో పెన్షన్లు పంపిణీ పరిశీలించిన మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్

కామారెడ్డి ,జనవరి 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని దుబ్బ బంగ్లాలో శనివారం పెన్షన్ పంపిణీ ప్రక్రియను మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ పరిశీలించారు. సిబ్బందితో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయించారు. పోస్ట్ మాస్టర్ సురేష్ కు, గడి కోట సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలకు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెన్షన్లను నేరుగా బ్యాంక్ ఖాతలో వేయాలని పింఛన్ దారులు మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ ను కోరగా ఇట్టి విషయము రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఇంచార్జ్ మంత్రి సీతక్కకు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# ఓటర్ల జాబిత అభ్యంతరాలంటే వెటిపై ఎమిటో?

**-ఓటర్ల జాబిత అభ్యంతరలపై అయోమయంలో ఓటర్లు**

**-అభ్యంతరలపై అవగాహన లేని ఆదికారులూ**

**-నెత్తి బాదుకుంటున్న ఆశావహులు**

**-జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ చోరవ తీసుకుంటే సద్దుమణి జరిగే అవకాశము**

(మెదక్ జిల్లా ప్రతినిధి) తెలంగాణ పత్రిక జనవరి 03



చాలా రోజులుగా అన్నీ పార్టీల రాజకీయ నాయకులు ప్రజలు ఎదురుచూస్తున్న మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అదరబాదరగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోరకు మెదక్ పట్టణంలో ఓటరు లిస్టులు వార్డు లా వారిగా మున్సిపల్ కార్యాలయంలో ఉంచారు. ఈ ఓటర్లా జబితలో అభ్యంతరాలు ఎవైనా ఉంటే తెలపమని అధికారులు ప్రజలను కోరారు. ప్రజలు వారి వారి పరిస్థితులను బట్టి అభ్యంతరాలు తేలపడానికి కార్యాలయానికి వస్తే ప్రజలకు నిరాసక్తతే ఎదురవుతుంధీ అక్కడ దరఖాస్తు ఫారం తీసుకునే అధికారులు వారికే సరైన అవగాహన లేక అభ్యంతరాలు తేలపడనికి వచ్చే ప్రజలను ఈసాడించుకుంటున్నారు. వారికి సరైన సమాధానం చెప్పకుండా మీరు ఇప్పుడూ అభ్యంతరాల అప్లికేషన్ ఫారం నింపిత్ఈ ఎన్నికలలో మీ ఓటు గల్లంతవుతుందని బయ పెడుతున్నారు. ఎన్నికల కమిషన్ జిల్లా కలెక్టర్ ద్వార ఒక మంచి ఉద్దేశంతో ఓటర్లు ఎక్కువ సంఖ్యాలో పాల్గోని ఓటింగ్ శతం పెరగాలని ఉద్దేశంతో అభ్యంతరాల కోసం సమయమిస్టే అధికారుల అవగాహన లోపం, బద్దకం వల్ల ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ల 100% ఓటింగ్ లక్ష్యం అనేధి ప్రశ్నార్ధకం కానున్నది. ఓటర్లలో అభ్యంతరాలు అనేటివి ముఖ్యంగా ఓటర్లు అద్దెకు ఉందే వాల్ల వాల్లనో కోత్త గా మెదక్ కు వలస వచ్చే వాల్ల వాల్లనో, కోత్త గా ఓటర్ నమోదు చేయించుకునే వాల్ల వాల్లనో రకారకాల కారనలవల్లా వార్డ్ విబజనాలు జరిగినప్పుడు ఓకే కుటుంబానికి సంబంధంచిన ఓట్లు వేరే వేరే పోలింగ్ స్టేషన్లలో వస్తు ఉంటాయ్. వాటి వల్ల పోలింగ్ స్టేషన్ ల దగ్గరికి తిరగ లేక ఎన్నికలు జరిగే రోజు నానా అవస్థలు పడుతు ఉంటారు. ఒక కుటుంబానికీ సంబంధంచిన ఓట్లు అన్నీ ఒకే పోలింగ్ స్టేషన్ లో ఉంటే స ఓటర్లకు సౌకర్యంగా ఉంటుండి. పోలింగ్ లక్ష్యం కూడ నెరవెరుతుంధని ప్రజలు బావిస్తున్నారు. ఈ విషయం పై అధికారులు చోరవ తీసుకుని ఓటర్ల అభ్యంతరల గురించి మోధట కింద స్థాయీ అధికారులకు అవగాహన కల్పిస్తే ప్రతిసారి జరిగి తప్పు ఉత్పన్నం కాకుండా ఉంటుంధి.

## అంబర్ పేట లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు



కామారెడ్డి, జనవరి 3,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబరీ పేట్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఆరుట్ల కవిత అనిల్, ఉప సర్పంచ్ రంగోలి సత్య గౌడ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా మహిళల విద్య కోసం కృషి చేస్తూ ఎన్నో పాఠశాలలు, సామాజిక సేవలు చేశారని కొనియాడారు. ఆమె త్యాగాలు పై భారత దేశ చరిత్రలో మహిళ ఉద్యమరాలుగా బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె అడుగుజాడల్లో భావికారాలు మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మ , కరోబార్ కిషన్ రావు, నిమ్మ లావణ్య, రంగు ఈశ్వర్ గౌడ్, నీల దేవరాజు, రంగోలి సత్య గౌడ్, నిఖిత, ఫిరంగి అశోక్, చంద్రారెడ్డి, అమరేందర్, భూసపురం కవిత, దేవునిపల్లి పూజిత, నిమ్మ దేవవ్వ, పిట్ల స్వామి, జెడ్ పి హెచ్ ఎస్ ప్రైమరీ ఉపాధ్యాయురాలు, ఐకెపి, అంగన్వాడి సిబ్బంది, గ్రామస్తులు, నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జమ్మికుంట వికేఎస్పీ వాసవి క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవం



హుజురాబాద్ జనవరి 03 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వికేఎస్పి జమ్మికుంట క్లబ్ కు 2026 సంవత్సరానికి అధ్యక్షులుగా గుండా రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి చందా సంతోష్, కోశాధికారి చిదురాల పూర్ణచందర్, ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిరిపురం రాజేష్, గవర్నర్ పుల్లూరి బాలమోహన్, ఎల్లంకి ప్రదీప్,లతోపాటు వైస్ గవర్నర్ తంగళ్ళపల్లి రాజభాస్కర్, రివిజన్ చైర్ పర్సన్ రామిడి శ్రీనివాస్, జోన్ చైర్ పర్సన్ అయితు రమేష్, వాసవి క్లబ్ అధికారులు కె వెంకటేశ్వర్లు, గంప సురేందర్, అయిత సుధాకర్, సుద్దాల శ్రీనివాస్, యాంసాని రమేష్ బాబు, బళ్ళు రమేష్, పుట్టూరి రమేష్, అయిత రమాదేవి, రావికంటి నీలకంఠం, గుండా కేదారి, అయిత స్వాతి, ల తోపాటు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. వికేఎస్పి క్లబ్ సేవలను అందరికీ అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు...

## సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణాన్ని తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,జనవరి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఆవరణలో పారిశుధ్య తనిఖీ నిమిత్తం సందర్శించారు. ఈ సందర్భంగా సందర్శకుల పార్కింగ్ స్థలం, ప్రధాన ద్వారం, ప్రధాన ఉద్యానవనం తదితర ప్రాంతాలను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత, చెత్త నిర్వహణ, పచ్చదనం సంరక్షణపై అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టరేట్ ఆవరణ శుభ్రమైన వాతావరణం ఉండేలా రోజువారీ పారిశుధ్య చర్యలు క్రమబద్ధంగా చేపట్టాలని, నిరంతర పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పరిసరాలను ఆదర్శంగా నిలపాలని జిల్లా పాలనాధికారి సూచించారు. ఈ సందర్భంగా అక్కడక్కడ ఖాళీగా ఉన్న స్థలాన్ని గమనించి, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని, వాటి సంరక్షణను ప్రతీ రోజూ పర్యవేక్షించాలని, ఎక్కడా కూడా అపరిశు భ్రంగా ఉండకూడదని, చెత్త చెదారం వెంట వెంటనే తొలగించాలని ప్రాంగణం కలియ తిరుగుతూ ఆయా శాఖలకు కేటాయించిన మొక్కల పెంపకం పై దిశా నిర్దేశం చేశారు.ఈ తనిఖీ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





-ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

కామారెడ్డి ,జనవరి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డికలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన సావిత్రి బాయి జన్మదినోత్సవం వేడుకులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన గావించి సావిత్రి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రి బాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. సావిత్రి బాయి పూలే మహిళా విద్యకు నాంది పలికిన మహోన్నత వ్యక్తి అని, కుల వివక్ష, లింగ వివక్షలను ఎదుర్కొని బాలికల విద్య కోసం అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. మహిళలు చదువుకుంటే సమాజం ముందుకు సాగుతుందన్న దృఢ నమ్మకంతో ఆమె చేపట్టిన ఉద్యమం నేటి తరం మహిళలకు ఆదర్శమని తెలిపారు. సావిత్రి బాయి పూలే విద్యా రంగంలో చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె బాటలో నడుస్తూ మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మహిళా ఉపాధ్యాయుల కృషి వల్లే విద్యా రంగం నిరంతరం అభివృద్ధి చెందుతోందని అన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సవశీ రాజు, జిల్లా అధికారులు, మహిళా ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేసి ఉత్తమ అవార్డులు సాధించాలి

-సర్పంచ్ లకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ పిలుపు

కామారెడ్డి ,జనవరి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

గ్రామాలను అభివృద్ధి చేసి ఉత్తమ అవార్డు లు సాధించి సర్పంచ్ లు ప్రజల మన్ననలను పొందాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పిలుపునిచ్చారు. దళిత బహుజన ఫ్రంట్ ( డిబిఎఫ్) ఆధ్వర్యంలో దొమకొండ లోని బెతెల్ అనాథ ఆశ్రమంలో చదువుల తల్లి సావిత్రి బాయి పూలే 195 వ జయంతోత్సవం సందర్భంగా శనివారంనాడు దొమకొండ,బీబీపేట్ సర్పంచ్ లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే,అంబెద్కర్ చిత్ర పటాలకు కమిషన్ చైర్మన్ పూల మాలలు వేశారు.అనంతరం సర్పంచ్ లను, జర్నలిస్టులను , అధికారులను చైర్మన్ సన్మానించారు. ఈ సందర్ంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం నిధుల ద్వారా అంగన్ వాడి భవనాలు,పాఠశాలలకు ప్రహరి గొడలు,స్మశాన వాటికలు పల్లెపకృతి వనాల కొసం తీర్మానం చేసి యంపిడిఒ ద్వారా ప్రభుత్వానికి పంపి నిధులు మంజూరు చేసుకొవాలన్నారు. భారత దేశ మొట్టమొదటి మహిళ టిచర్ సావిత్రి బాయి పూలే బాటలో ప్రయాణించి గ్రామాలలో డ్రాపౌట్ లు లేకుండా పిల్లలందరు బడిలో వుండె విధంగా చూడలన్నారు. సర్పంచ్ లకు బాధ్యతలు ఎక్కువ అన్ని ప్రజాప్రతినిధులలో సర్పంచ్ లకే చెక్ పవర్ వుందని అధికారాలను ఉపయోగించుకొని బాధ్యతలను నేరవర్చలన్నారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ గ్రామాలలో అసమానతలు లేకుండా సమానత్వ గ్రామాలుగా మార్చాలన్నారు. స్థానిక పత్రిక విలేకరులకు సన్మానం ఛేశారు . ఈ



కార్యక్రమం లో యంపిడిఓ ప్రవీణ్, తహసీల్దారు సుధాకర్, bishop dr దాస్ఎల్లం, జాతీయ మదర్ తెరిస అవార్డు గ్రహిథ విక్టోరియ సుగున, సర్పంచ్ ల సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రావు,, అనాధ ఆశ్రమ నిర్వాహకుల సందీప్ సంపత్, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు కె.వై.గంగాధర్ ,, డిబిఎఫ్ నాయకులు తలారి ప్రభాకర్, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు కోసం రోడ్డు ఎక్కిన నివాసితులు







-మూడు వేల మందితో నిరసన ర్యాలీ..

-కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి. జోక్యంతో యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరించే హామీ..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 03, (తెలంగాణ పత్రిక)

చందానగర్ పరిధిలోని పీజేఆర్ కాలనీ, అపర్ణ హిల్స్ పార్క్, అపర్ణ సిలికాన్, అపర్ణ గార్డెనియల్ వంటి ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీలకు చెందిన నివాసితులు పెద్ద సంఖ్యలో ఈ నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. తమ ఇళ్లకు వెళ్లే ప్రధాన రహదారులు పూర్తిగా అస్తవ్యస్తంగా మారాయని, గుంతలమయమైన రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారీ పనులు, ఉద్యోగాలు, విద్యార్థుల రాకపోకలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని నివాసితులు తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు రోడ్డు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని, వర్షాకాలంలో అయితే రోడ్లు చెరువులను తలపిస్తున్నాయని వారు వివరించారు. అంబులెన్సులు, స్కూల్ వాహనాలు కూడా సకాలంలో చేరలేని దుస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఈ సమస్యపై గతంలో అనేకసార్లు జిహెచ్ఎంసి అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు వినతులు సమర్పించినప్పటికీ, పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదని నిరసనకారులు ఆరోపించారు. కోట్ల రూపాయలు వెచ్చించి ఇళ్లు కొనుగోలు చేసిన తమకు కనీసం నడవడానికి సరైన రహదారి కూడా లేకపోవడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. వేలాదిగా తరలివచ్చిన ప్రజలు ప్లకార్డులు పట్టుకుని, "రోడ్డు కావాలిడ హామీలు కాదు", "అభివృద్ధి ఎక్కడ?" వంటి నినాదాలతో తమ నిరసనను గళమెత్తారు. కొంతసేపు చందానగర్ పరిసర ప్రాంతాలు నినాదాలతో మార్మోగాయి. ఈ నిరసన ర్యాలీ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి హుటాహుటిన చందానగర్‌లోని మియాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్48 కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఉప కమిషనర్ శశిరేఖ గారిని కలిసి, నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షుణ్ణంగా వివరించారు. రోడ్ల మరమ్మతులు, శాశ్వత రహదారి నిర్మాణ పనులు వెంటనే యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, ప్రజల సహనానికి హద్దులు దాటుతున్నాయని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కాట్ల చంద్రశేఖర్ రెడ్డి. అధికారులకు సూచించారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమాన్నికి దారి తీసినవారు అవుతారని వారు హెచ్చరించారు..

## పాపన్నపేటలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

-మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర చాకలి పాపయ్య

పాపన్నపేట, ప్రతినిధి జనవరి 03:(తెలంగాణ పత్రిక):

మండల కేంద్రమైన పాపన్నపేటలో సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద శనివారం రోజు సామాజిక విప్లవ ఉద్యమ నేత సావిత్రిబాయి పూలే 194 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర చాకలి పాపయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దాదాపు 200 సంవత్సరాల క్రితం దేశంలోని సనాతన భావాలపై,మూఢ నమ్మకాల పై తిరుగు బాటు చేస్తూ అక్షరాన్ని ఆయుధంగా మలిచిన దేశ ప్రథమ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. నేటి తరానికి ఈమె సేవలు స్ఫూర్తి దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పర్వయ్య,అరుణ్ కుమార్,అర్.మనోజ్




కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# "పంచాయతీల అభివృద్ధితోనే గ్రామస్వరాజ్యం సాధ్యమవుతుంది!

**-ఎంపీడీఓ సంతోష్ కుమార్**





సదాశివనగర్, జనవరి3(తెలంగాణ పత్రిక): పంచాయతీల అభివృద్ధితోనే గ్రామస్వరాజ్యం సాధ్యమవుతుందని సదాశివనగర్ ఎంపీడీఓ సంతోష్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని వజ్జపల్లి తాండ సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీఓ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పాపిరెడ్డి సమావేశ ఏజెండాను సభ్యులకు చదివి వినిపించారు. అనంతరం మాట్లాడుతూ...ప్రతి సభ్యుడు పంచాయతీ అభివృద్ధిపై దృష్టి సారించలన్నారు. గ్రామాల అభివృద్ధితోనే ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. గ్రామాభివృద్ధిపై కీలకమైన నిర్ణయాలు తీసుకునేందుకు ప్రతి మూడు నెలలకోసారి గ్రామసభ నిర్వహించాలన్నారు. గ్రామాల్లో ఏ పనులు నిర్వహించాలన్నా గ్రామ పంచాయతీల్లో తీర్మానాలు చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు అశోక్, లక్ష్మణ్, లలిత, లక్ష్మి, పన్ని, నాజీ, దేవిసింగ్, నాయకులు గంగారాం నాయక్ , సురేందర్, దూమ, దశరథ్, మురళి, సరించంద్, భాస్కర్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలు నేటికీ మార్గదర్శకం

**-అశ్వారావుపేటలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు**
**-మహిళా విద్యే సమాజ ప్రగతికి పునాది**
**తుమ్మ రాంబాబు**



అశ్వరావుపేట ఆర్ సి, డిసెంబర్ 3, తెలంగాణ పత్రిక. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం మహిళా విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేసిన భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీ విముక్తి ప్రదాత క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా అశ్వారావుపేట మండల కేంద్రంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మ రాంబాబు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తుమ్మ రాంబాబు మాట్లాడుతూ, స్త్రీకి అక్షరం అందని రోజుల్లో సమాజంలోని అవమానాలు, అడ్డంకులు, రాళ్ల దెబ్బలను కూడా లెక్కచేయకుండా మహిళా విద్య కోసం పోరాడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఆమె ప్రారంభించిన విద్యా విప్లవం నేటి సమాజానికి బలమైన పునాది అయిందని కొనియాడారు. "విద్య లేకపోతే మనిషికి విచక్షణ ఉండదుడ విచక్షణ లేకపోతే ప్రగతి ఉండదు" అనే ఆమె మాటలు నేటికీ ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే వేసిన బాటలోనే నేడు కోట్లాది మంది మహిళలు చదువుకుని వివిధ రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని తెలిపారు. ప్రతి చదువుకున్న మహిళా ఆమెకు రుణపడి ఉంటుందని, ఆమె ఆశయాలను ప్రతి ఇంటికీ, ప్రతి హృదయానికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిదేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ నాయకులు చిన్నంశెట్టి సత్యనారాయణ, ఎస్కే ఫకీర్, శ్రీనాథ్, లింగిశెట్టి వెంకటేశ్వరరావు, కైలా శ్రీరాములు, రహమాత్, వేల్పుల సత్యనారాయణ, బోసి పాండురంగ, రామకృష్ణ, ఆలా నాగేశ్వరరావు, చెన్నారావు, మేడవరపు శ్రీనివాసరావు, నరదల మణికంఠ, బీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తూ మహిళా విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ప్రశాంతంగా, ఘనంగా ముగిసింది.

# జారె కాలనీలో జూపల్లి రమేష్ బాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా



అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 3, తెలంగాణ పత్రిక. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని జారె కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు జూపల్లి రమేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు జూపల్లి ప్రమోద్ ముఖ్య అతిథిగా హాజరై జూపల్లి రమేష్ బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా జూపల్లి రమేష్ బాబు సేవలు ప్రశంసనీయమని అన్నారు. పార్టీ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి యువతకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. వేడుకల్లో ముబారక్ బాబా, నంద్రు రమేష్, ఫణీ, కర్నాటి శ్రీను, నార్లపాట అశోక్ తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జారె కాలనీవాసులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నాయకులు మాట్లాడుతూ, జూపల్లి రమేష్ బాబు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో చురుకుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలయ్యేలా ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. కేక్ కటింగ్ అనంతరం నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమిష్టిగా పనిచేయాలని సంకల్పం చేశారు. జారె కాలనీలో ఐక్యత, సోదరభావాన్ని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, తమ సమస్యలపై స్పందిస్తూ అవసరమైన సందర్భాల్లో అండగా నిలుస్తున్న జూపల్లి రమేష్ బాబుకు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## పాడి పశువుల ఆరోగ్యమే అన్నదాత ఇంట సిరుల పంట

**-జిల్లా గణనాభివృద్ధి సంస్థ సీఈవో ప్రసాద్ రెడ్డి..**



వీణవంక ప్రతినిధి, జనవరి 3 ( తెలంగాణ పత్రిక ). వీణవంక మండలం మల్లన్న పల్లె గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భ కోశ వ్యాధి నివారణకు పశు వైద్య శిబిరాన్ని, పశుసంవర్ధక శాఖ శనివారం సంయుక్తంగా నిర్వహించింది. ఈ శిబిరంలో పశు వులలో ఎదురయ్యే గర్భకోశ వ్యాధులకు, దూడలకు నట్టల వ్యాధి నివారణకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్ రెడ్డిలు పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పశు వైద్య శిబిరంలో గ్రామంలోని 78పశువులకు గర్భ కోసం నివారణ చికిత్స ,32 లేక దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ చేసి, 21 పశువులకు సాధారణ చికిత్స చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారి ప్రసాద్ రెడ్డి, పశువైద్యాధికారులు శ్రీకాంత్, అభిలాష్ రెడ్డి,మండల సూపర్వైజర్ రాం రెడ్డి, ఎల్బాక వి ఎల్ వో భాగ్య, కోర్కల్ జె వివో స్వప్న, గోపాలమిత్రులు రాజేందర్, బాపూరావు, సురేష్, శంకర్, అజయ్, పశు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం



ముధోల్:03జనవరి(తెలంగాణ పత్రిక): మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన సామాజిక కార్యకర్త సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దామని మహాత్మ జ్యోతిబాపూలే కమిటీ సభ్యులు,మండల నాయకులు అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో సావిత్రిబాయి పూలే 195 జయంతి వేడుకల ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు మాట్లాడారు.మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించి, అణచివేయబడిన వర్గాలకు న్యాయం అందించేందుకు తమ జీవితాన్ని ఆర్పించారని మహనీయురాలని కొనియాడారు.మహిళల సాధికారతకు పెద్దపీట వేయటంతో పాటు, ఆడబిడ్డలకు అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించే నైపుణ్యాల వృద్ధికి వినూత్న కార్యక్రమాలు చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో పీఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్ ,జ్యోతిబాపులే కమిటీ ప్రధాన కార్యదర్శి తాటివార్ రమేష్, కోశాధికారిగా మంత్రి సాయన్న,కమిటీ సభ్యులు విశ్వంబర్,మాజీ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్,బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి, వార్డ్ సభ్యులు అజిజ్, జానిక్,నాయకులు ఎ జాజోద్దీన్ సుభాష్, సాయి,కిషన్ పటేల్, లవన్, జీవన్, మోహన్ యాదవ్, నరేష్, నగేష్ తో పాటు తదితరులున్నారు.

## 'బ్యాంకు రుణాలపై అవగాహన ఉండాలి'

**-మేనేజర్ సురేందర్ రెడ్డి**



సదాశివనగర్, జనవరి3(తెలంగాణ పత్రిక): సదాశివనగర్ మండల కేంద్రంలో వజ్జపల్లి గ్రామ ఉత్నూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టీజీబీ) సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంక్ మేనేజర్ సురేందర్ రెడ్డి కోరారు.ఉత్నూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ తమ డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు అత్యధికంగా 7.6 శాతం వడ్డీ లభిస్తుందని తెలిపారు.తమ కుటుంబాల్లో పెద్దలు ఆర్థిక మోసాలకు గురి కాకుండా విద్యార్థులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.స్మార్ట్‌ఫోన్ ఉపయోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సైబర్ భద్రత,డిజిటల్ సేవలపై ప్రతీ విద్యార్థి అవగాహన కలిగి ఉండాలన్నారు.అలాగే హౌసింగ్,ఓవర్సీస్,మార్ట్గేజ్,ఫ్యాక్ట్రీ తదితర లోన్స్ ఇస్తున్నట్లు తెలిపారు.పీఎంఈజీపీ కింద సబ్సిడీ రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు.టీజీబీ,ఆర్బీఐ,నాబార్డ్,గాల్,అలాగే పీఎంజేజేబీవై,పీఎంఎస్బీవై వంటి బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ రాదాబాయిశ్యామరావు,ఉప సర్పంచ్ నర్సింలు,బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ శ్రవణ్,సిబ్బంది పాల్గొన్నారు.

## " విహారయాత్రకు వెళ్లిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు"



సదాశివనగర్, జనవరి3(తెలంగాణ పత్రిక): సదాశివనగర్ మండలం తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా వరంగల్ బయలుదేరారు.ఈ విజ్ఞాన విహారయాత్రలో వేయి స్తంభాల గుడి భద్రకాళి ఆలయం,వరంగల్ కోట,జూపార్క్,రీజనల్ సైన్స్ సెంటర్ వంటివి సందర్శించడం జరిగింది.ఈ యాత్ర వల్ల విద్యార్థుల్లో విజ్ఞానం చారిత్రక అంశాల్లో పరిజ్ఞానం భగవంతుని పట్ల విశ్వాసం పెంపొందించుకోవడానికి అవకాశం ఉంటుంది.ఈయాత్రకు ఆరు నుంచి 8వ తరగతి సంబంధించిన విద్యార్థులు తీసుకెళ్లడం తీసుకెళ్లారు.విద్యార్థులకు భద్రతాపరమైన అంశాలను చూసుకోవడానికి 12 మంది టీచర్ల బృందం కూడా విద్యార్థులతో కలిసి యాత్రకు బయలుదేరడం జరిగింది.

## అస్తవ్యస్తంగా మున్సిపాలిటీ అధికారి పాలన

**-మురికి వాసనతో డ్రైనేజీలు.......**
**-ఎరుకుపోయిన పూటికే.....**
**-అపరిశుభ్రతతో కాలనీ.......**
**-ఎక్కడ పడితే అక్కడే చెత్త ......**



నర్సంపేట జనవరి 03 తెలంగాణ పత్రిక నర్సంపేటలో ఎక్కడ చూసిన ఇదే పరిస్థితి అధ్వానంగా డ్రైనేజీలు చెత్తకుప్పలు , నర్సంపేట లోని సాయిబాబా ఆర్చ్ దగ్గర నుండి రాంనగర్ ఎస్సీ కాలనీ పోయే దారిలో గంజి అశోక్ ఇంటిదగ్గర డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారి ఎటు పోవాలో తోచని స్థితిలో డ్రైనేజీ పొంగి రోడ్డుపై ప్రవహిస్తూ తీవ్ర దుర్గంధం వెదజల్లుతుంది పాదాచారులకు ఆ దారి వెంట పోవడానికి ముక్కు మీద వేలు వేసుకుని వెళ్తున్నారు మధ్యలోని 50 మీటర్ల రోడ్డును వదిలేసి మిగతాది అటు ఇటు కొత్త రోడ్డు వేశారు మురుగు కాలువ నీరు ఎటు పోలేని స్థితిలో కాలువ నుండి రోడ్డుపై పారుతుంది మున్సిపాలిటీ సిబ్బంది పట్టించుకునే దాఖలాలే లేవని, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా దీనిపై శ్రద్ధ చూపకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సమస్యను బిజెపి పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ దృష్టికి తీసుకెళ్తే వారు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాలని దీనిపై మున్సిపాలిటీ అధికారులు దీనిపై వెంటనే మరమ్మతులు చేయించి కాలువలను శుభ్రపరచాలని, కాలనీలోని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.....

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన





ఇల్లంతకుంట జనవరి 3 తెలంగాణ పత్రిక

రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలతో పాటు జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ల వాహనదారులు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ రూట్‌లో వెళ్లడం వల్ల ప్రాణాపాయం ఉందని హెచ్చరించారు. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ప్రమాదాలకు దారి తీస్తోందని, అధిక వేగం ప్రాణాల మీదికి తెస్తుందని పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, 18 సంవత్సరాలు నిండిన తరువాత డ్రైవింగ్ లైసెన్స్ పొందిన అనంతరమే వాహనాలు ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ పాఠశాల నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో మానవహారం ఏర్పాటు చేసి రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ సంగీతం శ్రీనాథ్, సర్పంచ్ మామిడి రాజు, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, ప్రధానోపాధ్యాయిని ప్రేమలత, మోటార్ వాహనాల తనిఖీ అధికారి వంశీధర్, సహాయ తనిఖీ అధికారులు రజిని, పృథ్వీరాజ్ వర్మతో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఈవో భూమయ్యను సన్మానించిన నాయకులు



ముథోల్:జనవరి 03(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముథోల్ లోని పీఏసీఎస్ కార్యాలయంలో నూతనంగా బి. భూమయ్యను బాధ్యతలను చేపట్టారు. దీంతో శనివారం మండల నాయకులు ఘనంగా శాలువాతో బి.భూమయ్యను సన్మానించారు. ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సిడీ పనిముట్లు, తదితర పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. సంఘరైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని, ఎరువులు, విత్తనాలు సరిపడా ఉంచాలని కొరత లేకుండా చూడాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ సుదర్శన్, నాయకులు రోళ్ళ రమేష్, ఎ జాజుద్దీన్,తాటివార్ రమేష్, గడ్డం సుభాష్,కోరి పోతన్న, శ్రీనివాస్ , గంగారెడ్డి, రాజేందర్,జీవన్,సాయి, నరేష్, విశ్వంబర్,మోహన్ యాదవ్,లవన్ తోపాటు తదితరులున్నారు

## సావిత్రిబాయ్ పూలే స్ఫూర్తితో మహిళలు ముందుకు సాగాలి




తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 3:

సంఘ సంస్కర్త, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయ్ పూలే 192వ జయంతిని పురస్కరించుకుని మక్దుమ్ నగర్ సిపిఐ కార్యాలయంలో భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి మాట్లాడుతూ, నాడు స్త్రీ విద్యను నిరాకరించిన బ్రాహ్మణ మనువాద శక్తులను ఎదుర్కొని, ప్రాణాలను లెక్కచేయకుండా మహిళలకు విద్యను అందించిన మహానీయురాలు సావిత్రిబాయ్ పూలే అని కొనియాడారు. ఆమె చూపిన మార్గాన్ని అనుసరించి నేటి మహిళలు విద్య, హక్కులు, సమానత్వం కోసం ధైర్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి, నాయకురాలు రజిత పటేల్‌తో పాటు లలిత, మహేశ్వరి, చంద్రకళ, బేబీ, నిర్మల, సుజాత, లక్ష్మి, ఉమా, అక్షర, స్రవంతి, అక్షయ తదితరులు పాల్గొన్నారు.

## నేటి తరానికి సావిత్రిబాయి పూలే ఆదర్శం



సంగారెడ్డి జనవరి 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......

సంగారెడ్డి లోని తార డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ ప్రవీణ్ మాట్లాడుతూ, ఆమె 18వ శతాబ్దంలో మహిళలకు హక్కులు లేని కాలంలో వారి కోసం పాఠశాలలు ప్రారంభించిన సావిత్రిబాయి పూలే నేటి తరానికి ఆదర్శమని కొనియాడారు. ఆమె ఉపాధ్యాయురాలుగా చేసిన ఘనత మొదటి మహిళా ఉపాధ్యాయురాలు కాబట్టి వచ్చిన నేటి తరానికి చదువు నేర్పించినటువంటి సావిత్రిబాయికి మనందరం అభినందనలు తెలపాలని ఆయన తెలిపారు. ప్రతి పౌరుడు ప్రతి మహిళ చదువుకుని విధానం నేర్పినటువంటి సావిత్రిబాయి ఆమెలో ఉన్న పట్టుదల ప్రభుత్వం అందరిలో ఉంటే భారతానికి సావిత్రిబాయి ఆదర్శం ఉంటుందని తెలిపారు.

# చిన్నమడూరు శివాలయంలో విగ్రహాల ధ్వంసం











-ధ్వంసం చేసిన వ్యక్తిని పట్టుకున్న గ్రామస్తులు

-పోలీసులకు అప్పగింత

దేవరుప్పుల, జనవరి 3 (తెలంగాణ పత్రిక):

మండలంలోని చిన్నమడూరు గ్రామంలోని శివాలయంలో శుక్రవారం రాత్రి ఓ వ్యక్తి చొరబడి విగ్రహాలను ధ్వంసం చేశాడు. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కొల్లిపాక లక్ష్మీనారాయణ అనే యువకుడు అర్ధరాత్రి దాటాక రెండు గంటల ప్రాంతంలో చొరబడి విగ్రహాల ధ్వంసానికి పాల్పడ్డాడు. హిందూ దేవతలను దూషిస్తూ శివాలయంలోని సుబ్రహ్మణ్యస్వామి విగ్రహం, శ్రీకృష్ణుని విగ్రహం, నందీశ్వర విగ్రహం, కుజుడి విగ్రహం, గణపతి విగ్రహం, పార్వతీదేవి విగ్రహం, నాగ ప్రతిమలు, అష్టోత్తర శత లింగంతో పాటు మైక్ సిస్టం, కరెంటు మోటర్ తదితర వాటిని ధ్వంసం చేసినట్టు గ్రామస్తులు వివరించారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం గ్రామ ప్రజలు, బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ నాయకుల సమక్షంలో లక్ష్మీనారాయణ అనే వ్యక్తిని పట్టుకొని విచారణ జరిపారు. ఆలయంలోని విగ్రహాలను తానే ధ్వంసం చేసినట్టు లక్ష్మీనారాయణ అంగీకరించినట్టు గ్రామస్తులు తెలిపారు. వెంటనే గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించగా దేవరుప్పుల ఎస్ఐ ఊర సృజన్ కుమార్ ఘటన స్థలానికి చేరుకున్నారు. ఆలయంలో ధ్వంసం అయిన విగ్రహాలను ఆయన పరిశీలించారు. వెంటనే గ్రామస్తుల ఫిర్యాదు మేరకు దుండగుడు లక్ష్మీనారాయణ ను అప్పగించారు. లక్ష్మీనారాయణ అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ జరుపుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ దీని వెనుక ఉన్నటువంటి నిందితులను, హిందూ విద్రోహశక్తులను వదిలి పెట్టకుండా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలయాల్లో ఉన్న విగ్రహాలను ధ్వంసం చేయడం పిరికిపంద చర్య అని వారు అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో వారు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దుబ్బ రాజశేఖర్ గౌడ్, పెద్దగొని రాజు, మడికొండ మహేష్, మడికొండ కరుణాకర్, చిన్నమాడుర్ గ్రామ ప్రజలు, గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్, ముషీగుంపల వెంకటేష్, ఆలయం పూజారి హరికీర్తి నాని శర్మ, మురళి కృష్ణ, శేషగిరిరావు , మాశెట్టి లక్ష్మీనారాయణ, మందటి గణేష్, జొన్నల సంతు, వంగ దశరథ, కెమెడీ చంద్రశేఖర్, కంకటి రాహుల్, తుమ్మల నవీన్, పెండెల వెంకటేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ల పదవీకాలం ముగుస్తున్న వేళ స్టడీ టూర్ ఎవర్ని ఉద్ధరించడానికి

-స్టడీ టూర్ పేరుతో  పేరుతో విహారయాత్ర..

-ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారంటూ

బీఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 03, ( తెలంగాణ పత్రిక )

జిహెచ్ఎంసి కార్పొరేటర్లకు నిర్వహిస్తున్న స్టడీ టూర్ వాస్తవానికి అధ్యయన పర్యటన కాదని, కోట్లాది రూపాయల ప్రజల సొమ్మును దుబారా చేస్తూ చేపడుతున్న విహార యాత్ర మాత్రమేనని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. నగరంలో అనేక ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో, ప్రజా ప్రతినిధుల పేరుతో ఇలాంటి ఖర్చులు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి. మాట్లాడుతూ, రోడ్లు, డ్రైనేజీలు లేవని ప్రజలు ప్రశ్నిస్తుంటే, ప్రజల పన్ను డబ్బుతో కార్పొరేటర్లు విహార యాత్రలకు వెళ్లడం ఎంతవరకు సమంజసం? ఇది స్టడీ టూర్ కాదు ప్రజల సొమ్ము దుబారా చేసే యాత్ర అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జిహెచ్ఎంసి కార్పొరేటర్ల పదవి కాలం 2026 ఫిబ్రవరి 10తో ముగుస్తుందని, అంటే కేవలం 35 రోజుల వ్యవధి మాత్రమే మిగిలి ఉండగా ఇప్పుడు స్టడీ టూర్ నిర్వహించడం వెనుక ఉద్దేశం ఏమిటని తను ప్రశ్నించారు. స్టడీ టూర్‌కు వెళ్లి తిరిగివచ్చేలోపే కార్పొరేటర్ల పదవి కాలం ముగుస్తుందని, అప్పుడు వారు అధ్యయనం చేసి వచ్చిన అంశాలను ప్రజా సమస్యల పరిష్కారానికి ఎలా ఉపయోగిస్తారని నిలదీశారు. ఇది కేవలం పదవి కాలం ముగుస్తున్న వేళ స్టడీ టూర్ పేరుతో విహార యాత్రకు వెళ్లి రావాలనే ఆలోచనతోనే చేపడుతున్న కార్యక్రమమని ప్రజలు గమనిస్తున్నారని బొబ్బ నవత రెడ్డి. తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇలాంటి దుబారా ఖర్చులకు ఎప్పుడూ అనుమతి ఇవ్వలేదని, ప్రజల డబ్బు ప్రజలకే ఉపయోగపడేలా ఖర్చు చేయాలనే విధానం తమదని బొబ్బ నవత రెడ్డి. స్పష్టం చేశారు. ప్రస్తుతం నగరంలోని పలు ప్రాంతాల్లో మౌలిక వసతుల లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని, అలాంటి సమయంలో కార్పొరేటర్లు టూర్లకు సిద్ధమవడం ప్రజా విశ్వాసాన్ని దెబ్బతీస్తోందని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేయాల్సిన బాధ్యతను విస్మరించి, స్టడీ టూర్ పేరుతో విహార యాత్రలు చేయడాన్ని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించారు..

# సభకురారు స్పందించరు

**-పోరాడాల్సిన అసెంబ్లీ సభ వాకౌట్ చేయడం పై మండిపడ్డ టీడీపీ నేత వాసిరెడ్డి భాస్కరరావు**

తెలంగాణ పత్రిక జనవరి 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం నగరం:తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో టిఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి భాస్కర రావు, విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల తరఫున అసెంబ్లీ లో మాట్లాడమని ప్రజలు మిమ్మల్ని గెలిపిస్తే 4 కోట్ల ప్రజల ఆశలపై నీళ్ళు చల్లి అసెంబ్లీ వాకౌట్ చేయడంపై బిఆర్ఎస్ పార్టీ నాయకుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా నేను లేస్తే ఒకలెక్క అంటూ ఫామ్ హౌజ్ లో విలేకరుల సమావేశం పెట్టడం ఏంటి దేనికి భయపడుతున్నారని అంటూ మైకు పడితే చాలు చంద్రబాబు జపం చేస్తూ మళ్లీ తెలంగాణలో తెలంగాణ సెంటిమెంట్ రాజేసీ మాయ మాటలతో తెలంగాణ ప్రజలను మళ్లీ రెచ్చగొడుతూ తమ పార్టీని బ్రతికించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు, కృష్ణా నది జలాల పంపిణీ మరియు నీటి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ నీళ్లు చంద్రబాబుకు దోచిపెడుతుండనీ చంద్రబాబు శిష్యుడని చంద్రబాబు పాలన నడుస్తుందని తెలుగుదేశంపార్టీపై అక్కస్సుతో ప్రజలను పక్కదోవ పట్టిచ్చే విధంగా ఫామ్ హౌస్ లో చెప్పడం కాదు అసెంబ్లీకి వచ్చి సభలో 4 కోట్ల తెలంగాణ ప్రజలకు వివరణ ఇవ్వాల్సిన అవకాశం వచ్చినప్పుడు సమాధానం చెప్పాల్సింది పోయి అసెంబ్లీకి రాకుండా మీ నాయకులు కేటీఆర్,హరీష్ రావు లు, సభను వాకౌట్ చేసి ఎందుకు పారిపోయారని అని ప్రశ్నించారు, మీరు కాదా జగన్ తో దోస్తీ కట్టి ఆంధ్రాని బాగు చేస్తా అంటూ తిరిగింది, రోజా ఇంట్లో తిన్న చేపల పులుసు తెలంగాణ ప్రజలకు వాసన వస్తూనే ఉంది అని ఎద్దేవా చేశారు, తమ కుటుంబం మొత్తం దోపిడీ చేయనప్పుడు అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పే బాధ్యత మీకు లేదా అని గుర్తు చేశారు, కెసిఆర్ నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి వెళ్లి ప్రసంగించాలని అన్నారు, మీ కూతురు కవిత సభకు వచ్చి సమాధానం చెప్పాలని రాకుంటే మీ పార్టీని దేవుడు కూడా కాపాడలేడని అన్నారుగా నిజంగానే తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు మీ తప్పులను ఒక్కొక్కటిగా మీ కూతురే బహిర్గతం చేస్తుంది ఇక తెలంగాణలో మీ పార్టీ మనుగడ ఉండదని అన్నారు, చంద్రబాబు పై తెలుగుదేశంపార్టీ పై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని బూటకపు ఆరోపణలు మానుకొని ప్రతిపక్ష హోదా నిలుపుకొని సభలో మాట్లాడి ప్రభుత్వంతో పనిచేయించుకోవాలని అన్నారు, లేకుంటే తెలంగాణలో మీ పార్టీ లేకుండా పోయేది ఖాయమని అన్నారు.




# నడిగూడెంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**-సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం**
**-స్త్రీల అభ్యున్నతి కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే : సర్పంచ్ దున్న శ్రీనివాస్.**

నడిగూడెం మండలం జనవరి 03 (తెలంగాణ పత్రిక)

ప్రత్యేక పాఠశాలలు స్థాపించి బాలికల విద్య బాలికల సాధికారత కోసం పనిచేసిన మహా గొప్ప మహిళా నేత సావిత్రిబాయి పూలే అని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూణేలో 1848 లోనే బాలికల విద్య కొరకు పాఠశాల స్థాపించి, అనతి కాలంలోనే 50 పాఠశాలలను విస్తరింప చేసి బాలికలకు విద్యను అందించి, వారిని ప్రోత్సహించారని తెలిపారు. కులమత భేదాలకు అతీతంగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీల అభివృద్ధి జరుగుతుందని స్త్రీల అభ్యున్నతి కోసం పోరాడిన తొలి తరం మహిళా నాయకురాలని ఆమే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్నా మనిషా, నాగవరపు సరస్వతి రాము, గుండు మహీంద్ర ప్రసాద్, కాసాని గోపినాథ్,షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు శ్రీనివాస్,వేపూరి సుదీర్,బాణాల కవిత నాగరాజ్,చిల్లంచర్ల సత్యనారాయణ,గుండు చిన్న శ్రీను,గుండు విజయరామారావు,కత్తి విజయ్,కాసాని శివ కృష్ణ, దున్నా రాజు, పాతకోట్ల రాము,మౌలాన, బీరవల్లి తరుణ్ రెడ్డి,మామిడి రామ కృష్ణ,బెల్లంకొండ సాయి, నారాయణరెడ్డి,టీడీపీ నాయకులు పల్లపు నాగేశ్వరరావు,దేవరంగుల వీరన్న వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన విభాగ్ స్థాయి ఖేల్ ఖూద్ పోటీలు





ముధోల్:03జనవరి(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శనివారం విభాగ్ స్థాయి ఖేల్ కూద్ పోటీలను నిర్వహించా రు. ఈ పోటీలను శ్రీ సరస్వతి విద్యాపీఠం విభాగ్ అధ్యక్షులు భజరంగ్ లాల్ అగర్వాల్, మండల విద్యాధికారి గోపీడి రమణారెడ్డి, ముఖ్య అతిథి యార్ల గడ్డ శ్రీనివాసరావులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ సరస్వతి శిశు మందిరాలు సంస్కృతితో కూడిన విద్య అందిస్తూ విద్యార్థుల దేహ దారుఢ్యం,మానసిక వికాసం కోసం ఖేల్ ఖుద్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విభాగ్ స్థాయి ఖేల్ కూడా లో నిర్మల్, అదిలాబాద్ జిల్లాలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలల నుండి సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలను ప్రారంభించి న అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు కబడ్డీ , ఖో ఖో, తదితర పోటీల్లో హోరా హోరీగా పాల్గొన్నారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు దీంతో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆదిలాబాద్ విభాగ్ కార్యదర్శి సరుకొండ దామోదర్, నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్,జిల్లా కార్యదర్శి గోపాల్ కిషన్,ముధోల్ పాఠశాల సమితి అధ్యక్షులు రవీంద్రనాథ్ పాండే, కొండా వార్ సంజీవ్, లోకేశ్వరంమాజీ యంపిపి నగరం నారాయణరెడ్డి, రో రమేష్, ప్రధానాచార్యులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మెగా రెడ్డి చేయూత

తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ మండల్ తేదీ 3 జనవరి 2026

మండల పరిధిలోని నాగరాల గ్రామ వాసి అయినటువంటి కోమారి కురుమయ్యభార్య కోమరీ చెన్నమ్మ శుక్రవారం మధ్య రాత్రి 1:30 గంటల సమయం వ్యవధిలో ఆరోగ్య సమస్యతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి వెళ్లగా వారి కుటుంబానికి మీగా మేఘారెడ్డి చేయూత కింద మృతురాలి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి వారు ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గుంటి మహదేవ్ గ్రామ సర్పంచ్, రాచాల నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కోమారి ఆంజనేయులు, సి కురుమయ్య ఉప సర్పంచ్, నరేష్ శెట్టి వార్డ్ మెంబర్, దొడ్డి బాలరాజు, అస్కని భాను, నరేందర్ గౌడ్, కోమారి పెద్ద మహేష్, సుధాకర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



నడిగూడెం మండలం. జనవరి 03 (తెలంగాణ పత్రిక)

సిరిపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థినీ విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన శెట్టి భాస్కర్, శ్రీనివాసు సోదరులు అందించిన క్రీడా దుస్తులను గ్రామ సర్పంచ్ వెంపటి రామారావు విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డర్రా ఉపేందర్, ప్రైమరీ స్కూలు హెచ్ ఎం. ప్రవీణ, మాజీ ఉపసర్పంచ్ శెట్టి సతీష్, వార్డు సభ్యులు,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా తగినంత సరఫరా చేయాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్.




నడిగూడెం మండలం జనవరి 03 (తెలంగాణ పత్రిక)

రైతులు ఇబ్బందులు పడకుండా తగినంత యూరియాను సరఫరా చేయాలని నడిగూడెం గ్రామ సర్పంచి దున్న శ్రీనివాస్ అధికారులను కోరారు. శనివారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయం నందు యూరియా పంపిణీ పట్ల రైతులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ యూరియా కొరకు వచ్చే రైతులకు నీడ కొరకు టెంట్,మంచినీటి సౌకర్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తుందని తెలిపారు. యూరియా కొరకు రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మండల వ్యవసాయ అధికారి మల్సూర్ మాట్లాడుతూ నడిగూడెం,వల్లాపురం,కాగిత రామచంద్రపురం,తెల్లబల్లి పిఏసియస్ కార్యాలయాల్లో 95 టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ కిరణ్ కుమార్ రెడ్డి,ఏఈఓ పిచ్చయ్య,వార్డు నాయకులు రాము,రియాజ్ గోపినాథ్,విజయరామారావు, నాగేశ్వరరావు,శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, తరుణ్ రెడ్డి, కోటయ్య, కార్యాలయ సిబ్బంది శ్రీను, ఉపేందర్, ప్రతాప్, సాయి ,రైతులు పాల్గొన్నారు..

# పాడి పశువుల ఆరోగ్యమే అన్నదాత ఇంట సిరుల పంట

**-జిల్లా గణనాభివృద్ధి సంస్థ సీఈవో ప్రసాద్ రెడ్డి..**



వీణవంక ప్రతినిధి, జనవరి 3 ( తెలంగాణ పత్రిక ).

వీణవంక మండలం మల్లన్న పల్లె గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భ కోశ వ్యాధి నివారణకు పశు వైద్య శిబిరాన్ని, పశుసంవర్ధక శాఖ శనివారం సంయుక్తంగా నిర్వహించింది. ఈ శిబిరంలో పశువులలో ఎదురయ్యే గర్భకోశ వ్యాధులకు, దూడలకు నట్టల వ్యాధి నివారణకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్ రెడ్డిలు పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పశు వైద్య శిబిరంలో గ్రామంలోని 78పశువులకు గర్భ కోసం నివారణ చికిత్స ,32 లేక దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ చేసి, 21 పశువులకు సాధారణ చికిత్స చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారి ప్రసాద్ రెడ్డి, పశువైద్యాధికారులు శ్రీకాంత్, అభిలాష్ రెడ్డి,మండల సూపర్వైజర్ రాం రెడ్డి, ఎల్బాక వి ఎల్ వో భాగ్య, కోర్కల్ జె వివో స్వప్న, గోపాలమిత్రులు రాజేందర్, బాపూరావు, సురేష్, శంకర్, అజయ్, పశు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న...

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ CM. పవన్ కళ్యాణ్..



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కొండగట్టు దేవస్థానానికి టిటిడి దేవస్థానం బోర్డు నుండి దేవాలయ అతిథి గృహాల నిర్మాణానికి 35.19 కోట్ల నిధులు మంజూరు చేయించి నేడు భూమి పూజ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారు, టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గార్లతో కలిసి పాల్గొన్న చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట చెరువుల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని హామీ

-టి జి ఐ డి సి చైర్మన్ మువ్వ విజయబాబును కలిసిన సర్పంచ్ పగడాల రమాదేవిరాంబాబు బృందం

తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 3



టీజీ ఐడిసి చైర్మన్ మువ్వ విజయబాబు ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి- రాంబాబు,ఉప సర్పంచ్ అంగోతు శ్రీనివాసరావు . కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిన్నశెట్టి యుగంధర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్ల చిన్న , సాయిల నర్సి,రొయ్యల కుమార్ ఈ సందర్భంగా మువ్వ విజయబాబు ను దమ్మపేట చెరువులు అభివృద్ధికి సహకరించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన మువ్వ త్వరలోనే చెరువుల అభివృద్ధి కి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

## గ్రామ సర్పంచ్ కు ఘనంగా సన్మానం



భిక్కనూరు,జనవరి 03 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామ సర్పంచ్ కోడూరి సాయి గౌడ్ ను గ్రామంలో హరిజనవాడలో గల ఎం,పీ,పీ,ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమ్ గిరి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు గ్రామ విద్యాభివృద్ధికి పాఠశాల సమన్వయం ఎంతో అవసరమని పేర్కొన్నారు, పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని, విద్యార్థిని,విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఈ క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రెండు రోజుల్లో మరింత తగ్గనున్న ఉష్ణోగ్రతలు

సంగారెడ్డి జనవరి 03(తెలంగాణ పత్రిక )ప్రతినిధి..,.

జిల్లా వ్యాప్తంగా తెలంగాణ చలి తీవ్రంగా గణనీయంగా పెరిగింది రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మరింత తగ్గి. సింగిల్ డిజిటల్ కు పడిపోతున్నాయి ఇప్పటికి తీవ్రమైన చలి వనిపోతున్న ప్రజలు మరింత ప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. రానున్న రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరో మూడు డిగ్రీల మేర తగ్గే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రావద్దని పేర్కొంది. ఇలాంటి అప్పుడు చిన్న పిల్లలు, వృద్దులు బయటికి రాకుండా ఇంట్లోనే ఉండి పనులు చేసుకోవాలని తెలపడం జరిగినది. చలికి తట్టుకునే స్తోమత లేకపోవడంతో వారు ఇంటిని వదిలి బయటికి రాకుండా ఉండాలని శాస్త్రవేత్తలు తెలిపారు. ఇలాంటి అప్పుడు ప్రతి గ్రామంలో ప్రతి జిల్లాలో అందరూ అప్రమత్తంగా ఉండాలని శాస్త్రవేత్తలు తెలిపారు.



# ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

-మొదటిపేజీ తరువాయి: ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మృతి చెందారు. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం సుక్మా జిల్లా రిజర్వ్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ క్రమంలో పామ్లూరు గ్రామం సమీపంలో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఘటనలో మొత్తం 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా.. మంగడు మినహా మిగతా వారి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. మరోవైపు.. బీజాపుర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. కాగా.. గత ఏడాది జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 285 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందారు ఛత్తీస్‌గఢ్‌లో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సల్స్ మృతి చెందినట్లు తెలుస్తోంది. సుక్మా జిల్లాలో తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ప్రాంతంలో భద్రతా దళాలు భారీ స్థాయిలో ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నాయి. నక్సలైట్ల సంచారం ఉన్నట్టు సమాచారం అందడటంతో జిల్లాకు చెందిన రిజర్వ్ గార్డ్ పోలీసుల బృందం ఈ తెల్లవారుజామున రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే నక్సల్స్, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయి.

# మావోయిస్ట్ అగ్రనేత బర్సే సుక్కా లొంగుబాటు

-మొదటిపేజీ తరువాయి: నిన్ననే లొంగిపోగా.. ఆ వివరాలను డీజీపీ శనివారం మీడియాకు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ గెరిల్లా ఆర్మీ చీఫ్‌గా దేవా పని చేస్తున్నారు. లొంగిపోయిన వారి నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలను, రూ. 20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. హెలికాప్టర్లను కూల్చేందుకు వాడే సామగ్రి కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ లొంగుబాటు పీఎల్‌జీఏకు భారీ దెబ్బగా భావిస్తున్నట్లు చెప్పారు. దేవా.. హిడ్మా సొంత గ్రామానికి చెందిన వాడు. ఎన్ఐఏ నుంచి దేవాపై రూ.75లక్షల రివార్డు ఉంది. ఆవులం సోమా, భేమే, సుశీల, వేముల రాజు, నందయ్యా, మంకు, అండా, తెలంగాణ స్టేట్ కమిటీ సభ్యురాలు అడ్లూరి ఈశ్వరి లొంగిపోయినవారిలో ఉన్నారు. 2 పెణ, యూఎస్‌ఏ తయారీ కోల్ట్ ఆయుధంతో వచ్చారు. ఇజ్రాయెల్ దేశంలో తయారు చేసిన టవర్ ఆయధం కూడా ఉంది. ఎనిమిది ఏకే 47 గన్స్ స్వాదీనం చేసుకున్నాం. ఈాఒఖీ 8, నాలుగు బ్యారేల్ గ్రానైడ్ లాంచర్స్ ఆయుధాలను సమర్పించారు. హెలికాప్టర్‌ను సైతం కూల్చే భారీ ఆయుధం సైతం తీసుకు వచ్చారు. పీఎల్‌జీఏ బెటాలియన్‌లో 400 మంది సభ్యులు ఉండగా.. ప్రస్తుతం 66 మంది మాత్రమే మిగిలారు. పీఎల్‌జీఏ పూర్తిగా క్షీణించింది. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా కిష్టంపేట్‌కు చెందిన రాజిరెడ్డి లొంగుబాటుతో ఇంకా రాష్ట్రానికి చెందిన ఒక్కరు మాత్రమే స్టేట్ కమిటీలో ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో మావోయిస్టులు ఆత్మ సమర్పణ చేసుకున్నారు. డివిజన్ సభ్యులకు రూ.5లక్షలు, ఏరియా సభ్యులకు రూ.4లక్షలు, మిగతా సభ్యులకు రూ.లక్ష రివార్డు ఉంది. రూ.1.80 కోట్ల రివార్డు లొంగిపోయిన మావోయిస్టులకు అందిస్తాం. తక్షణ సాయం కింద ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున ఇస్తాం. ఇప్పటి వరకు తెలంగాణలో 576 మంది మావోయిస్టులు లొంగిపోయారు. పీఎల్‌జీఏ సమాచారం ప్రకారం ప్రస్తుతం తెలంగాణ నుంచి 17 మంది సభ్యులు మిగిలి ఉన్నారు. మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలని కోరుతున్నాం అని డీజీపీ తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జుజ్జూరు వెంకటేశ్వర్లు జన్మదిన సంబరాలు

తెలంగాణ పత్రిక జనవరి 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

నంది అవార్డు గ్రహీత, ఆర్టీసీ కండక్టర్, ప్రసిద్ధ మెజీషియన్‌వెంట్రిలోక్విస్ట్‌ట్రాక్ సింగర్‌గా పేరుగాంచిన జుజ్జూరు వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుకలు ఖమ్మం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా విశ్వబ్రాహ్మణ మహిళా అధ్యక్షురాలు గన్నోజ్ గోవిందమ్మ, 59వ డివిజన్ విశ్వబ్రాహ్మణ/విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్షులు తాటికొండ వెంకటాచారి, ప్రచార కార్యదర్శి ఓదురి వెంకటాచారి, చిట్రో బ్రహ్మం, తాడోజు వెంకటాచారి, కోటా చారి, ఉపాధ్యక్షులు అనుమల సోమేశ్వరరావు, మహిళా కార్యవర్గ సభ్యురాలు వాణి, మెజీషియన్ కె.వి. చారి, ఫైర్ డాన్స్ కళాకారుడు ఈశ్వర్, చింతోజు నవీన్ తదితర పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా



కేక్ కట్ చేసి జుజ్జూరు వెంకటేశ్వర్లును శాలువలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఆర్టీసీ కండక్టర్‌గా విధులు నిర్వహిస్తూనే కళారంగంలో విశేష సేవలు అందిస్తున్న జుజ్జూరు వెంకటేశ్వర్లు, రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి "ఇంద్రజాల తేజం" అనే బిరుదును అందుకున్నారు. సత్తుపల్లిలో కళ్లకు గంతలు కట్టుకొని పురవీధుల్లో మోటార్ సైకిల్



నడిపి ప్రదర్శన నిర్వహించి, అందులో వచ్చిన మొత్తాన్ని కేర్ ఫౌండేషన్‌కు విరాళంగా అందజేయడం విశేషం. నిజాయితీ కండక్టర్‌గా, గుడ్ సర్వీస్ కండక్టర్‌గా ఆయన చేసిన సేవలకు గాను జిల్లా కలెక్టర్‌లు విలంబర్తి మరియు శశి భూషణ్ కుమార్ చేతుల మీదుగా పలు అవార్డులు కూడా అందుకున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు వినూత్న పోలీస్ కార్యక్రమం

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 3 తెలంగాణ పత్రిక

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించాలనే లక్ష్యంతో సంగారెడ్డి జిల్లా బీడీఎల్ భానూర్ పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయి, వాటిని నివారించేందుకు పాటించాల్సిన నియమాలు ఏమిటన్న అంశాలను స్పృశిస్తూ వీడియో రూపంలో రూపొందించి సోషల్ మీడియాలో పోస్టు చేసి ప్రజలను ఆలోచింపజేస్తున్నారు. బీడీఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పరిశ్రమలకు వెళ్లే వాహనాలతో నిత్యం రద్దీగా ఉండటంతో, కార్మికులుఉద్యోగుల భద్రతను దృష్టిలో ఉంచుకొని రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, డీఎస్పీ ప్రభాకర్ సూచనల మేరకు భానూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కృష్ణ వినూత్నంగా ఆలోచించి ప్రముఖ సినీ గాయకురాలు మధుప్రియతో పాట పాడించి రోడ్డు భద్రతపై




ప్రత్యేక వీడియోను రూపొందించారు. ఈ వీడియోను సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయి, వాహనదారులు చేస్తున్న చిన్న తప్పిదాలు ఎలా ప్రాణాంతకంగా మారుతున్నాయి, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన తర్వాత కుటుంబాలకు మిగిలే తీరని శోకం వంటి అంశాలను కళ్లకు కట్టినట్లుగా ఈ వీడియోలో చూపించారు. సీఐ విజయ్ కృష్ణ స్వంత ఖర్చులతో రూపొందించిన ఈ వీడియో పోలీస్ స్టేషన్ పరిధికే




కాకుండా సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రజల ప్రశంసలు పొందుతోంది. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం2026 సందర్భంగా సీఐ విజయ్ కృష్ణ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలను పోలీస్ ఉన్నతాధికారులతో పాటు పలువురు అభినందిస్తున్నారు. అలాగే నందిగామ గ్రామంలో రహదారి భద్రతా అవగాహన కార్యక్రమంలో భాగంగా, జెడ్పీహెచ్‌ఎస్ నందిగామ పాఠశాల విద్యార్థులతో సీఐ విజయ్ కృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించారు.

## రోడ్డు భద్రతా మహోత్సవాలు 2026 అవగాహన సదస్సులు

భిక్కనూరు,జనవరి 03 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

భిక్కనూరు పట్టణ కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజున రోడ్డు భద్రత అవగాహన సదస్సును నిర్వహించారు, ఈ క్రమంలో జిల్లా రవాణా అధికారి డి,టి,ఓ. జె, ఆదేశాల మేరకు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రవాణాశాఖ అధికారులు, సహాయక మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రఫీ,ఇర్షద్, శ్రావణ్ కుమార్ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి




మాట్లాడుతు రోడ్డు భద్రత ప్రాముఖ్యతను వివరించారు, ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని తెలియజేశారు, తల్లిదండ్రులు కూడా హెల్మెట్ లేకుండా వాహనాలు నడప రాదని, హెల్మెట్ ధరించే అలవాటు ఉండేలా చేయడం పిల్లల బాధ్యతని గుర్తు చేశారు, విద్యార్థులచే రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్ మాట్లాడుతు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు, ఈ క్రమంలో అధ్యాపకురాలు భవాని, అధ్యాపకులు తమ్మల రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 3 తెలంగాణ పత్రిక

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పటాన్‌చెరులో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1831 జనవరి 3న మహారాష్ట్రలో జన్మించిన సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి మహిళా విద్య, సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. భారతీయ సంఘ సంస్కర్తగా, ఉపాధ్యాయినిగా, రచయిత్రిగా ఆమె సమాజంలో విశేష పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆధునిక



విద్య ద్వారానే స్త్రీకి స్వేచ్ఛ, స్వావలంబన సాధ్యమని నమ్మి పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు. కులవ్యవస్థకు వ్యతిరేకంగా, మహిళల హక్కుల కోసం పోరాడుతూ నూతన సమాజ నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఏ. వెంకటేశం, డాక్టర్ కరుణాకుమారి సమన్వయంతో నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ యోగి బాబు, డాక్టర్ పూనంకుమారి, డాక్టర్ జి. మల్లిక, డాక్టర్ బేబీ రమణి, డాక్టర్ పి. సుజాత, డాక్టర్ ఎం. మంజుశ్రీ, ఆర్. శివ దీప్తి, షరీఫ్ మియా, డాక్టర్ జే. విమలతో పాటు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. సుమారు 200 మంది విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సామాజిక బాధ్యతతో ఉపాధ్యాయులు పనిచేయాలి టీఎస్ యుటిఎఫ్ నాయకుల పిలుపు

**-సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ**

తెలంగాణ పత్రిక వనపర్తి ప్రతినిధి జనవరి 03:

సామాజిక బాధ్యత తో ఉపాధ్యాయులు పనిచేయాలి.. సామాజిక బాధ్యతతో ఉపాధ్యాయులు పనిచేస్తూ, నాణ్యమైన విద్య కోసం కృషి చేయాలని పలువులు టి ఎస్ యుటిఎఫ్ నాయకులు అభిప్రాయపడ్డారు. శనివారం సాయంత్రం టీఎన్జీవో భవనంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి 195 జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా సైక్రియాటిస్ట్ డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ సామాజిక అభ్యున్నతి కోసం, మహిళా హక్కుల కోసం, బాలికల విద్యా వ్యాప్తి కోసం సావిత్రిబాయి పూలే పనిచేసిందని ఆమె ఆశయ సాధనలో




ముందుకు వెళ్లాలని కోరారు. ప్రతి ఒక్కరిలో మాసిక సమస్యలు పేరుకుపోయాయని అనేక రుగ్మతల కారణంగా మనిషి విచక్షణ కోల్పోతున్నారని అన్నారు. కాగా 30 మంది మహిళ ఉపాధ్యాయులను టీఎస్ యుటిఎఫ్ నాయకులు కండువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్



జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఎస్ రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు కే.జ్యోతి, బి.వెంకటేష్, కోశాధికారి తిమ్మప్ప జిల్లా కార్యదర్శులు పి.శ్రీనివాస్ గౌడ్, ఎండి హమీద్, అశ్విని, జి.మురళి, అయోధ్య రాముడు, సూరయ్య, ఎ.వెంకటేష్, బక్కన్న, రాజశ్రీ, శ్యామల, చెన్నమ్మ,అంజమ్మ, మచంద్రయ్య, డి.రాముడు, మద్దిలేటి, డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో శ్రీధర్ రెడ్డికి పీహెచ్.డీ.

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 3 తెలంగాణ పత్రిక

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి శ్రీధర్ రెడ్డి తుమ్మల డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'శక్తివంతమైన క్యాన్సర్ నిరోధక కారకాలుగా పనిచేసే ట్రయాజోల్స్, టెట్రాజోల్స్, పైరజోల్స్ తో సహా అజోల్ హైబ్రిడ్ ల కోసం ఒక కొత్త సంశ్లేషణ పద్ధతి'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివకుమార్ కొప్పుల శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ శ్రీధర్ రెడ్డి పరిశోధన నూతన అజోల్ ఆధారిత హైబ్రిడ్ అణువుల సంశ్లేషణ, సంభావ్య క్యాన్సర్ నిరోధక ఏజెంట్లుగా వాటి మూల్యాంకనంపై దృష్టి పెట్టినట్టు



వెల్లడించారు. బహుళ మానవ క్యాన్సర్ కణ తంతువులలో ప్రామాణిక రిఫరెన్స్ ఔషధాలతో పోలిస్తే అనేక సంశ్లేషణ సమ్మేళనాలు అత్యుత్తమ ఇన్ విట్రో యాంటీ క్యాన్సర్ కార్యాచరణను ప్రదర్శించినట్టు తెలిపారు. మాలిక్యులర్ డాకింగ్, ఇన్ సిలికో-ఔషధీజు అధ్యయనాలు వాటి బలమైన బైండింగ్ అనుబంధం, ఔషధ పోలిక, చికిత్సా సామర్థ్యాన్ని మరింత నిర్ధారించినట్టు వివరించారు. డాక్టర్ శ్రీధర్ రెడ్డి సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఈరోజు గోదావరి నది హారతి జిల్లా కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెంజనవరి 3 తెలంగాణ పత్రిక

భద్రాచలంలో ఈరోజు పూర్ణిమ, శనివారంనాడు సాయంత్రం 5:30 గంటల నుండి భద్రాచల క్షేత్రంలో గోదావరి నది హారతి కార్యక్రమం నిర్వహించబడుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, తెలిపారు. మన దేశంలో నదులు ప్రజల జీవనానికి ఆధారంగా నిలిచి, నాగరికత అభివృద్ధికి మూలాధారంగా పనిచేశాయి. తరతరాలుగా నదులు ప్రజల జీవన విధానం, సంస్కృతి పర్యావరణంతో ముడిపడి ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అటువంటి నదుల్లో దక్షిణ భారతదేశంలో ప్రవహించే ప్రధాన నది గోదావరి. చరిత్రాత్మకంగా సాంస్కృతికంగా విశిష్టత కలిగిన గోదావరి నది తీరప్రాంతాలు అనేక సంప్రదాయాలు, కథనాలకు



కేంద్రంగా నిలిచాయి. భద్రాచలం ప్రాంతం కూడా గోదావరి నదితో విడదీయరాని అనుబంధాన్ని కలిగి ఉండి, కాలక్రమేణా ఒక ప్రముఖ సాంస్కృతిక ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందింది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా నిర్వహించిన "ఏరు ది రివర్ ఫెస్టివల్"లో భాగంగా గత శనివారం నుండి గోదావరి నదికి నది హారతి కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నది హారతి కార్యక్రమాన్ని ఇకనుండి ప్రతి వారం భద్రాచలంలో నిర్వహించనున్నట్లు పౌరుల అభిప్రాయం మేరకు శనివారం రోజున వచ్చే ప్రతి శనివారం నిర్వహించాలని పేర్కొన్నారు. భద్రాచలం ప్రాంతంలో ప్రవహించే గోదావరి నది ఔన్నత్యాన్ని ప్రజలకు మరింతగా తెలియజేయడంతో పాటు, నది ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం పర్యావరణ పరిరక్షణకు ప్రజలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, గోదావరి నది సంరక్షణ పట్ల అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## వీణవంక వాసవి క్లబ్,వాసవి క్వీన్స్ వనిత క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం..

వీణవంక ప్రతినిధి, జనవరి 3 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో శనివారం శ్రీ శివాలయంలో జరిగిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ వీణవంక, వాసవి క్వీన్స్ వనిత క్లబ్ వీణవంక క్లబ్బుల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం అధ్యక్షులుగా అల్లెంకి రమేశ్ , రామిడి విజయలక్ష్మి , ప్రధాన కార్యదర్శులుగా అల్లెంకి సాంబమూర్తి, రామిడి మాధవి కోశాధికారులుగా చందా రవీందర్ , మంచాల ఉమాదేవి చేశారు. గంగారం గ్రామ సర్పంచుగా ఎన్నికైన తనుకు సంధ్య - సందీప్ లను సత్కరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ సిరిపురం రాజేశ్ ,




జిల్లా గవర్నర్ పుల్లూరి బాలమోహన్ , రీజియన్ 5 ఇంచార్జ్ వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ (మల్టిపుల్) పవిత్రం శ్రీనివాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లెంకి ప్రదీప్ , వైస్ గవర్నర్లు తంగళ్ళపల్లి రాజభాస్కర్, కేశెట్టి సంతోష్ కుమార్ , ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు గంప సురేందర్ , అయిత రమాదేవి , వీణవంక మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు, వాసవి క్లబ్ రీజియన్ చైర్పర్సన్ రామిడి శ్రీనివాస్ , జిల్లా క్యాబినెట్ సెక్రెటరీలు ఆకినపల్లి శ్రీనివాసు, గందె ప్రవీణ్ కుమార్ , అయిత సుధాకర్ , సుద్దాల శ్రీనివాసు , డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్లు రావికంటి మధుబాబు , వ్యాంసాని రమేశ్ , రావికంటి నీలకంఠం , రీజియన్ సెక్రెటరీ గుండా కేదారీ , జోన్ చైర్పర్సన్లు చిట్టుమల్ల హరిబాబు , అయితు రమేశ్, స్వామిశెట్టి అఖిలాండం, కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కన్నా క్రిష్ణ , ఆర్యవైశ్యులు, వాసవీయన్లు పాల్గొన్నారు.

## పెద్ద మల్లారెడ్డి లో వాసవి వైస్ గవర్నర్ కు సన్మానం



కామారెడ్డి, జనవరి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లావాసవి క్లబ్ పెద్ద మల్లా రెడ్డివాసవి క్లబ్ బీబీపేటకు చెందిన వైస్ గవర్నర్ బాసెట్టి నాగేశ్వర్ ,తాజా మాజీ అధ్యక్ష కోశాధికారులు మురికి శ్రీనివాస్, జుగ్రిగల శ్రీనివాస్, తడుపునూరి నాగభూషణం మరియు రెడ్డి శెట్టి నాగభూషణం గార్లకు మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు ఇట్టి సందర్భంగా పెద్ద మల్లారెడ్డి వాసవి క్లబ్ అధ్యక్షులు అల్లాడి సుదర్శన్ మాట్లాడుతూ క్లబ్బు పటిష్టతకు మరియు సేవా కార్యక్రమాలకు అందరం పాటుపడాలని కోరినారు ఇట్టి కార్యక్రమంలో కార్యదర్శి మాశెట్టి శ్రీనివాస్ కోశాధికారి రెడిశెట్టి శ్రీనివాస్ మరియు సభ్యులు బాలాజీ, ఆంజనేయులు, వెంకట్ రాజు, కాశీనాథం,లింగం, బాలచంద్రశీ తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు సావిత్రిబాయి పూలేగా గుర్తింపు పొందిన మంద అక్కమ్మకు రాష్ట్ర స్థాయి సామాజిక సేవ అవార్డు




తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 03:

పెబ్బేరు పట్టణ కేంద్రం సావిత్రిబాయి పూలే రాష్ట్ర స్థాయి జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో 2026 జనవరి 3వ తేదీ (శనివారం) హైదరాబాద్‌లోని రవీంద్రభారతీ వేదికగా సావిత్రిబాయి పూలే 195వ రాష్ట్ర స్థాయి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణానికి చెందిన, "పెబ్బేరు సావిత్రిబాయి పూలే"గా గుర్తింపు పొందిన మంద అక్కమ్మకు ఉత్తమ సామాజిక సేవలకుగాను రాష్ట్ర స్థాయి అవార్డు లభించింది. మంద అక్కమ్మ పెబ్బేరు పట్టణంలో వందలాది మహిళలకు సంతకాలు నేర్పించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే అనేక మంది బాలబాలికలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యాప్రోత్సాహానికి కృషి చేశారు. అదేవిధంగా దాదాపు 3,000 మందికి కంటి ఆపరేషన్లు చేయించుకునేందుకు తనవంతు సహకారం అందించి మానవతా సేవకు నిదర్శనంగా నిలిచారు. ఈ అవార్డు మంద అక్కమ్మ చేసిన సామాజిక సేవలకు గౌరవప్రదమైన గుర్తింపుగా పలువురు అభినందనలు తెలిపారు.

## సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివి



ముధోల్:03జనవరి (తెలంగాణ పత్రిక)

మహిళల అభ్యున్నతి కోసం సావిత్రి బాయి పూలే చేసిన సేవలు మరువ లేనివని రభీంద్ర పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రభీంద్ర పాఠశాలసావిత్రిబాయి పూలే 195వ జయంతి ఘనంగా జరుపు కున్నారు. దీంతో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మహిళలకు,బ డుగు బలహీన వర్గాలకు విద్యను అందించడానికి సావిత్రిబాయి చేసిన పోరాటం మరువలేనిదని పేర్కొన్నా రు. ఆకాలంలో మహిళలు చదువుకో వడమే నేరంగా భావించే పరిస్థితు ల్లో,ఎన్నో అవమానాలను భరించి దేశంలోనే మొదటి మహిళా ఉపా ధ్యాయురాలిగా రికార్డు సృష్టించార ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేందర్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు

## నూతన సంవత్సర సందర్భంగా హుల్గెర గ్రామ ప్రజలకు ప్రభుత్వం తరపున ఉచిత గ్యాస్ సిలిండర్ లను అందజేసిన సర్పంచ్

గొల్ల. నరసింహ యాదవ్ సర్పంచ్

తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్. జనవరి 3:న్యూస్ :-

రైకోడ్ మండలంలోని మారుమూల ప్రాంతమైన హులగేరా గ్రామంలో ప్రభుత్వం ద్వారా వచ్చిన ఉచిత గ్యాస్ సిలిండర్లను గ్రామ సర్పంచ్ అయిన నరసింహ యాదవ్ గారు పేద ప్రజలకు పంచడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు.వార్డ్ మెంబర్లు యువకులు మరియు కాంగ్రెస్ లీడర్ హనుమ గౌడ్ గారు.ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## శ్రీ ఆదర్శవాణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సంబరాలు



నర్సంపేట జనవరి 03 తెలంగాణ పత్రిక

శ్రీ విద్యానికేతన్ హై స్కూల్ నల్లబెల్లి లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు,మహారాష్ట్ర కు చెందిన మహిళ సావిత్రిబాయి ఈరోజు దేశమంతా ఆమె జన్మదినం జరుపుకోవడం స్ఫూర్తిదాయకమని తెలియజేశారు అలాగే విద్యార్థిని విద్యార్థులకు ప్రసంగాలు నాటకాలు చేసి ఆమె శ్రీ విద్య కృషిని స్మరించుకున్నారు అదే విధంగా ఒక తరం బాగుపడాలంటే మహిళా ఉపాధ్యాయురాలు మార్గదర్శకంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కవిత బిక్షపతి ప్రిన్సిపాల్ మాడిశెట్టి సుధాకర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## బోధన్ పట్టణంలో 500 రూపాయల నకిలీ నోటు కలకలం

తెలంగాణ దినపత్రిక: జనవరి 3.బోధన్ మండలం:



బోధన్ పట్టణంలోని నకిలీ నోటు కలకలం ఓ వ్యక్తి 500 రూపాయల తీసుకోరావడంతో అది గ్రహించిన గోశాల రోడ్డు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమాని 500 రూపాయలు నకిలీ నోటుగా భావించి మీడియాకు సమాచారం అందించడంతో వార్త రాయడం జరుగుతుంది. మొత్తానికి వర్ని మండలం జలాల్పూర్ గ్రామంలో నకిలీ నోట్ల కల కల రేపటం చర్చనీయంశంగా మారింది. ప్రస్తుతం బోధన్ లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో నకిలీ నోటు రావటంతో యజమానితో పాటు పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు బోధన్ లో కూడా నకిలీ నోట్ల చలామణి జోరుగా జరుగుతుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నట్టు ప్రజలు చర్చలు చేసుకుంటున్నారు.

## బోధన్ పట్టణంలో ఉచిత వైద్య శిబిరం



తెలంగాణ దినపత్రిక: జనవరి 3.బోధన్ మండలం:

బోధన్ మండలంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతు వేదిక నందు శనివారం రోజు 14వ వార్డుకు చెందిన ప్రజలకు కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు చిరంజీవి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది. ఇందులో సాధారణ రోగులు 180, పల్మనాలజిస్ట్ రోగులు 80 మంది, కార్డియాలజిస్ట్ ఇబ్బందులతో ఉన్న 60 మంది రోగులకు చికిత్సలు నిర్వహించి ఉచితం మందులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే బీపీ షుగర్, ఈసీజీ, జిఆర్బిఎస్, టుడీకో వంటి టెస్టులను నిర్వహించి వెంటనే వ్యాధులను నిర్ధారణ చేయించి వ్యాధుల పట్ల సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పాషా మొయినుద్దీన్, కౌన్సిలర్ దాము, కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు బి చిరంజీవి, ఆదినారాయణ, మాజీ చైర్మన్ గౌసుద్దీన్, వాసు, గుణాజీ, అజయ్ పాల్గొన్నారు.

# 69 వ జాతీయ కబడ్డి పోటీలకు 33 జట్లు రిజిస్ట్రేషన్ పూర్తి

-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 3




పినపాక మండలం ఏడుళ్ళ బయ్యారం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు స్కూల్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 69వ జాతీయ కబడ్డీ పోటీలు జనవరి 7వ తేదీ నుండి ఘనంగా ప్రారంభం కానున్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించబడు తున్న ఈ ప్రతిష్ఠాత్మక క్రీడా పోటీలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు జాతీయ స్థాయి విద్యా సంస్థల నుంచి భారీ స్పందన లభించిందని ఆయన తెలిపారు. ఈ పోటీలు అండర్17 బాలుర విభాగంలో నిర్వహించబడనున్నాయని, మొత్తం 33 జట్లు ఈ పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, బిహార్, అస్సాం, ఒడిశా, పశ్చిమ బెంగాల్, మణిపూర్, త్రిపుర, గుజరాత్, ఢిల్లీ, చండీగఢ్, పుదుచ్చేరి, ఉత్తరాఖండ్ రాష్ట్రాలతో పాటు దాద్రా & నగర్ హవేలీ డామన్ & డియూ కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి జట్లు ఈ పోటీల్లో పాల్గొననున్నాయని వివరించారు. అదేవిధంగా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కెవి ఎస్), నవోదయ విద్యాలయ సమితి (ఎన్ వి ఎస్), సీబీఎస్ఈ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్, సీఐఎస్‌సీఈ (ఐసిఎస్ఈ), విద్యాభారతి వంటి జాతీయ స్థాయి విద్యా సంస్థల జట్లు కూడా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రతి జట్టు నుంచి 6 నుంచి 12 మంది క్రీడాకారులతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. జాతీయ స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందనుందని కలెక్టర్ తెలిపారు. క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులు, అతిథులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి, భోజనం, త్రాగునీరు, వైద్య సదుపాయాలు, భద్రత, రవాణా ఏర్పాట్లు తదితర అంశాలపై పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.దఈ జాతీయ క్రీడా ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వహించి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో మరింత పెంచేలా సంబంధిత శాఖలు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు.

# ల్యాండ్ స్కేపింగ్ సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి







-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం ఐటిడిఎ(ములుగు) జనవరి 03 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం జాతర ఆలయ పరిసరాలలో ల్యాండ్ స్కేపింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శనివారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతర ఆలయ పునరుద్ధరణ పనులు,ల్యాండ్ స్కేపింగ్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్., డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆలయ పరిసరాలలో ల్యాండ్ స్కేపింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, భక్తులను ఆకట్టుకునే విధంగా సహజ సిద్ధ ప్రకృతి వనంలా ఉండే విధంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయ ప్రాంగణంలో ప్రాకారపు రాతి స్తంభాలపై బ్రాకెట్స్ లను, ప్రధాన ఆర్చి రాతి స్తంభాలపై పిటి బీమ్స్ వెంటనే అమర్చాలని అన్నారు. జాతర సమీపిస్తున్న తరుణంలో నిర్దేశించిన గడువులోపు పనులను పూర్తి చేయాలని, వనదేవతల సందర్శనార్థం వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందని , ఆలయ ప్రాంగణ పరిసరాలలో , జంపన్న వాగు మరియు ఆర్టీసీ బస్ స్టాండ్ లలో ఎప్పటికప్పుడు వ్యర్థాల సేకరణ, పరిశుద్య పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటయ్య, దేవాదాయ శాఖ అధికారి వీరస్వామి, ఎఫ్ డి ఓ రమేష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కనక్షన్లు మంజూరు చెయ్యాలని శంషాబాద్ బీఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ్

రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 03 తెలంగాణ పత్రిక.



గత ఆరు నెలలుగా శంషాబాద్ పట్టణం లోని గృహాలకు కరెంటు కనెక్షన్లు/మీటర్లు ఇవ్వటం లేదు దీనికి కారణం కొత్తగా వచ్చిన విద్యుత్ నిబంధనల ప్రకారం ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఉంటేనే కరెంటు మీటర్ కనక్షన్ లు మంజూరు చెయ్యాలని కానీ శంషాబాద్ లో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఇవ్వడం లేదు దీని వల్ల పేద మధ్య తరగతి ప్రజలకు చాలా ఇబ్బంది అవుతుంది. దీని పై శంషాబాద్ బి ఆర్ ఎస్ నాయకులు శనివారం నాడు ఎలక్ట్రిసిటీ అధికారులు శంషాబాద్ ఏ ఈ,ఏ డి, రాజేంద్రనగర్ సర్కిల్ డి ఈ లకు వినతి పత్రం ఇచ్చి స్థానికులకు మీటర్ లు ఇవ్వకపోవడం వల్ల పడుతున్న ఇబ్బందులగురించి వివరించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఏ విదంగా ఇచ్చారో అదే విదంగా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, దీనికి స్పందించిన అధికారులు పై అధికారుల దృష్టికి తీసుకు వెళతామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆరెస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం దీనిపై స్పందించకపోతే పోరాటానికి వెనకాడమని ప్రజల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని అన్నారు దీనిపై బిఆరెస్ రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఉద్యమానికి కార్యాచరణ చేస్తామని అన్నారు.దఈ కార్యక్రమంలో బిఆరెస్ నాయకులు కోణమొల్ల శ్రీనివాస్,చిన్నగండు రాజేందర్, మంచర్ల శ్రీనివాస్, రాచమల్ల జయసింహ,ప్రదీప్ రెడ్డి, పరమేశ్వరి నరేందర్,పరంధాములు, మురళి గౌడ్,పవిత్ర సాగర్, హన్మంతు,రాచమల్ల రమేష్,రమేష్ రాథోడ్,గుంటి చరణ్, శేఖర్ యాదవ్, జగ్గయ్య పాల్గొన్నారు.

# టూరిజం అభివృద్ధి కోసం జాయింట్ సర్వే నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,జనవరి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాజుక్కల్ మండలం కౌలాస్ గ్రామంలో ఉన్న చారిత్రక కౌలాస్ కోట ముందు గల ప్రభుత్వ భూమిలో టూరిజం అభివృద్ధి చేపట్టేందుకు అవసరమైన స్థల పరిశీలన కోసం రెవెన్యూ , అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా (జాయింట్ సర్వే) నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు.శనివారం తన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సంబంధిత భూమి పరిస్థితులు, ప్రభుత్వ భూమి హద్దులు, అటవీ పరిధి అంశాలను సమగ్రంగా పరిశీలించి, టూరిజం అభివృద్ధికి అనువైన ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ సర్వే నివేదికను త్వరితగతిన సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అటవీ శాఖ అధికారి నిఖిత, ఫారెస్ట్ ,రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

-కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

హయత్ నగర్ జనవరి 03 ( తెలంగాణ పత్రిక):-



హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శనివారం పద్మావతి కాలనీలో మిగిలి ఉన్న అభివృద్ధి పనుల వివరాలను కాలనీవాసుల నుంచి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు కార్పొరేటర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఎందుకంటే కాలనీ అభివృద్ధి పనులలో ఎల్లవేళా వారి సహాయ సహకారాన్ని అందిస్తూ కొనసాగుతున్నారు.అంతేకాక,కాలనీలోని ఒక వీధిలో భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్ సదుపాయం లేకపోవడం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను కూడా కాలనీవాసులు వివరించారు,స్పందిస్తూ కార్పొరేటర్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి,త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు భూపాల్ రెడ్డి,చంద్రశేఖర్,బీజేపీ నాయకుడు ఎర్ర శ్రీకాంత్ పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు





**-బోయిని లావణ్య సమ్మయ్య, పింగిలి చైతన్య రమేష్ ఆధ్వర్యంలో వేడుకలు.**

హుజురాబాద్ జనవరి 03 (తెలంగాణ పత్రిక)

కోరపల్లి మాజీ సర్పంచ్, సామాజిక కార్యకర్త బోయిని లావణ్యసమ్మయ్య, యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా జనరల్ సెక్రెటరీ పింగిలి చైతన్య ఆధ్వర్యంలో,భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఉత్సవాలు వెంకటేశ్వర్లపల్లి గ్రామం, జమ్మికుంట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీపీ మాధవి, పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. పెద్ద ఎత్తున మహిళలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ, మహిళా విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే సేవలు సమాజానికి చిరస్మరణీయమని అన్నారు. మహిళలు విద్య ద్వారా ముందుకు సాగితేనే సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు.అలాగే పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. ఆమె చూపిన విద్యా మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.వక్తలు మాట్లాడుతూ, మహిళా హక్కులు, సమానత్వం, విద్య విస్తరణలో సావిత్రిబాయి పూలే చేసిన సేవలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ బోయిని లావణ్యసమ్మయ్య, పింగిలి చైతన్య రమేష్ సామాజిక ఉద్యమాభివందనాలు తెలియజేశారు.

# ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి

**-కామారెడ్డిజిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి, జనవరి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలోమున్సిపల్ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఒక్కో వార్డు వారీగా ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ముసాయిదా జాబితాను ప్రదర్శించాలని, అభ్యంతరాలను స్వీకరించి సకాలంలో వాటిని పరిష్కరించాలని, జనవరి 10వ తేదీన తుది ఓటరు జాబితా వెలువరించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, సదుపాయాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైన చోట కనీస సౌకర్యాలు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్, ర్యాంపు వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని గుర్తించి, శిక్షణ తరగతుల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా అప్రమత్తతతో ఎన్నికల విధులను నిర్వర్తించాలని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. నోడల్ ఆఫీసర్లుగా నియమించబడ్డ అధికారులు తమతమ విధులను సక్రమంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఆర్డీవోలు, నాలుగు మున్సిపాలిటీల అధికారులతో సమీక్షిస్తూ ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ( అర్బన్), వీధి కుక్కల నియంత్రణ , శానిటేషన్, ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ , టాక్స్ కలెక్షన్ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించి పురోగతి పై ఆరా తీశారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ మధు మోహన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, సీఈఓ చందర్, ఎల్లారెడ్డి, కామారెడ్డి ఆర్డీవోలు పార్థ సింహ రెడ్డి, వీణ, కామారెడ్డి, బాన్స్వాడ, ఎల్లారెడ్డి, బిచ్కుంద మున్సిపల్ కమిషనర్లు టౌన్ ప్లానింగ్ అధికారులు, మేనేజర్లు,రెవెన్యూ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాదితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**-పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్**

పాపన్నపేట, ప్రతినిధి జనవరి03 (తెలంగాణ పత్రిక):



మహిళలు అన్ని రంగాల్లో రాణించి స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్వయం ఉపాధి కల్పన కుట్టు మిషన్ శిక్షణ కల్పించనున్నట్లు ఈ సదవకాశాన్ని మహిళలు అందిపుచ్చుకుని లబ్ది పొందాలని పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ తెలిపారు.శనివారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని చేనేత సహకార సంఘ భవనంలో మహిళా స్వయం సహాయక ఉపాధి శిక్షణ కార్యక్రమం సిడిపిఓ వెంకటరమణమ్మ ,ఎంపీడీఓ విష్ణువర్ధన్,తహసీల్దార్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందాలన్న తలంపుతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రోత్సాహంతో గ్రామీణ మహిళలకు కుట్టుమిషన్,జూట్ బ్యాగుల, యువతకు కారు డ్రైవింగ్, మొబైల్ ఫోన్ రిపేరింగ్,మోటార్ సైకిల్ రిపేరు తదితర ఉపాధి కల్పన 30రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు ఈశిక్షణలో మహిళలు శ్రద్ధతో శిక్షణ పొంది నైపుణ్యం సాధించడం మూలంగా ఒకరిపై ఆధార పడకుండా తామే స్వయంగా ఓ వ్యాపార వాణిజ్య సంస్థలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా లబ్ది పొందగలుగుతారని సూచించారు.అనంతరం సిడిపిఓ వెంకటరమణమ్మ మాట్లాడుతూ మహిళలు ఒకరి పై ఆధార పడకుండా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,ఈఅవకాశాన్ని మహిళలు అందిపుచ్చుకుని శిక్షణలో ప్రావీణ్యం సంపాదించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు.స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ శిక్షణ సమయంలో భోజనసదుపాయం కల్పిస్తున్నట్లు సూచించడం మహిళా స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమానికి ఇస్తున్న ప్రోత్సాహం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీడీఓ విష్ణువర్ధన్,తహసీల్దార్ సతీష్,ఉప సర్పంచ్ సద్దాం హుసేన్, నాయకులు ఖలీం,శివయ్య, వార్డు సభ్యులు శ్రీనివాస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించాలి

**-పెద్ద షాపూర్ సర్పంచ్ సునీత సత్యనారాయణ గౌడ్.**

రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 03, తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజేంద్రనగర్ విద్యార్థులు నిర్వహించారు.గ్రామ సర్పంచి సునీత సత్యనారాయణ గౌడ్ ఈ కార్యక్రమాన్ని శనివారం నాడు ప్రారంభించారు. గ్రామంలో సాంఘిక సామాజిక అవగాహన సదస్సులను పర్యావరణం పరిరక్షణ లాంటి విషయాలపై, విద్యార్థి దశ నుండి వారి అలవాట్లను మంచిగా ఎలా మలుచుకోవాలి, సమాజంలోని దురాచారాలను మూఢనమ్మకాలను నమ్మకుండా ప్రజలలో గొప్ప చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యతను ప్రతి విద్యార్థి తీసుకొని సమాజంలో గొప్ప మార్పు తీసుకురావాలని, సమాజాన్ని క్రూరత్వపు ఆలోచనల నుండి మంచి విషయాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని దానిపై ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ హిమబిందు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దుర్గాభవాని, ప్రొఫెసర్ డాక్టర్ సత్యనారాయణ, గ్రామం నుండి ఉప సర్పంచ్ తాళ్లపల్లి నందు యువ నాయకులు జిల్లా జగదీశ్వర్,మాజీ మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ గౌస్ పాషా. పాంచాయతీ కార్యదర్శి జితేందర్ రెడ్డి, వార్డు సభ్యులు కిషోర్,జిల్లా శ్రీను, హనుమంతు చంద్రకాంత్, పవన్, ఆనంద్, మల్లేష్ నవీన్,యాదయ్య, బాలకృష్ణ, పి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో కోతుల బెడద నుంచి తప్పించాలి



భిక్కనూరు,జనవరి 03 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామంలో కోతుల బెడదతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు, ముఖ్యంగా చిన్నపిల్లలు స్త్రీలు బయట తిరగలేని పరిస్థితి ఉందని, అంతేకాకుండా గ్రామంలో వీధి దీపాలు పాడవడం, కరెంటు సమస్యలు తలెత్తడం,అదేవిధంగా ఇంటి నుండి మార్కెట్కు కూరగాయలకు గాని కిరాణా షాపులకు వెళ్లలేని పరిస్థితులు కోతల బెడదతో ఉన్నామని గ్రామస్తులు తెలిపారు, వీలైనంత త్వరగా ఈ సమస్యపై తక్షణమే స్పందించి సమస్యను త్వరగా నిర్మూలించాల్సిందిగా యూత్ ఫర్ యూనిటీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ తుడుం పద్మ స్వామికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ క్రమంలో యూత్ ఫర్ యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.ం

## సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళా విద్య అభివృద్ధికి కృషి చేయాలి. జానకి యేసయ్య



కోదాడ: జనవరి 03(తెలంగాణ పత్రిక)

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళా విద్య అభివృద్ధికి కు కృషి చేయలని కోదాడ మున్సిపల్ మాజీ క్రిస్టియన్ మైనారిటీ కోఆప్షన్ సభ్యురాలు వంటేపాక జానకి యేసయ్య అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుక లను పట్టణంలోని స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో యునైటెడ్ పాస్టర్స్ నియోజకవర్గ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జానకి యేసయ్య పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ భారతదేశంలోని మహిళల విద్య కోసం సావిత్రిబాయి పూలే త్యాగం మరువలేనిదని ఆమె తెలిపారు విద్యను ఆయుధంగా చేసుకుని సమానత్వం కోసం పోరాడిన ఆమె జీవితం దేశ మహిళలందరికీ మార్గదర్శకమైన తెలిపారు విద్య ద్వారానే మహిళలు బలహీనవర్గాలు స్వాలంబన అభివృద్ధి సాధ్యమని తెలిపారు నేటి విద్యావంతులైన మహిళలు సామాజిక రుద్రాల నిర్మూలనకై కృషి చేయాలని ఆమె తెలిపారు విద్యావంతులైన మహిళలు నిరక్షరాశులకు విద్యను నేర్పి విద్యావంతులు చేసినట్లయితే ఆమెకు మనం ఇచ్చే ఘన నివాళులు అని తెలిపారు ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు ప్రభుదాస్ అన్ని బాగా కోటయ్య మేరా బి మరియమ్మ శ్రావ్య చిన్న సైదులు ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

## కోడిపందాల స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 3

బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ శివార్లలో కోడిపందాల స్థావరంపై దాడి చేసి 09 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు.విశ్వసనీయ సమాచారంతో కోడిపందాల స్థావరంపై దాడి చేసి నిందితుల వద్ద నుండి 17 వేల రూపాయలు,08 సెల్ ఫోన్లు,08 బైకులతో పాటు పందాలకు ఉపయోగించిన ఏడు కోళ్లను,12 కత్తులను స్వాదీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ వివరాలను తెలిపారు.పట్టుబడిన నిందితులను బూర్గంపాడు పోలీసులకు అప్పగించి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణా,పేకాట,కోడిపందాలు,బెట్టింగులు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## కాకతీయ కెనాల్ పుడుకతీత పనులు అనువార్య కారణాలవల్ల నిలిపివేత

నల్లబెల్లి జనవరి 03 తెలంగాణ పత్రిక



ఆర్షన పెల్లి నుండి నందిగామ వరకు ఉన్న కాకతీయ కెనాల్ ఎమ్మెల్యేదొంతి మాధవరెడ్డి చొరవతో పూడికతీత ప్రారంభం కావడం జరిగింది. అనివార్య కారణాల ద్వారా ఆ పని ఆగడం జరిగింది. నందిగామ సర్పంచ్ భూక్యా భాస్కర్ , తేజవత్ సమ్మయ్య నాయక్, పరిశీలించి సదర్ కాంట్రాక్టర్ ఫోన్లో మాట్లాడి పూడికతీత పని పూర్తి చేయమని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో భూక్య సీతారాం, భూక్య రవి, మేడిపల్లి సుధాకర్, చెట్టుపెల్లి విజేందర్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్‌కు అండర్14 తెలంగాణ కబడ్డీ జట్టు ట్రాక్ సూట్ల పంపిణీ



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 3 తెలంగాణ పత్రిక

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని దుర్గ్ కేంద్రంగా జనవరి 6వ తేదీ నుంచి ప్రారంభంకానున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొననున్న అండర్14 తెలంగాణ కబడ్డీ జట్టుకు పటాన్‌చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి సొంత నిధులతో ట్రాక్ సూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచే క్రీడలపై ఆసక్తిని పెంపొందించి, యువ క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయిలో తెలంగాణ పేరు ప్రతిష్టలు నిలబెట్టేలా క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, సీఐలు వినాయక్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 2:(తెలంగాణ పత్రిక):-

ఈరోజు మిర్యాలగూడ పట్టణంలో నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారిని తన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎంపీ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షునిగా సంగెం రాజు



ఇబ్రహీంపట్నం జనవరి 03 (తెలంగాణ పత్రిక ):-

బీసీ సంక్షేమ సంఘం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షునిగా యాచారం మండలానికి చెందిన నానక్ నగర్ గ్రామానికి చెందిన సంగెం రాజు నియమితులయ్యారు. శనివారం ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ సంగెం రాజును ప్రకటించి ఆర్ .కృష్ణయ్య ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాజు మాట్లాడుతూ...తనపై నమ్మకంతో బీసీ సంక్షేమ సంఘం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షునిగా నియమించినందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల హక్కు కోసం ఆర్.కృష్ణయ్య చేసే ప్రతి ఉద్యమంలో తన వంతు పాత్ర పోషిస్తున్నారు. బీసీల ఐక్యత,బీసీ సమస్యల పరిష్కారం,సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నానక్ నగర్ సర్పంచ్ సంగెం చైతన్య,ప్రవీణ్ అభిలాష్,సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ మూర్తి సావిత్రిబాయి పూలే

-ఐద్వా మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అర్జున జ్యోతి

కామారెడ్డి, జనవరి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని విజ్ఞాన భారతి డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జాతీయ మహాసభల సందర్భంగా సావిత్రిబాయి జీవితం ఆమె ఆశయ సాధన, మహిళల హక్కులు అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు వేల ఏండ్లుగా మనుస్మృతి వంటి మానసిక విషచట్టాల కారణంగా మహిళలు ద్వితీయ శ్రేణి పౌరులుగా అణిచివేతకు గురయ్యారని, అలాంటి చీకటి సమాజంలో సావిత్రిబాయి పూలే ఎన్నో అవమానాలు, కష్టాలు భరిస్తూ నాగరిక సమాజ నిర్మాణానికి పునాదులు వేసిందని అన్నారు. మనుషులందరూ సమానులేనని చాటేందుకు తన జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి, శూద్రులు, మహిళలు, నిమ్న జాతి ప్రజలకు విద్య అనే శక్తివంతమైన ఆయుధాన్ని అందించిందని తెలిపారు. నాటి అంధకార సమాజానికి వెలుగు దివిటిగా నిలిచిన వీరవనిత, సామాజిక విప్లవ మాతృమూర్తి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే చేసిన మహోన్నత కృషిని మరుగున పడేసేందుకు ప్రయత్నిస్తున్న మనువాదపు కుతంత్రాలను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని అన్నారు. వేల ఏండ్లుగా మహిళలు చదువుకోకూడదు, వినకూడదని విధించిన కఠిన నిబంధనల వల్ల సమాజంలోని 90 శాతం మంది నిరక్షరాస్యులుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను నిజంగా అమలు చేయాలంటే పాలకులు అందరికీ సమాన విద్య అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆమె కలలుగన్న సామాజిక విప్లవాత్మక మార్పులు నేటికీ నెరవేరలేదని తెలిపారు. సావిత్రిబాయి చూపిన మార్గం నేటి సామాజిక వాదులకు ఒక గొప్ప సవాలుగా మిగిలిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ మాజీ కౌన్సిలర్ కందూరి రేణుక ఐద్వా భవ్య శ్రీ శ్యామల సుజాత సావిత్రి సరోజన అలేఖ్య హైమది బేగం కళావతి ఎల్లవా మమత లావణ్య నీరజ సుజాత ఇందిరా రమణ దీవెన శివ రాజవ్వ జ్యోతి నరసవ్వ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా లోకానికే ఆదర్శం సావిత్రీబాయి ఫూలే

-తాజా మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ అదువాల జ్యోతి లక్ష్మణ్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 3









జగిత్యాల జిల్లా కేంద్రంలో సావిత్రీబాయి ఫూలే జయంతిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించగా ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులకు సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తేవడమే కాకుండా గొప్ప రచయిత, సంఘ సంస్కర్త, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మాతృమూర్తి సావిత్రీబాయి పూలే అని మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ అదువాల జ్యోతి లక్ష్మణ్ కొనియాడారు. స్త్రీ అభ్యుదయవాది,అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన వీరవనిత సావిత్రీబాయి పూలే పోరాట స్ఫూర్తిని ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాజీ కౌన్సిలర్ మేక పద్మావతీ పవన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాలకు పాల్పడితే రౌడీషీట్ ఓపెన్ చేస్తాం

-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి , జనవరి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



యువత మంచి మార్గంలో నడవాలని, నేరాలకు పాల్పడితే వారిపై షీట్ ఓపెన్ చేస్తామని కామారెడ్డి జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో పాత నేరస్తులు, అనుమానితుల గురించి శనివారం ఆరా తీశారు. దేవునిపల్లి పోలీస్టేషన్ పరిధిలోని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామేశ్వర్‌పల్లి, శాబ్దిపూర్ తండాలో గతంలో చోరీలకు పాల్పడిన సస్పెక్ట్ షీటర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారిని పాపిలాన్ డివైస్ ద్వారా వారిని అక్కడే చెక్ చేశారు. గతంలో వారు చేసిన చోరీల వివరాలు, ప్రస్తుతం వారు ఏ పని చేస్తున్నారో, ఎలా జీవనం సాగిస్తున్నారని అనుమానితుల తల్లిదండ్రులతో మాట్లాడి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారి పిల్లలపై షీట్లు ఎందుకు ఓపెన్ చేయాల్సి వచ్చిందో వివరించారు.ఎస్పీ మాట్లాడుతూ భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి నేరాలకు పాల్పడకుండా తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు ఇకపై సత్ప్రవర్తనతో ఎలాంటి నేరాలు చేయకుండా ఉంటే షీట్ తొలగించే అవకాశం ఉంటుందని చెప్పారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా దొంగతనాలు నివారించవచ్చునని తెలిపారు మొబైల్ ఫోన్లో తెలియని ఏపీకే యాప్లు ఓపెన్ చేయకూడదని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు గ్రామాల్లో గతంలో జరిగిన నేరాల గురించి వివరాలు తెలుసుకున్నారు జిల్లావ్యాప్తంగా 792 మంది పై సీట్లు ఓపెన్ చేయబడి ఉన్నాయని తెలిపారు ఈ షీటర్లపై నిరంతర నిఘా కొనసాగిస్తూ నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు ఇందులో భాగంగానే శనివారం ఎస్సై సీఐలు, డి.ఎస్.పి ,అడిషనల్ ఎస్పీ సాయి అధికారులు స్వయంగా ఫీల్ లెవెల్ చెకింగ్ ద్వారా పాత నేరస్తులను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు కొనసాగుతున్నాయని ఆదివారం కూడా తనిఖీలు చేస్తామన్నారు యువత బాగా చదువుకొని క్రమశిక్షణతో జీవిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు అలాగే పిల్లలు ఏం చేస్తున్నారని తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉందని సూచించారు.

# పెద్ద తూప్రా లో సావిత్రిబాయి పూలే 129వ జయంతి వేడుకలు

రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 03, తెలంగాణ పత్రిక.




రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్దతుప్ర గ్రామములో సావిత్రిబాయి పూలే 129 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ పాల్గొని సందర్భంగా మాట్లాడుతూ స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన మహానాయకి, గొప్ప రచయిత్రి, ప్రముఖ సంఘ సేవకురాలు, మహిళా విద్యకు బాటలు వేసిన సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద తూప్రా గ్రామ సర్పంచ్ సుమలత రాజు యాదవ్ , ఉప సర్పంచ్ దిద్యాల శేఖర్ , వార్డ్ సభ్యులు, నల్లోల్ల అశోక్, మైలా యధయ్య , మైలా విద్యా చరణ్ , దిద్యాల నరేష్ , బోద్దం శ్రావంతి శివ యాదవ్ , నల్లోళ్ళ శృతి చెన్నకేశవ్ , బొగ్గుల సురేష్ గౌడ్, దిద్యాల సునీత రాజు , కేతావత్ లీలాబాయి శ్రీను నాయక్ , కార్యదర్శి శ్రీకాంత్ , బిల్ కలెక్టర్ శేఖర్ , ఆశా కార్మికులు చిత్రా అరుణ , నల్లోల్ల సుజాత , సిబ్బంధి బోద్దం యధయ్య, కాకునూరి జంగయ్య , అంకం చెన్నైయ్యా గ్రామస్థులు తధితరులు పాల్గోన్నారు.

# జీజా పార్థివ దేహానికి నివాళులు సర్పంచ్ రాయరపు ఉమారాణి వెంకన్న

మాడుగులపల్లి/నల్గొండ//జనవరి 3:(తెలంగాణ పత్రిక):-



మాడ్గులపల్లి మండలం సీత్యాతండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాంకుడోత్ శ్రీను నాయక్ మాతృ మూర్తి జీజా ఈ రోజు మరణించడం జరిగింది. ఆ విషయం స్థానికుల ద్వారా తెలుసుకున్న గ్రామ సర్పంచ్ రాయరపూ ఉమారాణి వెంకన్న వారి ఇంటికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు. వారితో పాటు ఉపసర్పంచ్ సైదా వార్డు మెంబరలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మహిళా విద్యకు బాటలు వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే

**-టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్.**

రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 03, తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ ( టి ఎస్ ఎస్ ఓ ) ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ కు సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ మాట్లాడుతూ, భారతదేశంలో మహిళా విద్యకు బాటలు వేసిన మహనీయురాలు సావిత్రిబాయి



పూలే అని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల కోసం, ముఖ్యంగా బాలికల విద్య కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. అనేక అవమానాలు, అడ్డంకులను ఎదుర్కొని కూడా విద్య అనే ఆయుధంతో సమాజాన్ని మార్చిన గొప్ప పోరాట యోధురాలిగా సావిత్రిబాయి పూలే నిలిచారని అన్నారు. ఈరోజు మనం పొందుతున్న విద్యా హక్కులు, సమానత్వ భావనలన్నీ సావిత్రిబాయి పూలే వంటి మహానుభావుల త్యాగ ఫలితమేనని పేర్కొన్నారు. ఆమె ఆలోచనలను విద్యార్థులు ఆచరణలో పెట్టి, సామాజిక మార్పుకు కారకులుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, టిఎస్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు.

# సావిత్రి భాయి పూలే పోరాటం వల్లనే మహిళలకు విద్యావకాశాలు

**-చింతకింది కుమారస్వామి. జిల్లా ప్రధానకార్యదర్శి (బీసీ హక్కుల సాధన సమితి).**

నల్లబెల్లి జనవరి 03 తెలంగాణ పత్రిక

మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని జన్మించిన సావిత్రిబాయి పూలే చిన్నతనంలోనే జ్యోతిరావు పూలేను పెళ్లి చేసుకున్న తర్వాత ఆమె భర్త జ్యోతిరావు పూలే తో కలిసి మహిళల హక్కులు మరియు విద్యను అందించడం కోసం సామాజిక సంస్కరణ ఉద్యమాలను కొనసాగిస్తూ దళిత మహిళలతోపాటు అగ్రవర్ణాల మహిళలకు కూడా విద్యను అందించిన ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కుమారస్వామి అన్నారు. మండల కేంద్రమైన నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో 195వ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో స్త్రీల అణిచివేత క్రూరమైన వివక్ష అనువాద అగ్రకులాల ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ మహిళలందరికీ చదువు చెప్పాలనే బలమైన కోరికతో ఎన్నో అవసరాలను ఎదుర్కొని అగ్రవర్ణాల పేర్లను అవమానాలను దాడులను ఎదుర్కొంటూ



మహిళలకు విద్యను అందించడానికి పూనుకున్నదన్నారు భారతదేశంలో కొనసాగుతున్న అగ్రవర్ణ మనువాద దోపిడిని ఎదుర్కోవాలంటే విద్య ఒక్కటే మార్గమని జ్యోతిరావు పూలే దంపతులు భావించారన్నారు విద్య ద్వారానే జ్ఞానం సంపాదించవచ్చని జ్ఞానం ఉంటే ప్రశ్నించే తత్వం వస్తుందని భావించినందువలన ఆనాటి సమాజంలో పురుషులకే చదువు దిక్కులేని పరిస్థితులలో అగ్రవర్ణాలలోని మహిళలతో సహా దళిత బహుజన మహిళలందరికీ చదువు చెప్పాలనే సంకల్పంతో అనేక పాఠశాలలు పెట్టి విద్యను అందించింది అన్నారు. ప్లేగు వ్యాధిగ్రస్తులందరికీ గంజి కేంద్రాలు పెట్టి వైద్యం అందిస్తూ అదే ప్లేగు వ్యాధి ద్వారా ఆమె మరణించడం జరిగిందన్నారు నేటికీ మహిళలపై జరుగుతున్న వివక్షను విద్యా ప్రైవేటీకరణలను ఎదుర్కొంటూ నేటి యువతరం అందరికీ విద్యా ఉద్యోగం అనే నినాదంతో ఉద్యమించాల్సినటువంటి అవసరం ఉందని అన్నారు బహుజనులు బహుజన మహిళలు కేవలం ఉత్పత్తి శక్తులుగా కాకుండా రాజ్యంలో తమ వాటా పొందినప్పుడే బహుజన రాజ్యాధికారం సాధించినప్పుడే నిజమైన సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధించినట్టు అన్నారు. తిరిగి నేడు బిజెపి ప్రభుత్వంలో మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు ఆధునిక యుగంలో మనువాద ప్రమాదం దళిత బహుజనులకు మహిళలకు పెను ప్రమాదంగా మారిందన్నారు. రాబోయే రోజుల్లో సావిత్రిబాయి పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దళిత బహుజనులు ఐక్యంగా ఉంటూ తమ హక్కులను సాధించుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో నాగేంద్ర ప్రకాష్ ధర్మేంద్ర సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్ బీసీ నాయకులు రవి మామిళ్ళ వీరారెడ్డి ఓదెల రవి సామల రాజు ఎంఆర్పిఎస్ నాయకులు పరికిరత్నం పొదేటి సాగర్ ముత్యాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# కల్లెడలో పర్యటించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జనవరి 3

జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలో పర్యటించారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి.ఇటీవల తల్లిదండ్రులు మరణించిన చిన్నారులను కలిసి ఆర్థిక సహాయం అందించారు.పిల్లలని హాస్టల్ లో ఉంచి మంచి విద్య అందించే విదంగా చొరవ తీసుకుంటానని అన్నారు.పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు ఏ అవసరం ఉన్న నా దగ్గరకు రావాలని అన్నారు.కల్లెడ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి.అర్హత అనుగుణంగా, స్యాచురేషన్ ప్రాతిపదికన రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులను ఎంపిక చేయాలి.సంక్షేమ కార్యక్రమాల అన్నింటిలో గృహ నిర్మాణ కార్యక్రమం ప్రాధాన్యత కలిగిన కార్యక్రమం అని చెప్పక తప్పదు.నిర్మాణాత్మకంగా నిలబడే కార్యక్రమం కాబట్టి గృహ నిర్మాణ కార్యక్రమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ అప్పటి ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం కానీ గ్రామాలలో ఒక్క ఇల్లు కట్టలేదు. ప్రచార





ఆర్భాటాలు తప్ప అప్పుడు ఎన్నికలలో 3 లక్షల రూపాయల మంజూరు పత్రాలు ఇచ్చారు కానీ ఎక్కడ ఒక ఇల్లు కట్టలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి నిరుపేద వర్గాలను వారి అర్హతలకు అనుగుణంగా రాజకీయ జోక్యం లేకుండా గుర్తించి 5 లక్షల రూపాయలతో గృహ నిర్మాణం చేయడం గొప్ప కార్యక్రమం. 2004 ,2009 మధ్యకాలంలో వారు అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ఏవి అయిన స్యాచురేషన్ ప్రాతిపదికన అమలు చేశారు.అర్హత ప్రాతిపదికన రాజకీయ నాయకుల జోక్యం లేకుండా నిరుపేదలకు అర్హత అనుగుణంగా స్యాచురేషన్ ప్రాతిపదికన ఇంటి మంజూరు లభించే విదంగా చొరవ తీసుకుంటాను.మన దగ్గర ఉత్తర తెలంగాణ ప్రాంతం బీడీ కార్మికులు ఆడబిడ్డలు ఎక్కువ సంఖ్యలో ఉంటారు.2014 తర్వాత బీడీ కార్మికుల పెన్షన్ రావడం లేదు 10 సంవత్సరాల నుండి అర్హత ఉండి కూడా పెన్షన్ పొందలేక పోతున్నారు.2014 తర్వాత పీఎఫ్ కట్ అయ్యే వారికి కూడా పెన్షన్ వచ్చే విధంగా చొరవ తీసుకుంటాను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను.వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ఏ కార్యక్రమం అమలు చేపట్టిన ప్రాతిపదికన ప్రాతిపదికన సంపూర్ణంగా కార్యక్రమం అమలు చేయబడాలి సాధ్యమైనంతవరకు రాజకీయ నాయకులు జోక్యం లేకుండా అర్హత ప్రాతిపదికన మంజూరు చేయాలని ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్ సమస్య: ప్రభుత్వం సవరణకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సిఫార్సు

పటాన్‌చెరు నియోజకవర్గం జనవరి 3 తెలంగాణ పత్రిక

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల విషయంలో తక్షణ పరిష్కారం అవసరం అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గతంలో ఉన్న జీఓ నంబర్ 239 ప్రకారం 23 వేల అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చిన నేపథ్యంలో, తాజాగా జారీ చేసిన జీవో నెంబర్ 252 కారణంగా 13 వేల కార్డులు తగ్గుతున్నందున జర్నలిస్టుల మధ్య విభజన ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా, ఉమ్మడి మెదక్ జిల్లా టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. డెస్క్ జర్నలిస్టులు, బ్యూరో జర్నలిస్టులు వేరుగా రెండు కార్డుల విధానం ప్రవేశపెట్టడం జర్నలిస్టుల హక్కులను పరిమితం చేస్తుందని ఆయన తెలిపారు. టీ యు డబ్ల్యు జే హెచ్ 143 జిల్లా నాయకులు ఈ సమస్యపై శాసనసభలో చర్చించవలసిందిగా, జీఓ సవరణకు మద్దతుగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, జీవో 252 సవరిస్తూ జర్నలిస్టులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే హెచ్



143 జిల్లా ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, నారాయణ, జింకల శ్రీను, కిశోర్, మన్నె కుమార్, అజయ్,మదన్,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరులో జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 3 తెలంగాణ పత్రిక

పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానం వేదికగా ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించనున్న జీఎంఆర్ ఆల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ పోటీల నిర్వహణ ఏర్పాట్లను ఆయన శనివారం పరిశీలించారు.నేటి యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ జాతీయస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలో వ్యాయామంపై ఆసక్తి పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు నియోజకవర్గంలో తొలిసారిగా జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించడం గర్వకారణమని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నట్లు చెప్పారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాల నీ మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



కామారెడ్డి ,జనవరి 3, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్ లో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి గెజిటెడ్ హెడ్మాస్టర్ శరత్ కుమార్ అధ్యక్షత వహించగా జిల్లా ఎస్సీ,ఎస్టీ బీసీ సంఘాల కన్వీనర్ అరవింద్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.మహిళా ఉపాధ్యాయునిగా సావిత్రీ బాయి పూలే సేవలను కొనియాడారు.ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.ం

## ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శిగా వుల్లోజ రమేష్

తెలంగాణ పత్రిక జనవరి 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ లో జరిగింది ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే( టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ప్రకటించారు ఈ నూతన కమిటీలో అక్షర వీక్షణ తెలుగు దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ పనిచేస్తున్న వుల్లోజ రమేష్ ను ఖమ్మం ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి గా ఎన్నుకున్నందుకు టియుడబ్ల్యూజే (టీజేఎఫ్)జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ కు ప్రధాన కార్యదర్శి చిర్రా రవి కి,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు కి ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు కి కోశాధికారి బిక్కి గోపి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి అదృశ్యం.

రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 03 తెలంగాణ పత్రిక.



బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి అదృశ్యమైన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. స్టేషన్ రోడ్ కాలనీ బెల్లంపల్లి మంచిర్యాల్ జిల్లాకు చెందిన కొత్తపల్లి ఆకాశ్ వర్ధన్ శంషాబాద్ మండలంలోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు డిసెంబర్ 31 నాడు రాత్రి 9:30 గంటల సమయంలో బయటకు వెళ్తానని కుటుంబ సభ్యుల కు ఫోన్ చేయించి అవుట్ పాస్ తీసుకొని బయటికి వెళ్లి తిరిగి హాస్టల్ కి రాకపోవడంతో కాలేజ్ వార్డెన్ కుటుంబీకులకు ఫోన్ చేయగా కుటుంబీకులు ఇంటికి రాకుండా హాస్టల్ కి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాడు అని చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన బంధువులను సంప్రదించిన ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## సావిత్రి భాయి పూలే జయంతి స్ఫూర్తితో సమానత్వ సమాజ స్థాపనకు పోరాడుదాం

-జ్యోతిరావు పూలే, సావిత్రి భాయ్ పూలే త్యాగాలకు నిదర్శనంగా వాళ్ళ పేరుతో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి.

-జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ.



తెలంగాణ పత్రిక జనవరి 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రం లో రెండు కేంద్రాల్లో ఎస్&బిజినార్ మరియు మహిళా డిగ్రీ కళాశాలలో సావిత్రి భాయ్ పూలే గారికి ఘనంగా నివాళ్ళు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన నివాళి సభలో ఎస్ ఆర్ అండ్ బిజినార్ కాలేజ్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ కుమార్,జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సురేష్ ( ఎమ్మెస్),ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బానోత్ రెడ్డి, జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, జార్జిరెడ్డి పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల కో కన్వీనర్ మహంకాళి రాణి లు మాట్లాడుతూ భారతావని చరిత్రలో సావిత్రి భాయి పూలే దంపతుల పోరాటం అజరామరం అని అన్నారు. అన్ని వర్గాలకు విద్యా అందించడానికి వారు నాటి ఆధిపత్య సమాజం పై అక్షర యుద్ధం చేసారని తెలిపారు. తనపై భౌతిక, మానసిక దాడికి చేసిన నాటి అగ్ర వర్గాలకు సైతం ఆశ్రయం కల్పించారని, వారి బిడ్డలకు సైతం తన ఆశ్రమం లో వసతి కల్పించి, సపర్యలు చేసి మానవత్వానికి చిరునామా నిలిచారని కొనియాడారు. మహిళల పట్ల పెనవేసుకున్న పురుష ఆధిపత్య భావజాలాన్ని విసర్జించి, మనుషులందరూ సమానమేనే భావాన్ని ఆచరణలోకి తీసుకురావడానికి నేటి తరం యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు రాజకీయ, ఆర్థిక, విద్యా ,ఉద్యోగ, సాంస్కృతిక తదితర రంగాలలో తగిన ప్రాధినిద్యం కల్పించడానికి పాలకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సావిత్రి భాయి పూలే దంపతుల పోరాట స్ఫూర్తితో సమానత్వ సమాజ స్థాపన లక్ష్యంతో పోరు బాట పట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా నాయకులు కృష్ణవేణి, రాము, ప్రవళిక, సమీరా, లక్ష్మీ ప్రసన్న, వేణు, రమేష్, సంధ్య, హెచ్చి,తదితరులు నాయకత్వం వహించారు.

## తిప్పాపురంలింగాపురంపాడు నూతన సర్పంచ్‌లకు శాలువాలతో ఘన సన్మానం

-నూతన సర్పంచ్‌లకు శాలువాలు కప్పి అభినందించిన ప్రజాప్రతినిధులు

-గ్రామాభివృద్ధికి నడుం బిగించిన సర్పంచ్‌లకు ఘన స్వాగతం



తెలంగాణ పత్రిక

చర్ల మండల పర్యటనలోని భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల సీపీఐ పార్టీ జాతీయ కంట్రోల్ కమిషన్ కే నారాయణ రావుకి చర్ల మండల కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలియజేసింది. ఈ సందర్భంగా తిప్పాపురం సర్పంచ్ నూప సునీతని, లింగాపురం పాడు సర్పంచ్ గుగులోతు మంగని శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి రామకృష్ణ, చర్ల మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, జవాజి రవిచంద్ర కుమార్, ముత్యాల సంపత్ కుమార్, సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ, సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు, సీపీఐ పార్టీ నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

జనవరి 3 తెలంగాణ పత్రిక



పెద్దలింగాపూర్ గ్రామంలో నేడు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా హైస్కూల్ లో స్థానిక సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య,ఉప సర్పంచ్ ఎలావేని రమేష్ గార్ల ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, స్త్రీ విద్యకు పునాదులు వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే గారి జయంతిని, అలాగే జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఈ సందర్భంగా గౌరవంగా స్మరించుకుంటున్నాం విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నిరూపించిన సావిత్రిబాయి పూలే గారి సేవలు నేటికీ మహిళలకు, ఉపాధ్యాయులకు ప్రేరణగా నిలుస్తున్నాయి మహిళా ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో పోషిస్తున్న కీలక పాత్రకు కృతజ్ఞతలు తెలుపుతూ, వారి త్యాగం, సేవాభావాన్ని ఈ రోజున ఘనంగా అభినందిస్తున్నాం సమానత్వం, విద్య, న్యాయం అనే ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిదనీ కోరారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అన్ని కుల సంఘాల అధ్యక్షులు, హైస్కూల్ & ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలి

-బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 3:(తెలంగాణ పత్రిక):-



సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతిని జనవరి 3న జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ పేర్కొన్నారు. స్థానిక మిర్యాలగూడ పట్టణంలో బీసీ బాలికల వసతి గృహంలో శనివారం రోజున నిర్వహించిన సావిత్రి భాయి పూలే 195వ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ సమాజంలో అణచివేతకు గురవుతున్న మహిళలకు,బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించడానికి సావిత్రిబాయి చేసిన త్యాగం మరువలేనిదని పేర్కొన్నారు. ఆ కాలంలో మహిళలు చదువుకోవడమే నేరంగా భావించే పరిస్థితుల్లో,ఎన్నో అవమానాలను భరించి దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా రికార్డు సృష్టించారని గుర్తుచేశారు. జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ బాల్య వివాహాల నిర్మూలనకు, వితంతు పునర్వివాహాలకు ఆమె అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఆమె తన భర్త పులి గారితో కలిసి అడుగుజాడల్లో నడుస్తూ ఆనాటి బ్రాహ్మణయ్య కోణానికి వ్యతిరేకంగా పోరాడి దళిత బహుజన బడుగుల కోసం వారు చదువులు చెప్పారని వారు అని అన్నారు. ఈ రోజుల్లో కూడా మహిళలు అనే ఆటో పోట్లు గురవుతున్నారని వారందరూ సావిత్రిబాయి పూలేని గారిని ఆదర్శంగా తీసుకొని ఎక్కడైతే అణచివేత గురైనారు అక్కడ చదువుతూ సమాధానం చెప్పాలన్నారు భారతదేశంలో మహిళలు చదువుకోవాలని తన జీవితాన్ని త్యాగం చేసి అనేక అవమానాలను భరించి వారు ఎదుగుదలకు అనేక రకాలుగా ప్రోత్సహించిన సంఘసంస్కర్త మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు ఆమె 195.వ జయంతి సందర్భంగా ఆమె ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజవర్గ అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక బిసి మహిళా సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు సందేనబోయిన జయమ్మ బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల సుధాకర్, రజక బీసీ మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు మండలి సావిత్రి బిసి బాలికల వసతి గృహ వార్డెన్ పి మంజుల, మేడం బీసీ యువజన నాయకులు బంటు సైదులు ముదిరాజ్ జోష్ణ ఇందు హేమలత, శైలజ, మనిషా, అశ్విని, ప్రియదర్శిని, శ్రీజ, అనన్య, రేణుక, ధనలక్ష్మి, శరణ్య, వైష్ణవి, సింధు, దివ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న నాకు పునర్జన్మ ఇచ్చిన దేవుడు

-భావోద్వేగంగా స్పందించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.

-రూ.35.19 కోట్లతో ధర్మశాల, దీక్ష విరమణ మండపానికి భూమిపూజ

జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) జనవరి 3



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జనసేన అధినేత మాట్లాడుతూ గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి తనను కొండగట్టు అంజన్నే కాపాడారని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామిని డిప్యూటీ సీఎం దర్శించుకున్నారు. తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎంఎల్ఏ సత్యం ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వాయుపుత్ర సదన్ ధర్మశాల, దీక్ష విరమణ మండపానికి భూమి పూజ చేశారు. 35.19 కోట్ల టీటీడీ నిధులతో 96 గదులు, రెండువేల మంది దీక్ష విరమణ చేసేలా ధర్మశాలను నిర్మించేందుకు నిర్ణయించారు. ఈ సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడారు. అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామంటే దేవుడి దయ ఉండాలి. కొండగట్టు నాకు పునర్జన్మను ఇచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా బయటపడ్డానో తలుచుకుంటే ఇప్పటికీ ఆశ్చర్యం వేస్తుంది. కొండగట్టు అంజన్నే నన్ను కాపాడారు అని అన్నారు. టీటీడీ, తెలంగాణ నేతల సమిష్టి కృషితోనే ధర్మశాల నిర్మాణం విషయంలో ముందడుగు పడిందని అన్నారు. భక్తుల బలమైన సంకల్పంతో ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు. ఈ పర్యటన సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బృందావనం రిసార్ట్‌లో సర్పంచ్‌లు,జనసేన కార్యకర్తలతో సమావేశమయ్యారు.

# కలెక్టరేట్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 195 జయంతి





మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 03 జనవరి

స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు కలెక్టరేట్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 195 జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయుల తో కలిసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .మహిళలకు, ఆడబిడ్డల చదువు కోసం సావిత్రిబాయి పూలే చేసిన విశేష సేవలకు గాను ప్రతి ఏటా జనవరి 03న వారి సేవలు స్మరించుకుంటూ అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. నేటి సమాజంలో ప్రతి సామాన్యుడికి , మహిళలకు చదువు ప్రాముఖ్యతను చాటి చెప్పిన వీర వనిత సావిత్రిబాయి పూలే ,అన్నారు సమాజ చైతన్యం విద్యా ద్వారా సాధ్యపడుతుందని మహిళలు విద్యను అభ్యసించి మహిళా ఉపాధ్యాయునిలగా అనేక రంగాల్లో చరిత్రపుటల్లో తమదైన స్థానాన్ని సంపాదించుకున్నారని వివరించారు. ఎందరో మహిళా మణులు విద్యా ద్వారా ఉపాధ్యాయులుగా అనేక రంగాలలో ప్రథమ స్థానంలో ఉన్నారన్నారు. మహిళల చదువు, వారి అభ్యున్నతి, మహిళా టీచర్లు గురించి, వారు విద్యను అభ్యసించి మరొకరికి విద్యాబోధన చెప్పవచ్చు అని చెప్పిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు. ఎంతోమంది త్యాగధనుల ఫలితమే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు. సమాజ చైతన్యంలో మహిళ యొక్క భాగస్వామ్యాన్ని గుర్తు చేస్తూ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిపిఓ యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,మహిళా ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలు








**-పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**-ఘనంగా రామచంద్రపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 75 వసంతాల వేడుకలు..**

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 3 తెలంగాణ పత్రిక

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన విద్య బోధన అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం రామచంద్రాపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పాఠశాల ప్లాటినం జూబ్లీ వేడుకల్లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్చెరు పట్టణంలో ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇటీవల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సైతం ప్రారంభించడం జరిగిందని తెలిపారు.. అతి త్వరలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల సైతం ఏర్పాటు కాబోతుందని తెలిపారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించి చదువుకున్న పాఠశాలకు పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. మాదకద్రవ్యాల రహిత సమాజం ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గోదావరి అంజిరెడ్డి, పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, కుమార్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాథోడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పాత లింగాయిపల్లి పాఠశాలలో సావిత్రిభాయ్ పూలే జయంతి

పాపన్నపేట, ప్రతినిధి జనవరి 03:(తెలంగాణ పత్రిక)



పాత లింగాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో తల్లి సావిత్రిభాయ్ పూలే గారి జయంతి సందర్భంగా ఆమె పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామానికి నూతనంగాఎన్నికయినటువంటి సర్పంచ్ నిమ్మళగారి సిద్దప్ప మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ప్రథమ స్థానంలోఉండాలని సూచించారు. ఇందుకు సావిత్రి భాయి పూలే గారే నిదర్శనమని సూచించారు. ఆమె సేవలను గొప్పతనాన్నిగుర్తించి ఈ సంవత్సరం నుండి సావిత్రిభాయి పూలే గారి జయంతిని ఉపాధ్యాయ మహిళా దినోత్సవంగా జరపాలని +.ూ విడుదల చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోచయ్య ,మరియు మహిళా ఉపాధ్యాయురాలు శ్రావణి , సాయి అర్చన , మాధవి లత , అంగన్వాడీ టీచర్స్ స్వరూప మరియు సౌమ్య అలాగే స్కూల్ ఛైర్మెన్ అనిత మరియు గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లి దండ్రులు యువకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .

# యువతే బీఆర్ఎస్ పార్టీకి బలమైన ఆధారం..

**-ప్రజా సమస్యల పరిష్కారానికి యువశక్తి ముందుకు రావాలి..**

**-కొమిరిశెట్టి సాయిబాబా, మాజీ కార్పొరేటర్**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 03.( తెలంగాణ పత్రిక )



గచ్చిబౌలి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. గోపన్‌పల్లి తాండాకు చెందిన యువకులను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాయిబాబా. కొత్తగా పార్టీలో చేరిన యువకులకు బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి స్వాగతం పలికారు. యువత శక్తే పార్టీ బలమని పేర్కొన్న ఆయన, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పని చేసే పార్టీ అని, యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గచ్చిబౌలి, గోపన్‌పల్లి తాండా ప్రాంతాల్లో పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాగం జంగయ్య యాదవ్, రాజు ముదిరాజ్. పాల్గొని, పార్టీలో చేరిన యువకులను అభినందించారు. బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, రాము, పరశురామ్, ప్రవీణ్, నర్సింగ్, లడ్డు, శివ, హేమంత్ నాయక్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. యువకుల చేరికతో గచ్చిబౌలి డివిజన్‌లో పార్టీకి మరింత బలం చేకూరిందని నాయకులు అభిప్రాయపడ్డారు..

## రవికుమార్ యాదవ్, శేరిలింగంపల్లి బీజేపీ అసెంబ్లీ ఇన్చార్జ్, బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీకి వెన్నెముక..

## ప్రతి బూత్ బలపడితే శేరిలింగంపల్లిలో కాషాయం జెండా ఎగరడం ఖాయం..

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 03,( తెలంగాణ పత్రిక )





శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్‌నగర్ డివిజన్ బూత్ అధ్యక్షులు మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం పటేల్‌కుంట పార్క్‌లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి డివిజన్ అధ్యక్షులు అరుణ్ కుమార్. అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్. మాట్లాడుతూ, పార్టీకి అసలైన బలం బూత్ స్థాయి కార్యకర్తలేనని స్పష్టం చేశారు. ప్రతి బూత్‌ను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. బూత్ స్థాయిలో పార్టీ బలంగా నిలబడితే, ఎన్నికల ఫలితాలు అనుకూలంగా వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే కీలక బాధ్యత కార్యకర్తలదేనని రవికుమార్ యాదవ్ పేర్కొన్నారు. క్రమశిక్షణ, ఐక్యతతో పనిచేస్తే రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాషాయం జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి బూత్ స్థాయి నుంచే బలమైన వ్యవస్థ అవసరమని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలతో నిత్యం అనుసంధానంగా ఉండాలని, స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, దుర్గాప్రసాద్, కృష్ణంరాజు పాల్గొని మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి కార్యకర్తలే కీలకమని తెలిపారు. సీనియర్ నాయకులు బాల్ద అశోక్, నవీన్ గౌడ్, వెలగల శ్రీనివాస్, సీతారామరాజు, వేణుగోపాల్ యాదవ్, వీరాచారి, ఎం.కె. దేవ్, శేషయ్య, బాగాని శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, నాగరాజ్, సునీల్ రెడ్డి, కృష్ణ, వీరు యాదవ్, అంబదాస్, బాబు, సైదుల్లా ఖాన్, భాష, చందు, సైదమ్మ, జ్యోతి, బాలకృష్ణ, నర్సింగ్, శేఖర్‌తో పాటు డివిజన్ సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీజేపీ శ్రేణుల ఉత్సాహం, బూత్ స్థాయి సన్నద్ధత ఈ సమావేశంలో స్పష్టంగా కనిపించిందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో శేరిలింగంపల్లి రాజకీయాలు మరింత ఉత్కంఠభరితంగా మారనున్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి..

# గురుదేవ్ విద్యాలయంలో ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు

**-సావిత్రీబాయి జయంతి సందర్భంగా గురుదేవ్ స్కూల్‌లో ప్రత్యేక కార్యక్రమాలు**

**-గురుదేవ్ విద్యాలయంలో మహిళా విద్యకు పునాది వేసిన సావిత్రీబాయికి జయంతి వేడుక**




తెలంగాణ పత్రిక

సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని చర్ల మండల కేంద్రంలో ఉన్న గురుదేవ్ విద్యాలయంలో సావిత్రిబాయి పులే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పాఠశాల మహిళా ఉపాధ్యాయుల్లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు హెచ్ జీ వీ ప్రసాద్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందారని, బాలికల విద్య కోసం ఆమె తన జీవితాన్ని ఏ విధంగా అంకితం చేశారో తెలుపుతూ సమాజంలో మహిళలపై ఉన్న వివక్షను తొలగించేందుకు ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మిన సావిత్రీబాయి బాలికలకు విద్య అందించేందుకు అనేక పాఠశాలలు స్థాపించి, మహిళా సాధికారతకు బాటలు వేసిన మహనీయురాలని, ఆమె ఆదర్శాలను విద్యార్థులు తమ జీవితాల్లో అనుసరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా బాలికలు విద్యను ఆయుధంగా చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తదుపరి అకడమిక్ కోఆర్డినేటర్స్ ఎం వీ సుబ్రహ్మణ్యం, జీ శ్రీనివాస్, తమ చక్కని ప్రసంగాలతో విద్యార్థులకు విలువలను తెలియజేశారు. విద్యార్థుల్లో మహిళా విద్య ప్రాముఖ్యతపై అవగాహన పెంచడంలో ఎంతో ఉపయోగపడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రకాళీ సమేత వీరభద్ర ఆలయంలో మహా గణపతి జమ్మి అష్టోత్తర పూజలు

**-జమ్మి అష్టోత్తర పూజతో భద్రకాళీవీరభద్ర ఆలయం భక్తులతో కళకళ**

**-మహా గణపతి పూజతో భద్రకాళీ సమేత వీరభద్ర ఆలయంలో ఆధ్యాత్మిక సందడి**



తెలంగాణ పత్రిక

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత ఋతువు పుష్య(ధనుర్మాసం)మాసం, శుక్ల పక్ష పూర్ణిమ, ఆరుద్ర నక్షత్రం, స్థిర వారం శనివారం 3 జనవరి 26 శివ ముక్కోటి సందర్భంగా బ్రహ్మ ముహూర్తం 4 గంటల నుండి మహా గణపతి పూజ, భద్రకాళీ సమేత వీరభద్ర జమ్మి అష్టోత్తర పూజలు చర్ల మండల పరిధిలో ఉన్న తేగడలో నిర్వహించారు. వీరేశ్వర స్వామి వారికి విశేష లఘు న్యాస పూర్వక రుద్రాభిషేకం, పరమేశ్వర స్తుతి శివ అష్టోత్తరము మంగళ నీరాజనంతో భక్తులకు ఉదయం 5 గంటలకు నిత్య కళ్యాణ మూర్తులు ఉత్తర ద్వార దర్శనంలో పాల్గొన్నారు. ఆ సమయంలో ఈర్నీ గీతా కృష్ణ మోహన్, ఐనవోలు రమేష్, నాగేశ్వరీ, అనంత లక్ష్మీ, శశి కాంత్, పేకేటి మాధురి, విద్య శ్రీ, సాయి శృతి, యల్లమందల నాగ, వేణి. జ్యోత్స్న, రమణి, బావనా జగదీష్, ప్రవీణ్, సోమేశ్వరీ, అభినవ్ జోషిని, పొన్నపు పావని పాల్గొన్నారు. శివ ముక్కోటి సందర్భంగా భద్రాచలం వాస్తవ్యులు వీరభద్ర ఫంక్షన్ హాల్ వారు శ్రీమాన్ జగన్నాధ రావు, మూల మూర్తిగా వున్న వీరభద్ర స్వామికి వెండి మీసాలు సమర్పణ చేశారు.

# కొత్తగూడెం లో ఏసీబీ దాడి

**ఫారెస్టు డివిజనల్ మేనేజర్**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 3

ప్లాంటేషన్ మేనేజర్ పట్టివేత 3.51 లంచం తీసుకుంటు ఉండగా పట్టికున్న ఏసీబీ డి ఎస్పీ రమేష్ కొత్తగూడెం, నవభూమి లిటీ ఎఫ్ డి సి ప్లాంటేషన్ మేనేజర్ (ఫారెస్టు రేంజ్ అధికా) తాడి రాజేందర్, పై అధికారి డివిజనల్ మేనేజర్ తాటి శ్రావణి కాంట్రాక్టర్ వద్ద నుండి జామయిల్ కట్ చేసిన బిల్లులు చెల్లించేందుకు 32 వేల టన్నులు టన్నుకు 28 లక్ష లు 80 వేలు లంచం డిమాండ్. టన్నుకు 750 ప్రభుత్వం ఇస్తుంది. 150 డిమాండ్. 90 బేరం కుదిరింది. మొదటి యూనిట్ లో 3900 టన్నులు కటింగ్ అయింది ఆ బిల్లులు చేసేందుకు డిమాండ్ 3 లక్షల 51 వేలు లంచం తీసుకుంటు ఉండగా ఏసీబీ డి ఎస్ పి వై. రమేష్ ఆధ్వర్యంలో లో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారరుటీ ఎఫ్ డి సి ప్లాంటేషన్ మేనేజర్ (ఫారెస్టు రేంజ్ అధికా) తాడి రాజేందర్, పై అధికారి డివిజనల్ మేనేజర్ తాటి శ్రావణి కాంట్రాక్టర్ వద్ద నుండి జామయిల్ కట్ చేసిన బిల్లులు చెల్లించేందుకు 32 వేల టన్నులు టన్నుకు 28 లక్ష లు 80 వేలు లంచం డిమాండ్. టన్నుకు 750 ప్రభుత్వం ఇస్తుంది. 150 డిమాండ్. 90 బేరం కుదిరింది. మొదటి యూనిట్ లో 3900 టన్నులు కటింగ్ అయింది ఆ బిల్లులు చేసేందుకు డిమాండ్ 3 లక్షల 51 వేలు లంచం తీసుకుంటు ఉండగా ఏసీబీ డి ఎస్ పి వై. రమేష్ ఆధ్వర్యంలో లో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు